SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

కమలావతిదేవి, పులవర్తి

విక్టోరియాక్రాసు

రాజమండ్రి, 1929

Record no. 553

Kamalāvatidēvi, Pulavarti

Viktōriyākrāsu

Rājamaṇḍri, 1929

Record no. 553

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

కమలావతిదేవి, పులవర్తి.

విక్టోరియాక్రాసు : ఐరోపా సంగ్రామమునకు సంబంధించిన కథ / గ్రంథరచయిత పులవర్తి కమలావతిదేవి.- 1. కూర్పు.- రాజమండ్రి : పులవర్తి కమలావతిదేవి, 1929.

115 p. :port. ;21 cm.

Record no. 553

Kamalāvatidēvi, Pulavarti.

Viktōriyākrāsu : Airōpā saṅgrāmamunaku sambandhiñcina katha / grantharacayita Pulavarti Kamalāvatidēvi.- 1. kūrpu.- Rājamaṇḍri : Pulavarti Kamalāvatidēvi, 1929.

115 p. :port. ;21 cm.

Record no. 553

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB Date filming began:

సారస్వత నికేతనము

వేటపాలెం.

పుస్తకము పేరు [illegible]

గ్రంధకర్త [illegible]

పుస్తకము సంఖ్య 3910 ..... వర్గ సంఖ్య

3910

[illegible]ోరియాక్రాసు

(ఐరోపా సంగ్రామమునకు సంబంధించినకథ)

గ్రంథరచయిత

రాధికాచంద్రావళులు. మీర్ జుంలా మొదలగు సు-
నవలల రచియించిన సుప్రఖ్యాంధ్ర విదుషీమణి
వితిలక, పులవర్తి కమలావతిదేవి,
రాజమండ్రి.

మొదటికూర్పు 1000 ప్రతులు.

రాచకొండ వీరభద్రరావుగారిచే
లక్ష్మీముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడి
గ్రంథకర్త్రిచేఁ బ్రకటింపఁబడియె.
రాజమండ్రి

1929.

టు: రిజిష్టరు బడె]

[వెల రు 1—0—0

కృతిసమర్పణము

గీతమాలిక.

సరసనున్నట్టి రాజహం ♦ సంబుపైన
గరము సాచియు సత్యలో ♦ కముననింను
కొలువు కూటంబులోపల ♦ గూరుచుండి
సామగానంబుఁ బాడెడి ♦ సరసిజాక్షి
యబ్జభవురాణి సన్నోప్పిచు ♦ యబ్జముఖికి
వాణికంకిత మొనరింతు ♦ వరలుభక్తి
రాజవదనయు నీకృతి ♦ రమ్యరీతి
నందిరక్షించు గావుత ♦ పొందుమీర.

పులవర్తి కమలావతీదేవి

విజ్ఞాపన

ఈ నవలా రాజమును సరస్వతీవరప్రసాదినియు, సుగుణఖనియు మదీయపౌత్త్రిప్రసన్న భాస్కరమునగు, మత్కుమారీలలామ V. L. సరస్వతీబాల జననమందిన 17—6—1928 తేదీ జన్మదినజ్ఞాపకార్థముగ సలశారదకంకితమొనరించి ప్రకాశింపఁజేయడమైనది. ఇయ్యది ఇండియను కాపీరైటు ఆక్టుప్రకారము రిజిష్టరుచేయబడినది గావున మదాజ్ఞలేనిదే దీని నెవ్వరును ముద్రింపఁగూడదనియును భాషాంతరీకరణమొనరింపగూడదనియును యిందుమూలముగా తెలియఁజేయడమైనది. అట్లు హద్దుమీరి యెవ్వరైన యొనరించినయెడల నేనొనరించు సివిలుక్రిమినలు చర్యలకు బాధ్యులయ్యెదరు.

ఇట్లు విన్నవించు,

బుధజనవిధేయురాలు,

కవితిలక, పులవర్తి కమలావతీదేవి.

సీతావిలాస్, రాజమండ్రి.

శ్రీ

శారదాంబాయనమః

విక్టోరియా క్రాసు

ప్రథమ ప్రకరణము.

అయ్యయ్యో! నీవు నాపాలిటికి శనిలాగున దాపురించినాడే... [illegible]ందు నీడాక్టర్ముగ్రేకుండినచో మొన్నటిపరీక్షలయం పోవలకొపతకము నాకు రావలసినదేగదా? నాచేయు ప్రతికార్యమున నీయశవంతసింహుడే యడ్డుదగులుచున్నాడు. మొన్న సమీరసింగు వాగ్వివాదముకలుగుటచే నేమర్దించుచుండ మధ్యవీడడ్డమువచ్చి వాని రక్షించితరగతియందుగల బాలురయందతి సన్మానమునకును, బొగడ్తను, బాత్రమైనాడు. అదియేమియదృష్టమోగాని, బాలురకు నుపాధ్యాయులకును గూడ యశవంతసింహుడనిన మిగులగౌరవము. నేజేసిన పాపమేమి? నన్ను జూచినయందఱును దూరముగతొలగ నెమ్మికతంబు. నే నిన పాఠశాలయందందరికిని భయమేగదా? రామసింగు లక్ష్మణసింగులిరువురుమాత్రమే నా నెచ్చెలికాండ్రు. వారునునావలెనే ధైర్యబలోపేతులు. మేము ముగ్గురము చేరి వీని నోంపలేకపోవుదుమా! నేటిసాయంత్రము మారాజకుమార పాఠశాలయొక్క వార్షికోత్సవము జరుగగలదు. తత్సందర్భమున జరుగనున్న కాలిబంతియాటపందెమున [illegible]

వారిగెలుతురో లేక యశవంతసింహుని పక్షమువారే గెల్తురో చూడవలసియున్నది. ఇందుగూడ నాయశవంతసింహునకే విజయము చేకూరదుగదా?" యని యొక వ్యక్తి కలకత్తానగరమునందున్న రాజకుమార పాఠశాలయావరణయందుగూర్చుండి తనలో తాను తలపోయుచుండెను. అతనిపేరు దుర్జయసింగు. అతడు మణిపురయువరాజు. సంవత్సరాంతమున జరిగిన పరీక్షలయందు పాటియాలా యువరాజగు యశవంతసింహుడు ప్రథమునిగను దుర్జయసింగు రెండవవానిగను విజయమందినట్లు పాఠశాలాపరీక్షకులు నిర్ణయించిరి. దుర్జయసింగు కడుదుష్టుడు. చిన్నపిల్లలనతడు బాధించుచుండును. యశవంతసింహుడట్టి యకార్యముల సహింపనొల్లడు. వాని దుశ్చేష్టల సహింపక బాలరాజులపక్షము వహించి వారిని దుర్జయసింగుయొక్క దుర్మార్గచర్యలనుండి రక్షించుచుండును. అందువలన పాఠశాల బాలురకతనియందు ప్రేమమెండు. ఇతని కెన్నడైన శరీరమనారోగ్యముగనున్నచో వారు తమ ప్రియసోదరునియట్ల యశవంతసింహు నాదరించి, రక్షించుచుందురు. ఇక రామసింగు లక్ష్మణసింగులసంగతి నెఱింగింతుము. వారిరువురును రామపుర లక్ష్మణపుర యువరాజులు. వారి సంస్థానములు కడుచిన్నవి. వారితలిదండ్రులొసంగు భృతి వారిదుర్వ్యయములకు చాలకపోవుటచేత తమకన్న చిన్నరాకుమారులనేడ్పించి వారికడ ధనమును గైకొనునవకాశము యశవంతసింహుని మూలమున తమకు దప్పిపోయెగదా యని వారు విచారించి తమలో బలవంతుడును విద్యావంతుడునగు దుర్జయసింహుని నాయకునిగ నొనరించుకొని యకార్యకరణమునను గడంగుచుందురు. ఎట్టివారికట్టిస్నేహితులు లభించుట లోకధర్మమేగదా? విద్యదుష్టులను సజ్జనులను గావించునని పల్కుదురు. కాని యదిసత్యమైనమాటకాదు దుర్జయసింహుడు విద్యాధికుడయ్యును తన విద్యను గుటిలమార్గమున బెట్టి పాఠశాలాబాలురకు కంటకప్రాయుడయ్యెను. విద్యకును శీలమునకును ఏమియు

సంబంధములేదు. విద్యలేని గుహునిసురవందితమగు సచ్ఛీలమునుగాంచి యానందించనివారుందురా? విద్యాధికుడగు రావణుని దుష్టచర్యల గర్హించనిహైందవుడుండునా? అందుచేతనే శీలమునకు విద్యకు నెట్టిసంబంధమునులేదు. లంచగొండులందు పెక్కురువిద్యావంతులేగదా?

దుర్జయసింహుడట్లు కూర్చుండి కాలిబంతియాటయందెట్లైన యశవంతసింహునోడింపవలయునని పన్నాగంబులపన్నుచుండెను. ఈపాఠశాలపేరు రాజకుమారపాఠశాల. ఇందు రాజకుమారులుమాత్రమే చేర్చుకొనబడుదురు. ఆంగ్లేయులిద్దానిని రాజకుమారుల సౌకర్యార్థమై స్వదేశసంస్థానముల నభివృద్ధికిదెచ్చు తలంపుతో నిర్మించిరి. పెక్కురు రాజకుమారులిందు విద్యనేర్చుకొనుచుండిరి.

సాయంసమయమైనది. పెక్కురు కలకత్తాపౌరులు రాజకుమారమైదానమున జరుగబోవు రాజకుమారుల కాలిబంతియాటను వినోదము గాంచదలంచి యరుదెంచిరి. అచ్చటి యేర్పాటులొనరించు ఉద్యోగుల సమధికకృషివలనను, సభ్యసంఘమువారి నిర్విరామదీక్షవలనను యేర్పాటులన్నియు కడుంగడు బాగుగనమర్పబడెను. స్త్రీలకుప్రత్యేకస్థలము, బాలురకుప్రత్యేకస్థలము, జానపదులకుప్రత్యేకస్థలము, విద్యార్థులకుప్రత్యేకస్థలము, జమీందారులకుప్రత్యేకస్థలము, ఉద్యోగులకుప్రత్యేకస్థలము, అనువివరణకాగితములతో స్థలములు ప్రత్యేకింపబడియుండెను. వచ్చినవారినందఱిని బాలభటులు సగౌరవముగతోడ్కొనిపోయి నిర్ణీతస్థలములనాసీనుల జేయుచుండిరి. వందలకొలది మోటారుకార్లపై ధనికులు, జమీందారులు, రాజులువచ్చియావినోదములతిలకించుటకై తమకై యుత్తమమొనర్పబడినకుర్చీలయందు గూర్చుండిరి. కలకత్తానగరమునందలి కుమారీరాజ్ఞీస్త్రీలకళాశాలయందలివిద్యార్థినులెల్లరునరుదెంచిరి. వారినిగురువులుగొప్పవినయముగతోడ్కొనిచని, యుచితాసనములనొసంగి సత్కరించిరి. అందు [illegible]సంస్థానమునకు చెందిన రాజ్ఞీయశస్వతీబాయి యను

యనతిరస్కనుకూడకలదు. రాజకుమారుల వినోదములతిలకింపవారితలి దండ్రులు గాక కళాలాప్రధానాధికారిచే నాహూతులై యుటకరుదెంచి యుండిరి. దుర్జయసింహుని, కుతంత్రఫలితముగ బలముగలవారలెల్ల దుర్జయసింహుని పక్షమునారైరి. యశవంతసింహునిపక్షమునకంతగప్రవీణులు గాని రాకుమారులుండిరి. మధ్యవర్తినిలో బరిచుకొని దుర్జయుడిట్లు పెన పక్షమును బలపరచుకొనెను. రంగస్థలమును బరికించినవారెల్లరు నొక్కనిముసములో దుర్జయసింహుడే గెలుచునని స్థిరపరచుకొనిరి. యశవంతసింహుని జట్టులో నవనగరు సంస్థానాధీశునిపుత్రుడగు కుమార అచలసింహుడు కాలిబంతిమాటయందు ప్రవీణతనొందినవాడొక్కడె డేగలడు. మిగతయుండువారు నంతగ నైపుణ్యములేనివారలే. అయినను యశవంతసింహుడించుకంతయు జంకలేదు. తనయనుచరులను బిలిచి, యిట్లుపలికెను. "సోదరరాజకుమారులారా? మనముద్భవించినది రాచకులము. మన వాళములు ... ము. మనము సూర్యచంద్రాన్వయులము. మనమిప్పుడెదిరిబలమునకు జడిసి యిటగాకతాలమునకుమా శాశ్వతయపయశమునకు లోబడిపోవుదుము! మనశక్తినంచక లేకున్న గాడి చూటమిపొందితిమా అయ్యదివిజయమంతో సమానమే మెప్పొందగలము. దైవవశమున విజయలక్ష్మి మనకు వరించెనా మనకీర్తికిమంతు లేదు. జయాపజయములు దైవాధీనము. ఇంతకన్న సోదరులగు మీకు నే తెలుపవలసినదేమున్నది?" యని యా ప్రేరకుల గావించి మునిరిట్లు బలముగలదన్నభీతి వారిమనములనుండి పోదోలెను. నిర్ణీతసమయమునకు యాటప్రారంభమైనది. బలముగల ట్టుగలవారమని దామనమెట్టునైన విజయమొందితీరుదుమని దుర్జయసింహుని జట్టులోనివారు నిర్లక్ష్యముగనుండిరి. జయకాంక్షాభిలాషులై యశవంతసింహసోదరుని ప్రబోధవాక్యములచే నిర్ణిద్రజాగరూకులైన యశవంతసింహునిజట్టులోనివారు, బహునిపుణతతో నాడ సంకల్పించుకొని యుండిరి.

కుమారఅచలసింహుడు యశవంతసింహుని గోలునురక్షించుచుండెను. రామసింగుదుర్జయసింహుని గోలునుసంరక్షించుచుండెను. యశవంతసింహుడునాదునిర్ణీతప్రకారాపుతైరంగమున నెచ్చటజూచినతానయై బంతినితనగోలుదరి జేరనీయకయాపుచుండెను. కాని ఎదిరిపక్షమున ను...నుకలవంటివారుగలరు. వారందరునీయాటయందు బాగుగనారితే...రలే. యశవంతసింహుడెంతసేపుకాయకొనగలడు? అతడలసిపోయి ...లు వెపుపరుదెంచుచున్న బంతినాపజాలకపోయెను. దుర్జయుడట్టు హాస్యముతో ప్రజలు ప్రమోదాతిరేకంబున చప్పటలుగొట్టుచుండ ఎదురబడిన రాకుమారులన్నట్లు బంతితోపాటుగుజిమ్ముచు. యశవంతసింహునిగోలును సమీపించుచుండెను. దుర్జయసింహునిచే, పీడితుడై యశవంతసింహునిచే, రక్షింపబడిన చందనగరయువరాజు చంద్రసింహుడు సమయమునకు సైంధవునివలెదుర్జయసింహునకిష్టుపడెను.

ఆనాడాచంద్రసింహుడే యడ్డుపడనిచో బంతినిరాటంకముగ యశవంతసింహునిగోలునుదాటిపోయియుండెడిది. దుర్జయసింహుడు చంద్రసింహుని కడనుండియే బంతినిగోలువైపుకత్యముంచితిన్నెను. కాని గోలును సంరక్షించుచున్నకుమార అచలసింహుడుసామాన్యుడా? అతడు కాలిబంతియాట యందత్యంతనిపుణుడు. బంతినతిచాతుర్యంబున నచలసింహుడాపి తనజట్టువారు జేజేనినాదంబులొనర్ప ప్రజలబ్బురపడరంగమధ్యంబున బమునట్లుకన్నివైచెను. అపజయమువాటిల్లినదని దుఃఖించుచు అలసియుండి రంగమధ్యముననేయుండక యశవంతసింహుడు సింహునివాని మొనర్చి దుర్జయసింహునిమాకసము ప్ర...లగు నొక్కబంతి ...చెలమీద తీసుకొనివెళ్ళిదుర్జయసింహుని గోలుదాటునట్లుతన్నెను. ...మగోలుకడకు వారురాగలరాయన్నధీమాచేత రామసింగునుమాత్రమేయుంచి మెదియలవంటివారెల్లముందుంచిరి. యశవంతసింహుని జట్టులోనివారలను నానుబిడమున్నక్షివరించినది. ప్రేక్షకులెల్లరు బ్రహ్మానంద

ము ప్రగురుఖిల్లుజ విజయ ధ్వానంబులొనర్చిరి. సూర్జయసింహుఁడు రంగ మునుండి యువనతవదనుఁడై మెల్లగజారెను. గెలచినవారికెల్లరకు సువర్ణ పతకము లొసగబడినవి. గెలచినజట్టునకువిక్టోరియాషీల్డు బహుమతిగ నొసగబడినది. గెలచినవారొక చలనహేతుక శకటమునధివసించి విక్టోరియాషీల్డు, ఎలక్ట్రిక్‌దీపములముందు ధగ ధగమెరయుచుండ సుందరమైన బ్యాండువాద్యము తమజయమును ఘోషింపుచుండ, కలకత్తాపౌరులు జయధ్వానము లొసరింపుచు వెంటరానత్యంతోత్సాహముతోనూరేగిరి. ఇంకను పెక్కు వినోదములు జరిగినపిమ్మట నెవరియిండ్లకు వారేగిరి.

రెండవ ప్రకరణము.

యశవంతసింహుని సుందరరూపమును గాంచినదిమొదలు యశశ్వతీభాయి యతనిని ప్రేమింప దొడగినది. అంతియగాక నాటివిజయ మాతనియెడ మోహమును మరింత పెంచినది. అతన్వియూతరుణీమణి తాను రంగస్థలమును వీడిచనువరకు రెప్పవాల్పకుండచూచిచూచి, తనుఖుపులకింపనిట్లనుకొనెను. "అయ్యారే! ఈనమోహనాంగుడెంతయందగాడు. అంతియగాక యూనివర్సిటీపరీక్షల యందీతనికిహానర్ పాసను వచ్చెననివింటిని. నేటివిజయమును కన్నులారగాంచితినిగదా. ఇట్టి మహానుభావునిచేపట్టిన నాయౌవనము, నావిద్య, నారూపముసార్థకములు. ఆతనికివివాహమైనదేమో! నాకర్మఫలమెట్లున్నదో! ఆమోహనాంగుడునన్ను వలచునా? అతనికెంతమంది కన్నియలనిత్తుమని వచ్చుచున్నారలో యెవరెఱుంగుదురు? రంగస్థలమంతయు మెఱుపుమెఱసినట్లాశ్చర్యమై, విజయమును తనజట్టునకెంతిలోబ్రసాదించెను! ఆమానిని

జ. మన్మథుఁ డనాథసంరక్షకుఁడనియు సుగుణఖనియనియు నిక్కడివారల మాటలవలన దెల్లంబయ్యెడిని "శాంకరీ! యీయశవంతసింహుని నా ప్రాణపతిగనొసఁగుము. నీకుసువర్ణదేవాలయంబునునిర్మింతును" అని మనస్సులో దానుతలపోయుచు వినోదములుముగిసినవెనుక గూడదెలియకకూర్చుండియున్న యశశ్వతీభాయిని యామెచెలికత్తియ చంపక యిట్లుహెచ్చరించెను. "యువరాజ్ఞిశిరోవతంసమా! వినోదములన్నియు నయిపోయినవి. నీవేలయేదియోయాలోచింపుచు గూర్చున్నదానవు. అందఱునెవరియిండ్లకు వారరుగుచున్నవారలు. మనచలనహేతుకశకటమునిటకు దెమ్మందునా!" యనితన్నుహెచ్చరించు చెలికత్తియకు చలనహేతుకశకటమును దెమ్మనియనుజ్ఞనిచ్చి యదివచ్చినవెంటనేవారిద్దరు సందుగూర్చుండి తమబసకుబయలుదేరిరి. వినోదములతిలకింపనరుదెంచిన యశేషజనము మరలతిరిగివారిండ్లకేగుచుండిరి. జనముత్రొక్కులాట యపరిమితముగనుండెను. చలనహేతుకశకటములకు, సార్టుబండ్లకు, ద్విచక్రశకటములకు మితియేలేదు ఆమహాశకటాసురుల పాలికెన్నియో జీవకోటులాహుతియై పోవుచుండెను. దేనికిక్రింద దానికాలుబడి నలిగినదోగాని యొకకుక్కపిల్ల కరుణదీనముగ బాటకొకప్రక్కబరుండి యేడ్చుచుండెను, కానిదానినిదరి తీయువారా కలకత్తానగరమున నెవ్వరుందురు? మనుష్యులప్రాణములే, కలకత్తావాసులకు లెక్కలేనప్పుడిక శునకప్రాణమునువారు కాపాడుదురా? డాడ్జిబ్రిదర్సు చలనహేతుకశకటమునమిరుమిట్లు గొల్పుదీపములు వెలుగుచుండ, చంపకసహితయై రాజకుమారి యశశ్వతీభాయి యరుదెంచుచుండెను. ఆమెచెవుల నీశబ్దకాఠ్రరవముపడినది. వెంటనేయామెతనలో నిట్లుతలపోయజొచ్చెను" నేనువిద్యావతిని బుద్ధునిచరిత్రి పఠించినందులకు ప్రతిఫలముగ నీయెడ నేను జీవకారుణ్యమువహింపకుండిన నాజన్మముకాల్పనా? నావిద్యయెందులకు? మహారాజకుమారుఁడై యనంతైశ్వర్యముల గలిగియుండియు

బానదాసీడన పదివేల్గతులన్నియు వాటినెల్లత్యజించి మానవనిర్వాణ
మునకై తనువెల్లధారవోసి "అహింసాపరమోధర్మః" యను ధర్మ
సిద్ధాంతమును కనుగొని లోకమునకు చాటినబుద్ధభగవానుని జీవకారు
ణ్యాతత్వమును నేనుమదికెక్కించుకొననిచో నేనికవిద్యగరువనేల? ఆమ
హానుభావుడెంతత్యాగి! నేనంతత్యాగమొనర్పనున్నమా? ఈశునకము నై
నరక్షింపకున్న నాకుపుట్టగతులుండునా? అయ్యో! ఎంతమందినిర్ధను
లై దానివంకనైన జూడకుండనరుగుచున్నారు. వీరలదిమానవహృదయ
మేనా? ఈదేశముననే బుద్ధుడుదయించియుండెనా? అన్నన్నా! స్వార్థ
పరత్వమెంతలోనికిదిగినది. మనచమువులెంత సంకుచితములైయున్నవి. భా
రతదేశమధోగతికి వచ్చుచున్నదన్న యాశ్చర్యమెందులకు? దయాసత్య
శౌచములవిడిచిన మనలనులక్ష్మివిడనాడుటయందాశ్చర్యమేమున్నది!"
యని తనలోవితర్కించి చలనహేతుకశకటమునాపించి రాజకుమారి
యే స్వయముగదిగి యాశునకరాజమును తనబండియందుగూర్చుండబె
ట్టుకొని బసకరిగినవెంటనే దానిగాయముల కడిగి తగినమందువైచి క
ట్టుకట్టి యిట్టులాలోచించెను. "నేటిసంవత్సరముతో నా బి. ఏ డిగ్రీప
రిపూర్తికాగలదు. నేనికజేయవలసినదేమున్నది? బడిపంతులమ్మక్రింద
జేరవలసిన దుర్గతి నాకీశ్వరునికరుణచే లేదుగదా? రాజ్యభారమిప్పుడే నా
పయిబడలేదుగదా! ముసలితండ్రి యన్నియుచక్కబెట్టుకొనుచున్నా
డు. మానవహితార్థమైనవిద్యయే విద్యయందురు. కావున నేనుడాక్టరు
పరీక్షకుజదివెద" నని నిశ్చయించుకొని యాపంకజలోచన వైద్యవిద్యాల
యంబున ప్రవేశించెను. తీరికసమయములయందెల్ల నాహరిణేక్షణకు
యశ్వంతసింహుని జ్ఞాపకమునకు వచ్చుచుండెను. ఆమెకొలదికాలము
నకుడాక్టరు పరీక్షయందు కృతార్థురాలై తనఛాయాపటమును దీయిం
చుకొనుటకక్కడనున్నముకుందులాలు అనుఫొటోగ్రాఫరుమందిరము
నకరిగెను. అచ్చటతనప్రతిమనిపటముండుట నాకుందరదనగాంచి తగినవె

లయిచ్చియాచిత్రపటమును గైకొనెను. అదిమొదలాచంచలేక్షణయా
పటమునెడబాయక యతడుతననిజనాథుడెప్పుడగునాయని యువ్విళు
లూరుచు యతనిని తనకుగూర్చవలసినదని యీశ్వరునుబ్రార్థింపుచుకొంత
కాలముగడపెను.

మూడవ ప్రకరణము.

అనతికాలముననే రాజకుమారి యశశ్వతీభాయి నామముకల
కత్తాపౌరులకు చిరపరిచితమయ్యెను. ఆమెప్రతిప్రజాహిత కార్యమునం
దును పాల్గొనుచుండెను. ఇట్లుండనొకనాడు కలకత్తాయువజన సంఘవా
ర్షికోత్సవమునకు అధ్యక్షతవహింపవలసినదని రాజకుమారి యశశ్వతీ
భాయి కాహ్వానమువచ్చెను. అలలనామణి మదనునారవ సాయక
మో యనునట్లుశృంగారించుకొని చెలికత్తెచంపకవెంటరా చలనహేతు
కశకటమునధిరోహించి యువజనసభ కధ్యక్షతవహింపనరిగెను. కల
కత్తానగరమునందలి విద్యావంతులగు యువతీయువకులలో పెక్కురటకు
విచ్చేసిరి. నాడాసభయందు "హిందూకుటుంబములలో హైందవశ్రేయ
మునకు విభక్తతయావశ్యకమా, అవిభక్తతశ్రేయస్కరమా" యనువిష
యమునుగురించి పోటీపరీక్షనేర్పాటొనరించిరి. ఆసభకుదుర్జయసింహు
డును, యశవంతసింహుడును గూడనరుదెంచిరి. సభాధ్యక్షతవహించి
హాసమదచంచరీకవేణిని గాంచినంతనే దుర్జయసింహ యశవంతసింహు
లిరువురునొక్కపరిగ మన్మథబాణపీడితులైరి. వారేయననేల? ఆవిశాల
సభాంగణమున యాచారుచంపకనాసనుగాంచి తహతహలాడని పురు
షుడేలేడని చెప్పవచ్చును. యశశ్వతీభాయి యొక్కపరి సభకలియ
జూచినది. తన్నువిస్ఫారితనయనములతో తిలకించుచున్న యశవంత

దుర్జయసింహుల నాయుత్ఫుల్లపద్మపత్రనేత్రి క్షణతిలకించి తనప్రియసుత నుండినందుల కమందానందకందళిత హృదయారవిందయై నాడెట్లయితే తన వైమనస్యముచే నాజగన్మోహనుడగుయశవంతసింహుని హృదయమును జయింపవలయునని కృతనిశ్చయురాలయ్యెను.

కొందరువిభక్తతయే శ్రేయస్కరమనియు మరికొందరవిభక్తతయే శ్రేయస్కరమనియు నుపన్యాసములనిచ్చిరి. అంతటదుర్జయసింహుడు లేచి యిట్లుపన్యసించెను. "ప్రాచీనకాలమునుండియు హిందూకుటుంబములవిభక్తతగానే యుండియున్నవి. మహాత్ములెంతయో యోచించి నిర్ణయించిన యీసంఘమర్యాదను మనము కూలద్రోసి హిందూసంఘమును నాశనమొనరింపకుందుముగాక. ఎవ్వడైన అశక్తుడుండినయెడల యీఅవిభక్తతవలన నతడెట్టికష్టమును లేకుండగనే యీసంసారయాత్రనుగడుపగలుగుచున్నాడు. ఇంతియగాక సమిష్టిమీదఖర్చుతగ్గును. విడివిడిగనుండినయెడల ఖర్చుయెక్కువగును. అంతియగాక సంఘీభావముబలమను నార్యోక్తిమీరెఱుగనిదా? అందఱుకలసియుండినయెడల వారిని తేరిపారజూచుటకునెవ్వడుండునా? ఎవ్వడైతే విడిపోయెదరో యవ్వడేయందఱికిని లోకువయ్యెదరు. ఇందువలననే అవిభక్తకుటుంబములే మనహిందూసంఘమునకావశ్యకములు" అని మనోహరపదజాలములతో సభ్యులమనసుకరుగబల్కి దుర్జయసింహుడు సువర్ణపతకము తనకేయబ్బునని మురియుచు కూరుచుండెను. అప్పుడుయశవంతసింహుడు రెట్టించిన యుత్సాహముతో చెంగున ప్లాటుఫారము నధివసించియిట్లుపన్యసించెను "గౌరవనీయులైన యధ్యక్షురాలా! ప్రియసోదర సోదరీమణులారా! నేచెప్పబోవుదానిని సాంతముగవిని యుందలిమంచిచెడ్డలు నిర్ణయింపగోరెదను. అవిభక్తప్రాచీనాచారమయినంత పూజ్యనీయమాయని నేనుమిమ్ములను సవినయముగ నడుగుచున్నాను. బానిసవ్యాపారము—దిక్కుమాలిన బానిసవ్యా

పారము—పందులకన్న నధమస్వాతంత్ర్యము గల్గినబానిసవ్యాపారము—ప్రాచీనమని—తండ్రితాతల కడనుండివచ్చుచున్నదని మనమట్టేయుంచితిమా? ఒక్కకలపుపోటుచే బానిసవ్యాపారము తుడిచిపెట్టుకొనిపోయి యిపుడు మనమందరము సుఖపడుటలేదా? సహగమనము—బ్రతికియుండగనే జీవములతో దగ్ధమగు సహగమనము—కర్మవశమున భర్తపోగా ఎట్టిపాపమెఱుంగని భార్యనుచితిపయికెక్కించిచంపివేయుఘోరసహగమనము—ఆర్యఋషుల నిర్మితమయినదనిమనమిప్పుడాచరించుచున్నారమా? దానినిమనము నిషేధింపలేదా? ప్రాచీనాచరణమనిమీరలు దయదలచవలదు. అయ్యదిమనుష్యులకులాభదాయకమా కాదాయనిమాత్రమే మీరలెంచవలయును. అవిభక్తకుటుంబములలోని దెబ్బలాటలప్రతిదినము గాంచుచుతమరదియెటుల మంచిదనగలరు? అనియుపన్యసించికూర్చుండెను. ఆయనమృదుమధురవచోజాలమునకు భావప్రకటనమునకు నక్కడివారలు తన్మయులైరి. అప్పుడధ్యక్షురాలగు యశశ్వతీభాయి రాజ్ఞీవియుట్టిపడలేచి నిలుచుండిపంచమస్వానంబున పికభామినియిట్లుపన్యసింపదొడంగెను. "విద్వన్మణులగు యువతీయువకులకు నావందనములు. ఈయధ్యక్షపీఠము నలంకరించుటకుమీలోనెందఱోతగియుండనన్ను నియమించినాకీగొప్పతెచ్చినందులకుమిమ్ములను హృదయపూర్వకముగ నభినందించుచున్నదానను. పండితులగుమీరు వాదోపవాదములవినియున్నవారలు. నాయుపన్యాసమును గూడనాలించిన పిదప నెవ్వరు విజయమందిరో వారికీసువర్ణపతకము నిచ్చెదను.

అవిభక్తకుటుంబములు దేశానిష్టదాయకములు. సోమరిపోతుల నుత్పత్తిచేయుదేశములలో మనదేశ మగ్రస్థానమువహించుచున్నయది. ఒక్కడు సంపాదనాపరుడుండెనా పదిమందివానిపైబడి తినుచుందురు. ఇంతతోనీనష్టము పూర్తియైయుండదా? లేదే ప్రతిదినము నీయిండ్లలో జరుగు

ఘోరకష్టముల గాంచినవారికివి నరకకూపములుగాదోచుటయందాశ్చర్యమేమంతయులేదు. కోడలనుజూచి తల్లిసైర్వజాలదు. అత్తవచ్చుకోడలకుఁబట్టదు తోడికోడండ్రు మాత్సర్యాదులవిషయమై జెప్పనవసరమేలేదుగదా? ఆదెబ్బలాటలసర్దించవలయునని రామాయణమంతగ్రంథమగును. మనలో లామందికవు లీవిషయములనే యాధారముగనొనర్చుకొని నవలల వ్రాయుచున్నారలు. ఈపాడుదురాచారమెంత రూపుమాసిన నంతనే దేశముఐశ్వర్యవంతముకాగలదు. పిమ్మట మీాచిత్తము. ఉపన్యాసములెల్లరువింటిరిగదా? సువర్ణపతకమెవ్వరికీయుజననవియడిగిన నాసభికులెల్లరు దిక్తటములదుర "రాజకుమార్ యశ్వంతసింహాకీజయ్" యని యరచిరి. అప్పుడు రాజకుమారి తననిర్ణయముగూడనదియేయని సభవారి కెఱుకపఱచి తనస్వహస్తములతోడ తన ప్రియునిజేబున కా స్వర్ణపతకమును గుచ్చెను. దుర్జయసింహున కాదృశ్యము భరింపరానిదయ్యెను. వారిరువురును పెండ్లియాడిన నెంతబాగుండునయుచునేకరుదెంచినవారలెల్ల ననుకొనిరి. ఇందిర యాశరదిందువదన అందిందనాభుడీతరుణవయస్కుడు. వానిసమాగమము వాంఛింపనివారెవ్వరుందురు? దుర్జయునివంటి దుర్జయుడుండుగాక. యశవంతసింహుని తనబసకిప్పుడప్పుడువచ్చి చూచిపోవలసినదని యశశ్వతీభాయి చెప్పనది. అనుకున్నారికంతకన్నగావలసినదేమున్నది ఏమందయాన యచంచలప్రేమకటాక్షముల కీతనువేదియుండెనో యవి తనపై బ్రసరించినపుడింతకన్న నాయువకుడు కోరవలసినదేమున్నది!

నాలుగవ ప్రకరణము

పాఠకమహాశయులారా! మనమిపుడు హిందూదేశమున జరుగుచుండిన సంగతుల నటుంచి జర్మనీదేశమున జరుగుచుండినసంగతుల నించుక బరిశీలింపవలసియున్నది. విలియం కెయిజరుయొక్క నిరంకుశపరిపాలనముక్రింద జర్మనీదేశమత్యున్నతస్థితికరుదెంచెను. ఏబదియారు రాష్ట్రములు జర్మనీపరిపాలనముక్రింద నుండెడివి. దేశమాధనధాన్యములతో తులదూగుచుండెడిది. కాని బిస్మార్కువంటి యమాత్యుని రాజకీయరంగమునుండి తొలగించి నిరంకుశపరిపాలనమునకు బూనుకొనిన విలియము కెయిజరే జర్మనీరాజ్యవినాశకుడై చరిత్రయందు సుస్థిరముగనిలచిపోయినాడు. నిరంకుశపరిపాలనమున కంతమెప్పటికుండ గలిగి తీరును.

కుసుమసమూహమునకు వాసనయెట్లుసహజమో యట్లవ్యక్తులకు గుణదోషములు సహజములు. సుగుణదుర్గుణములుప్రారబ్ధకర్మంబులనిపెద్దలు బల్కుదురు. దేహికి సంచితమైన కర్మమునకుదగిన దేహము పరిస్థితులు సహజముగగలుగుచుండును. సాముద్రికశాస్త్రజ్ఞులు చేతులయందలి రేఖలను బట్టియు ముఖరూపశాస్త్రజ్ఞులు ముఖవైఖరినిబట్టియు మనుజుల భోగభాగ్యములను శీలములనునిర్ణయించుచుందురు. వంశానుగతంబైన శీలముకూడవంశజులయందు మూర్తీభవించుటసహజము. కెయిజరు సార్వభౌముడు హోహెన్ జొల్లెరిన్ వంశజులకు సహజములైన రూపవిలాసములుగలిగి యుండెను. అతనిదావంశమే. హోహెన్ జొల్లెరిన్ వంశజులుతమశక్తిసామర్థ్యములను జర్మనుజాతీయోద్ధరణకు ధారవోసినవిషయము చారిత్రికప్రసిద్ధము. కెయిజరుమూలపురుషుని నామము ఫ్రెడరిక్. ఈమహామహుడే జార్మన్య (జర్మనీ) రాజ్యనిర్మాతయని నుడువవచ్చును. అతడు రాజ్యము నధివసించునప్పటికి జార్మన్యదేశము వివిధసామంతప్రభువుల కొట్లాట

లకాలవాలమై, ఐకమత్యవిరహితమై, సుఖలాలసులగు జమీందారుల కునిలయమయి, యుద్ధమన్న వెరచు పిరికిపందలతో నిండియుండెడిది. ఇట్లు పరస్పర వైషమ్యముల కాలవాలమై దుర్బలదూషితములయిన జర్మను రాష్ట్రములందేక జాతీయభావము నుదయింప జేసినది ఫ్రెడరిక్కు మహాశయుడే. ఫ్రెడరిక్ మహామహుడు సర్వరాజ్యాధికారమును ప్రష్యారాజ్యమునందు కేంద్రీకృతమొనర్చెను.

ఈకథాకాలమునాటికి తద్వంశీకుడగు విలియం కైజరు జర్మను సింహాసనము నధివసించియుండెను. కైజరుపేరు లోకవ్యాప్తమై ప్రసిద్ధిని వడసినది. జర్మను దేశమందు ప్రజలకు చక్రవర్తియందు సంపూర్ణవిశ్వాసముగలదు. చక్రవర్తి ప్రతిపక్షులుసహితము జర్మనుసామ్రాజ్యమునందు తాని నిరుపమాన సామర్థ్యమును శ్లాఘించెదరు. ముందు జనుగబోయెడి లోకభీకరసంగ్రామమువలన నితనిగుణావగుణంబులు పాఠకమహాశయులే గ్రహింతురుగాక.

మనుజుల జీవితములు దురవగాహములు. వివిధగుణశోభితులైన జనులు తమ ప్రారబ్ధకర్మవశమునబుట్టి జగన్నాటకమున తమపాత్రల బ్రదర్శించి నిష్క్రమించుచుందురు. స్వార్థపరాయణులు, పరార్థఘటకులు, ధీరులు, భీరులు, చోరులు, చారులు, జారులు, శ్రీమంతులు, దరిద్రులు, పండితులు మూఢులు లోకపరిణామప్రాప్తికై పుట్టుచుండుట సృష్టివైచిత్ర్యమునకు తప్పదు. భావిపురుషలక్షణములు బాల్యమందే గోచరించునని పెద్దలు విన్నవింతురు. దుర్యోధనుడు వంశనాశనుడగును గావున త్యజించవలసినదని ధృతరాష్ట్రునకు పెద్దలు ముందే విన్నవించియుండలేదా?

బాల్యదశయందే విలియము కైజరునకు అసహనము, కార్యనిర్వహణ పటుత్వము, అధికారాభిమానము, స్వోత్కర్షాభిలాష, నిర్దాక్షి

ణ్యము మొదలగు గుణములు వ్యక్తమయినవి. వీనినిగాంచియే రష్యా మంత్రి గోర్ట్షకాపు జర్మనుయువరాజుగుణముల నిట్లువర్ణించెను.

"హోహెన్‌జొల్లెర్న్ రాకుమారుడగు నీవిలియము కైజరు ప్రతిభ యిదివరకు భూమండలమున నుద్భవించిన యందరుచక్రవర్తుల నతిశయించును. ఆయన జర్మనుసామ్రాజ్యమునకు కర్ణధారియగును. వానిశక్తిసామర్థ్యములు ప్రపంచమంతటికిని వ్యక్తముకాగలవు. కాలము సంప్రాప్తమయినపుడు యూరపుఖండమునకు విభ్రమమును బుట్టించును."

ఆభావములు జర్మనుదేశ చరిత్రవలనను కైజరుముందొనర్పబోయెడి కృత్యములవలనను పాఠకమహాశయులెఱుంగగలవారలు. విలియము కైజరునకు ఆత్మవిశ్వాసము, వ్యగ్రోత్సాహము, అసహనము, అభిమానము, సహజగుణములు. యూరపునందలి నరపాలురలో కైజరు చక్రవర్తికిగల సర్వతోముఖమైనప్రజ్ఞ యింకొకరికిలేదు. ప్రజ్ఞాప్రకటనమునందు కైజరునకుగల నైపుణ్యము నిరుపమానము.

చిన్నతనమునుండియు విలియము కైజరు రాజసగుణప్రధానుడు. అతనియేడవయేట తండ్రితోగూడ సైనికదళములజూడబోయెను. సైనికులెల్లరు తండ్రికిమాత్రమే వందనములొనర్చిరి. అందుకాబాలరాజకుపితుడై తండ్రివంకదిరిగి రాజభటులు తనకునమస్కరింపమిగలిగినయవమానమును దెలిపెను. సైన్యవేషధారులు సామాన్యవేషధారులకు నమస్కృతులొనర్చుట సైనికనిబంధనలకు వ్యతిరేకము. అందువలనవారు భావిసామ్రాట్టువైన నీకునమస్కృతులొనర్పరైరి. అంతియేగాని తండ్రీ! వేరొండులేదు," అనిపల్కినయాయన వచనంబులచే బాలరాజగు విలియముకైజరు కోపముశాంతించెను. చక్రవర్తియందును సైన్యవర్గమునందును, సుస్థిరస్థాపితమైన రాజసాభిమానమున కిది తార్కాణము.

విలియము కెయిజరునకు హింజ్పీటరుగురువు, రాజపుత్రునకు గురుభక్తిమదిమాదిగుణముల నభ్యస్తముచేయ బ్రయత్నించుచుండెను. ఫ్రెంచివారు 1871 వ సంవత్సరమునందు ప్యారిసు సుందరనగరమును జర్మనుల వశమొనర్చినారని విలియముకెయిజరువినినపుడు పట్టరానిసంతోషమున చిందులుత్రొక్కుచు టోపీనెగురవైచుచు యానందాబ్ధినోలలాడెను. గురువుశిష్యులయుద్ధృతమును జూచిశాంతస్వరముతో నిట్లునుందలించెను. "నగరసమర్పణముచేసిన ఫ్రెంచివారు భాగ్యోపహతులు. వారుశౌర్య ప్రతాపములతో బోరాడిరి ధైర్యస్థైర్యములతో నిలువబడిరి. లాభముగ్గలుగలేదు. జయాపజయములు దైవాధీనము. రాజకుమారా! మనయానందమువారిదైన్యకారణమనిమాత్రమెంచకుము," అనియెను.

ఈహితవాక్యములను విలియముకెయిజరు 1878 సంవత్సరమునందు ప్రచ్ఛన్నముగ ప్యారిసు మహాప్రదర్శనమును తిలకించినపుడు విస్మరించియుండును. పరాసులు ఓడిపోయి యేడుసంవత్సరములైనది. మూడువందలకోట్లరూపాయలు జర్మనులకీయబడినవి. కానిమహాప్రదర్శనమునందు పరాసుజాతిప్రకటించిన విజ్ఞానము. నైపుణ్యము, గాంభీర్యము వైభవము విస్మయదాయకములు. వీనినెల్లజూచి గురువుమాటల నాతను తప్పకజ్ఞప్తికిదెచ్చుకొనియుండును.

విలియముకెయిజరు కాసెలుజిమ్నేజియం పాఠశాలయందుసామాన్యజనులతోసమానముగ విద్యనభ్యసించెను. సామాన్యవిద్యార్థులవలెదుస్తులను ధరించెను. బొగ్గులను మోసెను. బూడిదనుయెత్తెను: కాలకృత్యముల నెరవేర్చెను.

విలియం కెయిజరు సామాన్యపాఠశాలయందుచేరినపుడు జర్మనుదేశమునందలికులీనులు రాజమర్యాదకు కళంకమనిరి. సామాన్యులురాజుల వంచనోపాయమనిరి. మధ్యస్థులువశీకరణోపాయమనిరి. పాఠశాలనుండి విరమించునపుడు పాఠశాలాధికారులు విలియముకెయిజరు వివేకమును సమయనిష్టను, పరిశ్రమశీలమును మెచ్చుకొనుచునొకపతకము నొసంగిరి. విలియముకెయిజరు 1877 వ సంవత్సరమునందు బనుకళాశాలలో జేరినాలుగేండ్లు విద్యనభ్యసించెను. శాస్త్రవిద్యాభ్యాసకాలమందు విద్యార్థిదశకనువగు ద్రవ్యమునుమాత్రమే విలియముకెయిజరుపొందుచుండెను. భావిచక్రవర్తి మితవ్యయశీలుడై సకలవిద్యలనభ్యసించెను. చూచితిరా మనదేశమునకును పాశ్చాత్యదేశములకును గలభేదము. మన రాకుమారులకు ప్రత్యేకముగకలకత్తాయందు రాజకుమారకళాశాలస్థాపింపబడవలసివచ్చినది. అంతియగాక వారివ్యయములబరిశీలించితిమేని యమితముగ నుండుననుటకెట్టిసందియమునులేదు. పాశ్చాత్యులాడంబరరహితులు.

చదువుచాలించినపిమ్మట విలియముకెయిజరు విశ్రాంతికై కెస్లాసెపింకెనాఅను స్థలమునకుబోయెను. ఆస్థలము ష్లెస్విగుహాల్స్టెనురాజులది. ఆరాజులరాజ్యమును జర్మనులోడించి స్వీయసామ్రాజ్యమున జేర్చిరి.

ఆరాజ్యమునకిదివరకు రాజైన ఫ్రెడరికునకు అగస్టావిక్టోరియాయను కుమారీరత్నముగలదు. ఆజవ్వనిపదునెనిమిది వత్సరములప్రాయముగల దైవిలాసవతియై యాపురమునజరుగు విందులకెల్లబోవుచుండెడిది. ఆట్టిసమయమున విలియముకెయిజరాతన్వంగినిగాంచి "అయ్యారే! ఈజలజాక్షి రూపమప్సరాంగనలమించినది. ఈచందనగంధినిజేపట్టనున్న నాకీప్రపంచసామ్రాజ్యముతో నేమిపని. ఈపద్మపత్రేక్షణ నెట్టులైన పరి[illegible]సితీరెదను. ఈతోయజగంధినిగూడినగాని నేనుండలేను" అని యాయువతినిపెండ్లియాడదలంచెను. యూరపుఖండలి యన్నిరాజ్యములవారు తమతనయలనీవిలియము కెయిజరునకిత్తుమనివచ్చినను నిరాకరించి అగస్టావిక్టోరియానే విలియము కెయిజరు వరించెను.

రాజ్యము సంపదలులేని రాకుమారిని పెండ్లియాడుట తగదని రాజబంధువులువిరోధించిరి. ...రి తనయుని పనికెంతయు కోపించుకొనెను. ...యమే రాజ్యాపహరణమునకు దగిన ప్రతీకారమనియు, స్వంతనోపాయమనియు విలియం కెయిజరు ఆగస్టావిక్టోరియాకుమారిని 1881 వ సంవత్సరమందు మహావైభవముతో పెండ్లియాడెను. పరిణయమువలన హోహెన్ జొల్లెనువంశజులకును హోల్‌స్టీనువంశజులకును శత్రుత్వముపోయి మిత్రత్వము కుదిరినది. విలియం కెయిజరు ...కొమరునకు బాల్యదశయందుండియు జర్మనుసైనికులన్న నభిమానము. సైనికులశిక్షణమునకై ఎండనక వాననక కొండనక దుమ్మనక మయిళ్లకొలదిదూరము పోవుటవిలియము కెయిజరునకు సామాన్యము. రాజపుత్రుని వేషమును శీలమును బరికించి శాంతికాముని తనికి ...రాజని మారుపేరిడిరి.

శ్రీవిక్టోరియా రాజ్ఞీజుబిలీయుత్సవమునకు విలియం కెయిజరు తండ్రి నాహ్వానించిరి. జర్మను చక్రవర్తికంఠరణముచేత బాధపడుచుండి..., అత్తగారిపిలుపును నిరాకరింపజాలక లండనునగరమునకు ను ...త్సవసందర్శనార్థముగ యుండెను. కెయిజరుకూడ స్వతంత్రించి లండనునగరముచేరి తండ్రికి విస్మయము కలిగించెను. అప్పటిలండను వైభవ...జూచినపుడే కెయిజరునకు లండనును గుటుక్కునమ్రింగద లంపునోపమిన ...రాజుల యుత్సవశ్రేణియందు, తండ్రినిమించిన గౌరవము ... బడయుటకై విలియముచేసినప్రయత్నములు తండ్రికొడుకుల మధ్య మనస్పర్థలు బుట్టించినవి, యుత్సవపరిసమాప్తియైన వెంటనే ... ...రు జర్మనిదేశము చేరిరి. కెయిజరుతండ్రి పేరు మూడవఫ్రెడరికు. ... ఫ్రెడరికు 1888 సంవత్సరము జూను 15 వ తేదీని లోకాంతరగతుడయ్యెను: తండ్రికిని కొడుకునకును ...నున్న ...టిమూడిపడినపొవుటచే వేర్వేరకాపురముండిరి.

జనకుని మరణవార్తవినినవెంటనే విలియము కెయిజరు సైన్యనివహంబులతో రాజగృహము నాక్రమించుకొనియెను. ఈవిచిత్రదృశ్యమును గాంచి లోకులచ్చెరువందిరి. పరిపరివిధముల భావించిరి. తండ్రికి పుత్రుని ...శీలము సరిపడకుండెను. వీడెవ్వటికైన రావణాసురునివలె లోకకంటకుడగునని తండ్రి ముప్పదియేండ్లుగ వ్రాసిన చరిత్రమందు పుత్రు ...యములనుదుశ్శీలమునువర్ణించి యాతనినిరాజ్యపదభ్రష్టుని చేయవలెననిసంకల్పించెను. ఫ్రెడరికుపక్షావలంబులు దానినిప్రకటింపవలయునని చాలయత్నించిరి. విలియము తనయుక్తిస్థయిర్యములవలన వారిలో వారికివిభజనకల్పించి యాచరిత్రనపహరించితనగౌరవమును కాపాడుకొనెను. అతడుసింహాసనాసీనుడై వెంటనే సైన్యములనిట్లుద్బోధించెను. "మనయుభయులకు సన్నిహితసంబంధము గలదు- నేనుమీకుతండ్రిని. మీరునాబిడ్డలు. మనము ... [illegible] ... భగవత్సంకల్పము మనకుశాంతిని ప్రసాదించుటయైనను, సంరంభమునుసముపార్జించుటయైనను సుస్థిరముగను, నభేద్యముగను. మనమునిర్వహించెదము". సిమ్మట తనప్రజలనుజూచి యాతడిట్లుపల్కెను." నాపూర్వీకులవలెనే నేను నాప్రజలను ధర్మమార్గమున దయతో నేలెదను. దైవభక్తిని పాపభీతిని గలిగించెదను. దేశము నందు శాంతిని గాపాడెదను. దేశక్షేమము నభివృద్ధిచేసెదను. దీనుల బోషించెదను. దురదృష్టవంతుల నాదరించెదను శిష్టులను రక్షించెదను." ఈపలుకులాలించియెల్లరుసంతసించిరి.

...ప్రజాసభ్యత్వవాదుల ధన్యవాదములబడయుటకై కెయిజరు ...సభ్యత్వవాదులమహాసభను సమావేశపరచెను

...సామ్రాజ్యనిర్మాతలలో నగ్రగణ్యుడైనబిస్మార్కు నచివాగ్రణి ...వేళ మనస్మృతము. బిస్మార్కు గరివాత్ముడు. నిశ్చలచిత్తుడు. దృఢవ్రతుడు. చాణిక్యునివలె కుటిలతంత్రజ్ఞుడు. కాని బిస్మార్కు తనప్రజ్ఞను పాండిత్యమును దేశసేవకురాజసేవకు వినియోగించెను. జ

ర్మను దేశచరిత్రమున బిస్మార్కు నామధేయము సువర్ణాక్షరములతో లి
ఖింపబడియున్నది. చక్రవర్తికి మంత్రిసత్తమునకు అభిప్రాయభేదము గ
లిగినది. స్వాతంత్ర్యాభిమానముగల వ్యక్తులకు సంఘర్షణము తప్పనిసరి.

సభ బెర్లినునగరమున బిస్మార్కు మందిరమున గూడినది. చక్రవ
ర్తికిని ప్రజాసభ్యత్వవాదులకును సంయోజనము గలుగలేదు. బిస్మార్కు
భావములు విజయమును బడసినవి. చక్రవర్తి హృదయమునందు క్రో
ధానలము రగుల్కొనెను. ఉభయులకును ప్రచండమైన వాగ్వివాద
ము జరిగినది. బిస్మార్కు అమాత్యపదవిని చాలించుకొనియెదనని బెదరించె
ను. కెయిజరు మంత్రిమాటల నిజముగ గ్రహించి మంత్రిని పదచ్యుతుని
జేసెను. మంత్రిత్వాధికారమును కెయిజరు వశపరచుకొనియెను.

కెయిజరు "స్వయంరాజా స్వయంమంత్రి" యను నార్యోక్తిని ధ్రువపర
చెను. సర్వాధికారాభిమానమును బూనెను. జర్మనురాజ్యాంగము
నందు కెయిజరు కోశాధిపతి, సేనాధిపతి, నౌకాదళాధిపతి, విదేశాంగ
మంత్రి, స్వదేశాంగమంత్రి, యయి విరాజిల్లెను. ఇంతియగాక [illegible]
మతబోధకుడు. కవిశేఖరుడు, కళాభిజ్ఞుడు, పరిశ్రమనిర్మాణకుడు. వాణి
జ్యవ్యాపకుడు, వ్యవసాయసంరక్షకుడు. సుశిక్షితమయిన సయిన్యబల
మును నౌకాబలమును కెయిజరు స్థాపించెను. గణరాజను ప్రఖ్యాతినిగ
డించెను. జర్మనుసామ్రాజ్యమును వ్యాపింపజేసెను. వాణిజ్యమును
విజృంభింపజేసెను. పరిశ్రమలబలపరచెను. చరిత్రాంశములతో పాఠకు
ల సేవనార్థినందులకు మన్నింతురుగాక. ఎందులకననీతడే మనవలకు
కీలకమగుటచే నితనిగురించి పాఠకులు బాగుగ నెఱుంగుట యవశ్యకర
వ్యము. విలియము కెయిజరు పేరు ప్రపంచమునందరెఱుగుదురు. కా
యాతనిగుఱించి యిందలివిశేషాంశముల బహుకొద్దిమంది పాఠ
ద్యాగ్రులుమాత్రమే నెరింగి యుండుదురను భావముతో నింతమట్టుకు
వ్రాయుగడంగితిని.

అయిదవ ప్రకరణము.

యశవంతసింహ యశశ్వతీభాయిల స్నేహము కాలక్రమమున గా
ఢతమమగు మోహముక్రింద పరిణమించినది. యశవంతసింహునితో
తరుచుమాటలాడుచుండినందున యశశ్వతీభాయి యాతని సద్గుణములను
విద్యయందుగల యపారపాండిత్యమును తెలిసికొనినది. కలకత్తాయం
దు జరుగు కాళీపూజాసమయములయందు వారిరువురునేగి జీవకారుణ్య
మునుగుఱించి జనులకు విపులముగ నుపన్యసించుచుండురు. దర్శనసిం
గున కన్నివిధముల పరాభవము చేకూరినది. ఒకవంక యశశ్వతీభాయి
సుందరవిగ్రహ మాతనిమానసమున ముద్రితమయియున్నది. మరియొక
వంక యశవంతసింహునకు కెట్టులైన యపకారమొనరింపవలయునను ప
ట్టుదల హెచ్చగుచున్నయది.

ఒకనాడు యశశ్వతీభాయి భాగల్‌గంజి మోటారుపై షికారునకే
గి తిరిగివచ్చుచుండెను. త్రోవలో నాకస్మికముగ మోటారుకారొకటి ఎదురై
య్యెను. యశశ్వతీభాయి మోటారునడుపువాడెన్నిసారులు హారనూద
సను ఎదిరిమోటారుకారు తప్పుకొనదయ్యెను. అందువలన యశశ్వతీ
భాయి మోటారునడుపువాడు ఆమెబండి నాపివైచెను. ఎదురువచ్చు
చుండిన మోటారుకారు తిన్నగ యీమోటారుకారును సమీపించి
యాగిపోయినది. అందులోనుండి యిద్దరు ముఖములపై నాచ్ఛాద
నములధరియించి క్రిందికి దుమికి చేతి గొరివాల్వరుల జూపి నరుకంఠము
ను గుఱిపెట్టి యశశ్వతీభాయి యరచుచున్నను లక్ష్యపెట్టక నోటగుడ్డం
గుక్కి కంఠికి గంటలుకట్టి తమకారునయినటుకొనిపోయిరి. డ్రయి
వరును తుప్పలచాటునకు లాగికొనిపోయి కాళ్లుచేతులుగట్టి నోటగుడ్డ
లు గుక్కి దిగవిడచి చనిరి.

అట్లు నాయుధ మోటారుశకటమున యశశ్వతీభాయిని పట్టై
చుకొని యరిగిన ముండగిండ్లు తిన్నగనామెను లోయరవిశ్వాసుఁడోన్న

278 వ గృహమునకుఁ గొంపోయి యాగృహయజమానియగు బిహారిమల్లున కాయశశ్వతీభాయి నయిదువందల రూప్యములకువిక్రయించి యీసొమ్మునుగయికొని వెడలిపోయిరి. బిహారిమల్లుగృహము చాలపెద్దయినది. అందుచాలగదులుగలవు. ప్రతిగదియు రవివర్మపటములతో చిత్రవిచిత్రమగు చీనావారి కాగితపుపూలతో నలంకరింపబడి యొకపందిరి పట్టెమంచమును అందమగునొకబల్లయు నందుపయిమనోహరములగు కాచపాత్రములను గలిగి యలరారుచుండెను. ప్రతిమంచమునకు ఎలక్ట్రిక్కుపంకాలును దీపములను గలవు. గదియందువిలువగలిగిన కుర్చీలు సోఫాలు యమర్చబడియుండెను. ఈబిహారిమల్లుడునరరూపరాక్షసి. తోడిసోదరీమణుల మానాపహరణముపయినీతనిధనరాసులుత్పన్నమగుచున్నయవి. ఆతనినక్కవినయము చూచితీరవలసినదే బానిసవ్యాపారియయిన తెశానిసలయందు వీనియంతకాఠిన్యమునువహింపదు. వీనికనుజిత్తులమారి ఇట్టిదిక్కుమాలిన వ్యభిచారగృహములు కలకత్తానగరమున చాలాయున్నవి. కార్యావసరమునపెక్కుచోట్లనుండి యరుగుదెంచిన యువకులు సాయంసమయమున శృంగారించుకొని మేడముంగటివసారాలయందొయ్యారముగనిలుచబడి ఎలక్ట్రికురంగుదీపములు తమ నునుచెక్కిళ్లకువింతయందములుగొల్పుచ జారుపయ్యెటల సవరించుపూబోండ్ల మోహనరూపములగాంచి విభ్రాంతులయి తార్పుడుగాండ్ర మాయమాటలకు లోనయి యీపాపుయిండ్లకరిగి తమకడనున్న సర్వస్వము గోల్పోవుటయేగాక నిక్షేపమువంటి యారోగ్యమును గోల్పోయి దుఃఖభాజనులయి తమభార్యాబిడ్డలనేడ్పించుచు తామేడ్చుచున్నారలు. అందువలననే మనపెద్దలుపరకాంతాగమనము మహాపాపమని సెలవిచ్చియున్నారలు. పరకాంతల సోదరీమణులవలె నెవ్వడుచూచునో వాడు దైవతుల్యుడు. వానికిపాపములంటవుగూడ పూజ్యతగలదు.

రాజ్ఞీమణియగు యశశ్వతీభాయికి కలకత్తానగరమున నిట్టిదుర్వ్యాపారము జరుగుచున్నదన్నసంగతియే తెలియదు. పానునిత్యమునద్గ్రంధపఠనమొనరించు యబలామణికి యీయిరువదవశతాబ్దమున నిండయువిద్యాధికులు గవర్నరుమొదలగు యున్నతయుద్యోగియులున్న కలకత్తానగరముననే యిట్టిఘోరఅత్యాచారములు జరుగుచున్నవని యెట్లుతెలియంగగలదు? పాపము యశశ్వతీభాయి తీరని చిక్కులోపడిపోయినది. దైవముతప్ప నామెకిక దిక్కెవ్వరు.

ఒకదినమంతయు విచారముచేత యశశ్వతీభాయి యన్నమునుదినలేదు. మరునాడు బిహారిమల్లుడు తనకడనున్నపతితాంగనలలో చతురయగు రాజామణి యను నొకరమణీలలామనుబిలచి "సుందరీ! మనచేతికొకసుందరమయినపక్షి దొరకినది. దానిని సాధుపరచితివేని నీకుపబదిరూపాయల బహుమతిగ నొసంగెదను," యనిభ్రమపెట్టనాయంగన యశశ్వతీభాయియున్నగదిలోనికరిగి యాయువతీలలామతో నిట్టులనియెను. "ఇందీవరదళలోచనా! ఏల నీవీరీతి కంటికిమంటికి నేకధారగ నేడ్చెదవు," అన్నముతినకుండనీమొలజవ్వనమునునీయుసురులనేలబాసెదవు? ఈగృహమున నీవంటివారము నూరుమందియున్నారముగదా! నీవలెనేమేమువారకనేడ్చుచుగూరుచుంటిమా? రాత్రియైనంతనే యీమేడయెంతయు పెండ్లియిల్లువలె నూతనశోభదాల్చుచుండ నీవిట్లేలపొద్దుబుచ్చెదవు. హాయిగశృంగారించుకొని మధురాహారములభుజియించి శృంగారముగపాడుకొనుచు నాడుకొనుచు రోజులుగడపవలయునుగాని యిట్టులుండిననిన్నుగురించిజాలిదలంచువారలెవ్వరు?" అనియేమేమియో తన్నుదోచించుచురాజామణికి యశశ్వతీభాయి ఇట్టులనియెను. "చంద్రాననా నీమాటలధోరణినిబట్టిచూచిన నీవొకింతవిద్యావతిగాగానబడుచున్నదానవు. అట్టి నీవీనీచపుగృహ మెట్లువచ్చితివి. నీముఖలక్షణములబట్టి తొల్లినీవున్నతవంశస్థురాలవని యెంచెదను. నాకడ నీవుదాపరికములేకుండనీచ

రిత్రి వినఁగోరెదను." అనియడిగిన రాజామణికి తనతొల్లింటిచరిత్ర జ్ఞప్తికిరాఁ వెక్కి వెక్కి యేడ్చుచు తనకర్తవ్యమునుమరచి తనదీనచరిత్రని ట్లువక్కాణింపఁదొడంగెను." అమ్మా! పలుకోనిన్నుఁజూచినది లగాయతు నాహృదయమున భావపరివర్తనముగలుగుచున్నయది. అందువలననే నాదీనచరిత్రనిపుడు మీకు వినిపింపఁగలుగుచున్నదానను. మాది జబ్బలపురమనుగ్రామము. మావంశ మున్నతమైనది. నేను బ్రాహ్మణకులజను. మాతండ్రి నన్నునాల్గవతరగతివరకు జదివించినాడు. నాకుచిన్నతనమందే వివాహమైనది. నాభర్త విషూచివ్యాధివలన నాపదునాల్గవయేటనే దివంగతుఁడైనాడు. అప్పుడు వైధవ్యమననేమో నేనెఱుంగని స్థితియందుంటిని. ఈబాల్యవివాహములు మనహిందూసంఘమున కరిష్టదాయకములు. ఇవి యెంత త్వరగనశించిన హిందూసంఘమున కంత శ్రేయస్కరము. మాయమ్మ నన్నుగూర్చియె బెంగపెట్టుకొని మంచమెక్కినది. ఆబెంగతోడనే మాయమ్మ కాలధర్మమొందె నన్నువిడిచి పోయినది. బాలికలకు తల్లికన్న నేమగడ లేదుసుమా! మంచిదైనను చెడ్డదైనను కడుపులోపెట్టుకొని తల్లిభరించును. పదుఁడేండ్లుదాటిన నాతండ్రి మాతల్లి చనిపోయినవెంటనే మరల పెండ్లికిసిద్ధుఁడైనాడు. ముక్కుపచ్చలారని యతనిబిడ్డనగు నేను—భర్తసంపర్కమన్ననెట్టిదో యెఱుఁగని శీలవతినగు నేను—పదునాల్గేండ్లుమించని బాలికాప్రాయమునన్న నేను మరలవివాహమాడుటకు మనశాస్త్రములొప్పవు. చూచితిరా మనశాస్త్రముల పక్షపాతబుద్ధి. అందువలననే హైందవసంఘము క్షీణించుచున్నది. ఇంకనొకశతాబ్దమునాటికి హైందవజాతియే యంతరించుటకేమైన ననుమానమున్నదా? సవతితల్లిసౌఖ్యము చెప్పఁగలమా? అదియనుభవించినవారికి నరకయాతన లొకలెక్కలోనివియా? ఇంటిప్రాచిపనిలగాయతు గృహకృత్యములన్నియు నేనేచేయవలయును. శుభ్రమగుబట్టల గట్టుకొనరాదు. కడుపారనన్నము దినగూడదు. నగల

ధరియింపరాదు. ఇట్టులనే నన్నెన్నియో యిడుమల నాసవతితల్లి గురువజేసినది. ఇంతలో నాకు నవయౌవనము పొడసూపినది. దానితోపాటు నదివరకు నాయందు గర్భీభూతమైయున్న కామేచ్ఛ విజృంభింపదొడగినది. నాసవతితల్లివిలాససంభాషణాదికృత్యములు దానికి దోహదమొసగినవి. మాయింటియెదుటనే యొకబ్రాహ్మణయువకుడు కలడు. అతడు నాయవస్థను దిలకించుచు జాలిమాటలజెప్పుచు నప్పుడప్పుడు తినుటకేమైన చిరుతిండిపదార్థముల నొసంగెడువాడు. అతడే నన్నుపునర్వివాహమునకు పురికొల్పి మాతండ్రికడనుండి లేవదీసికొని యీకలకత్తా నగరమునకు దీసికొనివచ్చినాడు. లోకమర్మమెఱుంగని నేనతని మాయ మాటలకులోనై స్త్రీలకు ప్రాణముకన్న నేదియెక్కుడో — అట్టిమానము నానరాధముని వశమొనర్చితిని. ఇట్లుకొంతకాలము గడచియిప్పటికి అతనితలిదండ్రులతని జాడలదీసి మందలించి యతనినిబిలుచుకొనిపోయి పెండ్లియొనరించిరి. నాయధఃపతితమునకు కారణమైన యతనికేయిక్కట్లును లేవు. కాని హిందూసంఘమున స్త్రీయే బలికర్హపదార్థమగుచున్నది. హిందూసంఘము నన్ను చేరనీయుటలేదు. ఆకలిబాధకు తాళజాలక నేను ముష్టినెత్తుకొనుచు నొక వేసవికాలమున వడగొట్టి పడిపోతిని. ఈయింటియజమానుడగు బిహారిమల్లుశెటనుండియో తనయింటికిబోవుచు నన్ను తనశకటముపై వైచుకొని యిటకు గొనితెచ్చి శీతలోపచారంబుల జేయింప నాకు తెలివివచ్చిన పిదప అన్నహారంబులనిడి తుదకు నన్నీనీచవృత్తియందు దింపి ధనార్జనచేయుచున్నవాడు. అమ్మా! నన్నుకడుపులోపెట్టుకొని యాదరించు తల్లియుండిన నేనొనరించిన ప్రథమ తప్పిదమునకే పశ్చాత్తప్తచిత్తనై యావిశ్వేశ్వరుపాదంబులానఁగ నిర్మలజీవితంబుగడిపియుందును. ఇప్పటికైన నన్నీభండాలజీవనంబునుండి యుద్ధరించు నారీరత్నముండినయెడల నేనీదుష్పథమును వదలివైచి జీవితాంతమువరకు నిర్మలజీవితమునే గడిపెదను. తల్లీ! నీవుకూడ యీనగర

మావలెక్కుసుమకే జక్కులవాకి నీమానమింక నీకుదక్కుదుగదా" యని వెక్కి వెక్కి యేడ్చు రాజామణిని సాన్త్వనవాక్యముల నూరడించి యశశ్వతీభాయి యిట్లులనియెను. "రాజామణీ! హిందూసంఘమునందలి సంకుచితభావములకు నీవుబలియైనావు. నీవలెనెందఱు పతివ్రతలుగనుండగలిగిన నారీమతల్లులీ హైందవశాస్త్రసంకుచితభావములకు బలియైయున్నవారలో. అయినను నీకు భయములేదు. నీకు తరుణోపాయమొకటెఱింగించెదను. నేను జాంనగరుసంస్థానాధీశ్వరుని తనయను. ఎన్నియాపదలనుండి తప్పించిన నిన్ను నాకొలువున జేర్చుకొని యావజ్జీవము సంతోషించెదను. ఇదిగో యిప్పటికి రవలయుంగరమును నీకు బహుమతిగ నొసంగుచున్నదానను. నీ వేకాంతముగ యీపురమునన్న నామనోహారుకు యశవంతసింహునకిటవచ్చి రక్షింపవలసినదని లేఖవ్రాసియెదురుగనున్న తపాలపెట్టియందు పడవేయుము" అనిన రాజామణి వల్లెయని "అమ్మా! బిహారీమల్లుని యనుమానము రెచ్చకుండ నీవు తలదువ్వకొని వికాసముగ నుండుము" మని బోధించి బిహారిమల్లునికడకరిగి "అయ్యా! నాచతురతచేత కొంతమట్టుకు దారిలోనికి దెచ్చినాను. ఇక నొకటి రెండుదినములు పోయినగాని పూర్తిదారిలోనికి రాదట్లగపడుచున్నయది. నేడన్నపానములుగ్రోలునట్లు చేయగల్గినాను" అని విన్నవించి తనగదిలోనికరిగి రహస్యముగనుత్తరమువ్రాసి యింటికెదుటనున్న తపాలపెట్టియందెవ్వరుచూడకుండ వైచివచ్చెను. యశశ్వతీభాయి యెప్పటియట్లు తాళముచే చినగదియందే బంధీకృతయై యుండెను. ఇంతలో రాత్రియయ్యెను. దుర్జయసింహుని వన్నియునవగుణములే. విద్యాభ్యాసమైనిమ్మట నాతడు రాత్రుల్లు యథాసమదాతిరేకమున బిహారిమల్లు గృహమునకరుగుచు క్రొత్తగవచ్చుయువతుల పొందుగూడుచుండెడివాడు. మా మూ లు య ల వా టు ప్రి కా ర ము దుర్జయసింహుడు బిహారిమల్లుయింటికేతెంచి "అయ్యా! నూతనసుం

దరీమణులెవ్వరును రాలేదా?" యని ప్రశ్నించెను. అందులకు బిహారిమల్లునవ్వుచు "పాదుషావారత్యంత అదృష్టవంతులు ' ఈపర్యాయము ప్యారీయే తమకొరకరుగుదెంచినది. మామూలుస్త్రీలవంటిదికాదు, ఇంక రెండుమూడుదినములు తాళవలయును. వెలయెక్కువ. దినమున నైదువందలనీయగల శ్రీమారులకే యాలేమ దక్కును," అనిన విని "ఏమీ! ఆలేమ యంతచక్కనిదా? దినమున నైదువందలా? రంభోర్వశుల నందమునతలదన్నినదా?" యనిన బిహారిమల్లుడు "రాకుమారా! ఆపూర్ణచంద్రాననయందము సురగరుడోరగ కిన్నరాంగనలయందుగూడనుండదు. ఇక మనుష్యాంగనలమాటయేమి. నవ్వెనా చంద్రికలువిరజల్లినట్లుండును. పల్కెనా యాణిముత్యములు రాలినట్లుండును. అంతఃపురములయందునసహితమిట్టి యంబుజాక్షియుండబోదు. ఆమె మేనంబులవీడిన మెఱుగని చెప్పనోపును. పెనిమిటి పుణ్యజనపీడనముగాంచనోపకయుఃపారావారమును విడిచివచ్చినలక్ష్మియనదగును" అన విని దుర్జయసింహుడు "ఓయీ! బిహారిమల్లుడా! నేడు నీవు కవివైపోవుచుంటివేమి? ఇట్టులతిశయోక్తుల బల్కెదవేల. ఇతరులకంటెనామె కొంతచక్కనిదైనగావచ్చుగాక అంతమాత్రమున నిట్టువలె పొగడనేల?" యనిన బిహారిమల్లుడు "యువరాజా! నేనుపొగడినది స్వభావోక్తియో యతిశయోక్తియో కనులారగాంచు" మని యతని దోడ్కొనిచని యొక రంధ్రముగుండ తనదురవస్థకై కంటికిమింటికి నేకధారగనేడ్చుదాని, తన్నాపదనుండి దాటింపుమని పరమేశ్వరు పల్మరు మ్రొక్కుదాని—గాలితాకునదూలుపడినవనజంబుభీతిశోకభారంబున తలగడపై వ్రాలినట్టిదాని యశశ్వతీకుమారి జూపించెను. అప్పుడు దుర్జయసింహుడోరా! వెనుకబోయినతీగె కాళ్ళకుదగుల్గొన్నది. ఎంతయదృష్టవంతుడను. ఏనాతీలలామకై యింతవిరాళిచెందుచుంటినో— ఏశతపత్రేక్షణఁగాంచుటకై నానాదైవముల నారాధించితినో— ఏయోలనాగనాకలలయందు

సైకతమునన్ను గారించుచున్నదియో— ఆరాజీవముఖి— ఆశశిబింబ వదన— ఆ సైకతనితంబ— ఆయశశ్వతీభామ నేఁడునావశమగుట నా యదృష్టముగాక మరేమున్నది. దీనితో ఆదుష్టుడగు యశవంతసింహు నకు శృంగభంగమగును" అనిముదితలంచి బిహారీమల్లున కపుడేయైదు వందలరూపాయలకు చెక్కువ్రాసియిచ్చి రెండుదినములాగుమని హె చ్చరించు బిహారిమల్లుమాటలనులక్ష్యపెట్టక యాతలోదరింగూడ తమ కంబు పెంపున నాయిందదీవరాక్షి యుండు గదిసొచ్చెను. పరధ్యానము గనుండిన యాచారువికసితపద్మపత్రేక్షణ చటాలునతలుపుచప్పుడువిని లోనికరుగుదెంచిన యాయువరాజుదుర్జయసింహుని విలోకించియిట్లనని యెను "సోదరా! ఇట్టివిపత్సమయంబున నాదరికరుదెంచినందులకు వందనములు. నన్నీవిపదంబుధినుండి రక్షింపవేడెదను" అనివచించు యాలోలేక్షణయందమును తనకనులతోజుఱ్ఱుచు కొంతవడికి తెప్పిరిలి యతడాగంధగజేంద్రగామిని కిట్లులనియెను. "జలజాతపత్రేక్షణా! నీల ాలీలబెదరెదవు. ఇంకుపరులెవ్వరున్నారు. సాటిరాకుమారుడనునేను మాత్రమెగదా యిందున్నవాడను. చంద్రాస్యా! కులవయోరూపాభి జాత్యంబుల మనమిర్వురముసములము. నిన్నిదివరకనేకసభలయందు గాం చినపుడే నామనసుతదాయత్తంబైనది. నీవునన్ను జేపట్టి నామణిపుర మునకురాణివై నన్నానందాబ్ధిదేలియాడింప బ్రార్థించుచున్నవాడను. మణిపురమునకుమణివై మాయింటిస్త్రీలకు నాయకమణివై నన్నుకృ తార్థునిజేయగోరెద," యనిపల్కు రాకుమారునకా రాకుమారిమృదుమధుర భాషణంబుల నిట్లులనియె "అయ్యా! తమరిందులకా యిటకరుదెంచి తిరి. పొరపడితిని— తమరు పెద్దమనుష్యులనుకొని— యున్నత విద్యా వంతులనుకొని— అనాథ స్త్రీసంరక్షకులనుకొని— అభయహస్తమిత్తు రనుకొని మిమ్ము యాచించుట నాదెతప్పు. ఈస్త్రీజనమానాపహరణ కాలమునందు మీదర్శనమగుటయే మీనైతికబలమునకు నిదర్శనము.

తోస్తే మిమ్ములయాచించితి నాకాచమర్యాద బుగ్గిసేసుకొంటిని పాపవర్త నా! తెలిసె తెలిసె. ఇదియంతయు నీపన్నినపన్నాగమేమో యని యి ప్పుడు నేను తలంచుచున్నాను. విద్యాధికుడై సంస్కరణాభిలాషియై, జీవదయాపరుడై, మంచివక్తయై, తానుద్భవించిన దేశమునకు జననీజన కులకు కీర్తిదెచ్చు కరుణాసాంద్రుడు— వీరరసావతారమూర్తి— సుగు ణాలవాలము— యశవంతసింహరాకుమారుడే నామనోహరుడు. నీవంటి తుచ్ఛుని— వేశ్యాంగనాలోలుని నేను కలనైన తలయెత్తి చూడను సుమా? నీవాతని కాలిగోటికి సరిబోలవు. అట్టినిన్ను కూడుదునా? యని యెను. ఈపల్కు లాలించిన దుర్జయసింహుడు పెదవులదుర కనుబొమ లుసంకుచితముగా భ్రూమధ్యముముడులుపడ తోకతొక్కిన పన్న గంబుచాడ్పున మండిపడుచు నారాజీవలోచనకిట్లనియెను, "మరాళ గామినీ! సామవాక్యంబుల చక్కంబడుదువని యెంచితిని. కాని నీత లబిరుసుతనము నీకడ్డమువచ్చినది.

ఇప్పుడు బలిమిమైబట్టిన నీకుదిక్కెవ్వడు? ఇదియంతయు నా గాంగనానిలయంబు లున్నవీధి. ఇందెవ్వడును సాయంబునకు రాడు. నా మాటలువిని నన్ను పరిణయమాడుము. అట్లు గాంధర్వవిధి [illegible] గూడ వేని రాక్షసవిధి నిన్ను తప్పక గలిసితీరెదను: నే నెవ్వండనుకొం టివో. తలచినంతయు జేసితీరువాడనుసుమా! నాపేరుదుర్జయసింహుడు. జాగ్రత్త" యనిననాహరిణేక్షణయిట్లనియెను "తులువా! సాటిరాకు మారుడవై రాకుమారితమానంబు గాపాడుటకుబదులు నీవే మానాపహ రణంబునకు బూనుకొనుచున్నవాడవా? కానిమ్ము. నీకుచేటుకాలము మూడినది. భూమిపై నూకలకునీకును ఋణముతీరినది గాబోలును. లే కున్న నిప్పునొడిగట్టుకొను బుద్ధినీకేల జన్మించును? నేనెవ్వరినో యెఱుం గుదువా? అత్యంత పరాక్రమవంతుడగు జానగరసంస్థానాధీశుని తన యనని మరువకుము. చనిపోయిన నాశవమును ముట్టుకొనగలవుగాని

యంతవరకు నామానమునపహరింపలేవు. పిమ్మట నన్నేమనినను లాభ
ములేదు. నిన్నుతో చెలాటలాడనలదు. పైన భగవంతుడనాథసంర
క్షకుడై యున్నవాడని మాత్రము యెఱుంగుము. ఇంతకన్న నే జెప్పవ
లసినది లేదు అని క్రోధమూర్తియై హుంకరించుచు తనదెస తీవ్రకో
పానలముతో జూచుచు హుంకరించుచు సత్యభామనవె నున్న యాసమద
చంచరీకవేణి సోయగంబు తనమోహంబును రెట్టింప నాబాలికాధము
డు తన కార్యము పాపమని యెంచక నయ్యబలారత్నముపై గవిసెను.
ఆవనజలోచ బల్లపైనుండిన యొకకాచపాత్రమును గైకొని గుఱిచూ
చి హరిణంబుపైకుఱుకు వ్యాఘ్రంబు చందంబున తనపైకి లంఘింప సిద్ధం
బుగనున్న యాదుష్టుని మస్తకంబుపై వయిచెను. దానితో నాకాచ
పాత్రము శతధా భిన్నమైనది. దెబ్బతగిలినను లక్ష్యపెట్టక దుర్జయ
సింహుడానారీమణిపయి బడి తనబాహుబలమున నామెను సందిటనొడి
యబట్టి తల్పంబును జేర్చి దురుద్యోగంబు సేయ నుంకించుచున్న తఱిగున
సముతో తలుపుబ్రద్దలుగొట్టుచున్న సవ్వడియు పెక్కురు మనుష్యు
ల సందడియు విన వచ్చి దుర్జయసింహుడు కిటికీగుండ క్రిందికిదుమికి
పలాయనసూత్రమును బఠించెను. సమయమునకు తన్నురక్షింపనరుగు
దెంచిన వారెవ్వరాయని పరికింప యశవంతసింహుడు రక్షకభటులతోన
రుదెంచి తలుపుమూసి యుండినందున నిందేయుండునని యూహించి దా
నిని భేదించి యశశ్వతీభాయిని సమయమునకు రక్షించెను.

నెచ్చలీ! నీయుత్తరమందిన వెంటనే రక్షకభటాలయమున కరిగి
వారిసాయము గైకొని స్వయధశకటమున నరుదెంచి నిన్న సమయ
మునకు రక్షించితిని. నీవెంత భీతిల్లియుంటివో! నిన్నగానక మేమం
దఱము పడినమనోవేదన వర్ణనాతీతము. సఖీరత్నమా! నీకష్టములు
గట్టెక్కినవి. నిన్నిట్టికష్టములు పాలుచేసిన తులువ యవస్థలకజాతురు
గాక యని సాంత్వనవాక్యముల నావనజపత్త్రియన సీదదీర్చి యామె

ను తన మోటారుశకటమున గూర్చుండబెట్టుకొని యామె మందిరమునకు
గొనిపోయెను. రాజకుమారియు తనవాగ్దత్తము చొప్పున రాజామణిని
తన సేవకురాలిగ గైకొని వెడలెను. పోలీసువారు బిహారిమల్లుని అరెస్టు
చేసి యతనిపైనను దుర్జయసింహునిపైనను కేసుపెట్టిరి. దుర్జయసిం
హుడు ధనికుడగుటచే చిన్నయుద్యోగస్థులకు లంచములబెట్టియు పెద్ద
యుద్యోగస్థులకు కానుకలర్పించియు, కూటసాక్ష్యములచే తానప్పుడు
కలకత్తానగరముననే లేనట్లు ఋజువుపరచియు శిక్షనుండి బహువ్రియ
ప్రయాసలతో తప్పించుకొని బ్రతికిబయటపడెను. బిహారిమల్లునకు
మాత్ర మయిదుసంవత్సరములు కఠినవరకమును ప్రెసిడెన్సీ మేజస్ట్రే
టు విధించెను. కలకత్తానగరముననింతటివిపత్తునకుతనయలోనైనవృత్తాం
తమువిని జాంనగరుసంస్థానాధిపతి యామెను వెంటనే నిజగృహమునకు
రావలసినదని కబురంపెను. అందువలన నామందయాన డెందముతన
ప్రియడగు యశవంతసింహుడున్నకలకత్తానగరమును వీడిపోనజాలకు
న్న తండ్రియాజ్ఞ నుల్లంఘింపజాలక యాశతపత్త్రేక్షణ జాంనగరునకు
తన పరివారముతో నెడలిపోయెను.

ఆరవ ప్రకరణము.

జర్మనీదేశమున ప్రష్యారాష్ట్రము గొప్పది. దీనికి ముఖ్యపట్టణ
ము బెర్లినునగరము. బెర్లినునగరము మనకథాకాలమునాటి కిందప్రపట్ట
ణమును అలకానగరమును అందంబున మించియుండెను. ఏబదేసి యంత
స్తుల యామేడల సొబగును పొగడ నలుమొగంబులుగల నలువకుగాదు
గదా వేలుమొగంబులుగల చిలువకైన దరంబుగాదు. ఆ బెర్లినునగర
ము జర్మనుచక్రవర్తియగు విలియం కైయిజరు సార్వభౌమునకు నివాస
స్థానము. అతనిరాజమందిరము విశాలమగు బయలునందు ఖండఖండాం
తరములుగల మనోజ్ఞమైన శిల్పులచే నఖండమైభవనముగ నిర్మింపబడిన
ది. అందుగల చిత్రకళానైపుణ్య మరసితీరవలసినదే. ప్రా[illegible]

న్వయు మహారాజమందిరమనే గానవగును. ఆరాజమందిరమునగ్గల యుద్యానవనమున వింతదోహదములచే సర్వకాలసర్వావస్థలయం దనేకవిధములైన పూవులును ఫలములును యుద్భవించుచు నేత్రానందదాయకమై వింతసౌరుల నీనుచుండును. రాజమందిరమున భూగృహమొకటి గలదు. అతిరహస్యములగు రాచకార్యముల నత్యంతాప్తులగు మిత్రులతో పరిజనులతో కెయిజరు యీభూగృహమున నాలోచించుచుండును. సార్వభౌమరక్షణార్థమై నమ్మకమగు పదివేలబంటు లెపుడతని మందిరము నప్రమత్తులై రక్షించుచుందురు. కెయిజరు ఛాలవిద్యాధికుడగుటచే నతనికడ నొకగొప్పగ్రంథాలయము గలదు, అతడు పెక్కుమారులు రత్నగర్భయగు హిందూదేశచరిత్రమును తత్పరిపాలకులగు మహారాజుల యనంతైశ్వర్యములను పఠించి దానినెట్లైన జయింపవలయు నను కోరికతో నుండెను.

ఒకనాడు కెయిజరుసార్వభౌముడు తనభూగృహమున నటునిటు పచారుచేయుచు విసుగుదలతో నిటులనుకొనుచుండెను. "ఏమి! జర్మను సార్వభౌముని యాజ్ఞ లింత చులకనగనున్నవియా? జర్మనీయుద్ధనావాంగమంత్రియగు అడ్మిరలు వానుటిర్పిట్ నేను నియమించినకార్యమును నెరవేర్చుకొని యింకనురాడేలా? ప్రభుకార్యముల నింత యలసటయున్న నెటూ?" అని రోజుచు తిరుగుచుండ ద్వారికుడరుదెంచి "సార్వభౌమా! అల్లదే వాన్ టిర్పిట్ అడ్మిరలు తమదర్శనమునకై యరుదెంచి యున్నవాడు. ముదలయ్యోషినేని వారినిందుప్రవేశపెట్టద"నని యతనిచే ననుజ్ఞాతుడై వాన్టిర్పిట్ గారి నంతఃప్రవేశపెట్టెను. అప్పుడుజర్మను సార్వభౌము డతనిని గూర్చుండబెట్టి క్షేమసమాచారములడిగి "ఓ! నావాంగమంత్రిసత్తమా! యిప్పుడే నిన్ను తలంచుచుంటిమి. నీకు నూరేండ్లాయుష్యమున్నది. వెళ్ళినపని యేమయినదో సాకల్యంబుగ వివరింపు మన నాయమాత్యశేఖరుడు సార్వభౌమునకు ప్రణామంబులొనరించి

నకథ నిట్లువిన్నవింపదొడంగె "రణరాజా! మార్తాండతేజా! నాడుమీకడసెలవుగయికొని నేను హిందూదేశమున కరిగితిని. మనముపుస్తకముల జదివినదంతయు హిందూదేశముపట్ల నిజంబే. అయ్యది రత్నగర్భయనుటకెట్టిసందియమునులేదు. అంతియగాక నందింకను తెలివిమెత్తవలసిన ఖనిజపుగను లెన్నియో నంతర్భూతములయి యున్నవి. మన ఖనిజశాస్త్రజ్ఞులు తయారొనరించిన పటంబులివిగో గయికొనుడు. అచ్చటి ఘనతరుసంతానంబులు గూర్చి చూడవలసినదేకాని వర్ణింపసలవిగాదు. అచ్చటి చూతఫలము లమృతతుల్యములు గదా? అచ్చటి నారికేళకదళీఫలముల రుచియేమని యేలినవారితో మనవిచేయుదును. ఆదేశమున నొకమాసముండిన మనదేశము దరిద్రగొట్టుదేశమనిపించదా? వేయేల ఆజీవనదులతోయంబులే మన శర్కరకన్న తీపి. అక్కడగలిగిన యూటజలంబులే సమస్తవ్యాధినివారణములగు మందులు. ఇకప్రజలన్ననో గోత్రాలకన్న మెత్తనిసాధుహృదయులు. వారెల్లరు స్వరాజ్యమును వాంఛించుచున్నారలు. మనకిది మంచియదను. నేనువెళ్ళినచోటులనెల్ల బాగుగ పరికించి చిత్రపటములను ఛాయాపటములను దెచ్చియున్నాను అల్లదె చెన్నపట్టణపటమును గాంచుడు. సముద్రముమీదనుండి ఎదుర్కొనుటకీప్రదేశమంతయు ననువుగనున్నయది. ఇచ్చటనున్న పటాలములతిస్వల్పము. శత్రువులడీకొనుటకీస్థలమేతగినది. ఇంకనేనరిగినవిషయమయి తమకువిన్నవించెదను. సర్వలక్షణలక్షితుడై వేదవేదాంగవిదుడై ఆంగ్లసంస్కృతభాషాకోవిదుడగు మనుజుని తీసికొనిరమ్మనిగదా యేలినవారియాజ్ఞ. అట్టివారుసామాన్యముగదొరకునా? ఎంతకష్టపడితి ననుకొంటిరి? ఎన్నియూళ్లమతబోధకునివేషమునగ్రుమ్మరితి ననుకొంటిరి బైబిలువాక్యముల విదజల్లి క్రైస్తవులకనులవెంట బాష్పంబుల జెప్పించెడవాడను. అట్లు ప్రచ్ఛన్నవేషంబున నానాయూళ్లగ్రుమ్మరుచు తుదకు కలకత్తానగరమును జేరితిని. అందలి పురమందిరమున నొకపెద్దస

భ జరిగినది. అని యుపన్యసించితిని. క్రైస్తవసిద్ధాంతముల ఖండించుచు తమసిద్ధాంతములే సర్వతోముఖముగ నుత్కృష్టములయినవని సహేతుకముగ నొప్పించుచు యతీంద్రనాథభట్టాచార్య యనునొకవిప్రపుంగవుడు వేదములందలి శ్లోకముల సహేతుకముగ నాంగ్లమున తర్జుమా చేసి సభ్యులనెల్లర తనయుపన్యాసముచే ముగ్ధులగావించెను. ఇన్నినాళ్ళకు మనయత్నము ఫలించినదిగదా యని నేనెంతయు ముదమంది సభానంతర మామహానుభావునికడజేరి "ఆర్యోత్తమా! వందనములు. తమరేమిపఠించితిరి. తమయుపన్యాసమంతయు మనోహరమయి పెక్కునూతనవిషయములతో నిండి మనసున కాహ్లాదము గలిగించినది. వేదపారంగతులగు తమకాంగ్లపాండిత్యము వన్నెబెట్టినది. ఆహా ఏమి నాసుకృతము" అని పొగడిన యాభూదేవోత్తముడు వచ్చి "సోదరా నేను వేదములను స్మృతిపురాణేతిహాసముల నెల్ల సాంగముగ జదివితిని ఆంగ్లభాషయందు బి. ఏ. పట్టమును బొందియున్నాడను. గ్రంధరచనయే నావృత్తి" యనిన విని యితడే మనకు పనికివచ్చు వ్యక్తియని మనగూఢచారులచే నితనియిల్లు కనుగొంటిని. అటుపిమ్మట మనగూఢచారులలో ముఖ్యుడయిన వాకామోకియను నతనిని ఎట్టులయిన యతీంద్రనాథ భట్టాచార్యుల గృహంబున కెదురుగనున్న యిల్లద్దెకు బుచ్చుకొని యతనితో మిత్రత్వము సంపాదించి యతని బిడ్డల మిక్కిలిగ నాదరించుచు వారికి బిస్కత్తు డబ్బీల నుచితముగ నొసంగుచు కిస్మసుపండగ దినములయందు పెద్దయందమయిన సెల్యూలాయిడు బొమ్మల తమదేశాచారమని వారికొసంగి బహుమతియొసంగుచు, మనోహరమయిన చిత్రములుగల కేలండరుల నాయతీంద్రనాథభట్టాచార్యులకు బహుమతిగ నిచ్చుచు నింతటిమంచివాడు ప్రపంచమున గలడా యని యనిపించుకొనియెను. ఒకనాడెట్టులో మంచికబురులజెప్పి వాకామోకి యతీంద్రనాథభట్టాచార్యులను మన స్టీమరువిూదికి

గొనివచ్చి స్టీమరునంతయు జూపించుచు పక్షిపంజరములోనికి తెచ్చినదని నాచెవిలో యూదినాడు. వెంటనే మన జర్మనుసయినికు లాతనిపయిబడి యతనిని బందీకృతుని గావించినారలు. మన స్టీమరు సత్వరముగ లంగరువెత్తి ప్రయాణమొనర్చి యాదినముననె మాతీరముచేరినది. నేనింకను యింటికేగకనే దేవరవారికీశుభోదంతమునెఱింగింతమని యరుదెంచితిని. సెలవయ్యెడినేని భార్యాపుత్రులజూడ మనమునేతెహించుచున్నది. పోయివచ్చెద" నని యనుచున్న యమాత్యపుంగవుని అద్దయు గొనియాడి కరస్పర్శగావించి మణులహారమొండు బహుమతిగ నొసంగి "ఆర్యా! మీవంటివారలేగదా మనరాజ్యమునకు వనాలకారకులు. మీ గొనర్చినపని యెంతయు సంస్తవనీయము," అని యుగ్గడించియంపివైచి యొకభటునిబిలచి యిట్టులపల్కెను. "నీవుసత్వరమేగి జనరలు సర్. హెచ్. ఎల్. స్మిత్ దొరయనుతో నేను మాలూధియానాస్టీమరునందు గొనిరాబడిన హైందవవిద్యాధికుని యతీంద్రభట్టాచార్యులవారిని హర్మ్యమిల్లను భవనమున విడియించి పారిపోకుండ సైనికులగాపుంచి యాతడేది కోరిన దానిని సమకూర్పవలయునని కట్టడియొనర్పుము. అతడు గనుక తప్పించుకొనిపోయినయెడల తవశిరస్సూడదీయించి కోటగుమ్మమునకు కట్టింతునని చెప్పుము. భటుడేమరియున్నయెడ మరణమే శిక్షయని గూడచెప్పుము. మనపండ్లశాఖాధికారితో రుచ్యములగుఫలముల యతీంద్రనాథ భట్టాచార్యులవారికి దినమునువేళతప్పకయందీయ వలయునని చెప్పుము. మనస్టేటుమోటారుకారు నందాయన నధివసింపజేసి మనపురమున గలవింతల నెల్ల ప్రతిదినమును జూపింపుమని చెప్పుము. పారిపోకుండ నప్రమత్తులై కావలియుండవలయునని ముఖ్యముగ చెప్పుము. పొమ్ము" అనిపంపించితనకార్యము లొక్కటొక్కటె సఫలీకృతము లగుచున్నందుల కెంతయుమురియుచు భోజనపువేళయైనందున భాగ్యభగహాముడు వీడి తనభార్యాబిడ్డలకడ కరిగెను.

ఏడవ ప్రకరణము.

అయ్యారే! ఇదికలయా? నిక్కువమా? నేనునిద్రించుచున్నానా? మేల్కొనియున్నానా? ఇదిసినిమా సంగర్శనముగాదుగదా? ఇనేనుచిత్రిము. నేనకుతెల్లరు నహుగులనుమన్ననులొగ్గుచు నేజెప్పినదెల్ల చేయుచున్నారేలు? మహారాజునుంబలె యీదాసదాసీజనములేమి, ఈ దివ్యసౌధములేమి, ఈఅత్తలుషుపనులు చేయబడినహంసతూలికా తల్పములేమి. నేనువీనినెన్నడు కనివినియైననుండలేదే. అబ్బో! ఈచిత్తరువులెంతయందముగ నున్నయవి. ఈయుద్యానవనసౌరభములుమదికిహాయిగొలుపుచున్నవి. ఇదిఇంద్రలోకముకాదుగదా? ఇంద్రలోకమైన నైరావతిమేది. కల్పకమేది. జయంతకుమారుడేడ? శచిగాన్పింపదేమి. ఇంద్రుడులేడేల? అందువలననిదియింద్రలోకముగాదు. ఈతెల్లదొరల సమూహమెక్కడిది? ఇదియంతయు నాకువిభ్రమమును బుట్టించుచున్నది. శాంతముగనాలోచించి జ్ఞప్తికిదెచ్చుకొనెద. స్టీమరునుచూడవలచి బిస్కటుదొరతో నేనెక్కితినిగదా? అప్పుడెవ్వరో కొందరు నావికులు నాపైబడి కట్టివైచిరి. బిస్కటుదొరయేమైనాడు? అతడు కూడ నీకుటిలోనివాడేనా? దమ్మిడీవిలువగల నగలైనలేవి నన్ను బట్టుకొనుటవలన నెవరికిప్రయోజనము? తలంచినకొలది యీసమస్యదుర్ఘటమగుచున్నదేమి? విడదీసినకొలది చిక్కుమరింతఎక్కువగుచున్నదేల? ఇంతకునియ్యది విదేశము. మేకపోతునుపెంచినట్లుపెంచినన్నుదేనికైనబలియీరుగదా? నాపెండ్లాముబిడ్డలునన్నుగానకయెంతయల్లారుచున్నారో. దొరలకు బలియిచ్చుట యలవాటులేదందురు. అందువలన నాకింతలో ప్రాణభయములేదు. రంగుదానిఅంతట నదియేతేలగలదు.

ఇంటికంతె గుడిపదిలమనునట్లు భార్యాబిడ్డలపోరులేక బజారునుండితేవలసిన సరుకులు లేక నాయాజ్ఞనెదలదాల్చు యీదాసీదాసజనముతో నిదియేసుఖముగానున్నది. పొద్దుపోవునపుడు నృత్యకాంతల వినోదములతో పొద్దుపుచ్చుచున్నానుగదా? ఇక్కడఫ్యాక్టరీలనెల్లగాంచితిని. దేశమెల్లయైశ్వర్యముతోనిండియున్నది. మనదేశమున నట్టిఫ్యాక్టరీలులేకపోవుటచేతనేగదా దుర్భిక్షమహామ్మారులకాటపట్టగుచున్నది.

అంతియగాక "నీదేశపుస్త్రీలస్వాతంత్ర్యవిద్యమున్నగు పెక్కువిషయములు నాకుమహానందదాయకములుగ నున్నయవి" యని తనలో దానుతెలపోయుచు నొకనాటియుదయమున యతీంద్రనాథభట్టాచార్యులవారు అటునిటుపచారులొనర్చుచుండిరి.

ఇంతలోనొకవారికుడరుదెంచి "దేవా! తమదర్శనార్థము జర్మన్యదేశచక్రవర్తి విలియముకెయిజరుసార్వభౌమునింహామరుదెంచుచున్నది" యనివిన్నవించెను. తోడనవిలియము కెయిజరరుదెంచి యీపుడమిసురునిపాదంబులకు నమస్కరించి నంతన యీభూమిదేవుడాతసినాశీర్వదించి కూర్చుండుమనియెను. అప్పుడు కెయిజరుతక్కుంగలవారినెల్ల నవతలకుబొమ్మని యీభూసురునితో నిట్లులనియెను "క్షమ్మదేవాగ్రణీ! మీయట్టిపండితవర్యునితో బనియుండి మిమ్ము రప్పించుపట్లమేమొనర్పనయపజ్ఞనైసైరించిమమ్ము మీబిడ్డలయట్లజూచుకొనగోరెద. ఇదిమొదలుతమకు నెలకుపదివేలరూపాయల వేతనముగలఆచార్యపదవి నొసంగుచున్నవారము. మాదేశమున దేవభాషయగు సంస్కృతమింక దాండవమాడవలయును. అందులకు తగినయొజ్జలను తమరుతయారొనర్పవలయును. తమకేనెలజీతమానెలయే యిచ్చివైతుము. దానినితమరుతమభార్యాబిడ్డలకు బంపుకొనవచ్చును. మిగతసంగతులనేవియు నితరులతుచెప్పరాదు. మాభారతరీసెర్చి శాఖవారు కొన్నియమూల్యములైనసంస్కృతపొత్తములనంపియున్నవారలు. తమరందులోని విప

సాంగముగ బఠించియందుగలవానినెల్ల మా[illegible]తెలుప బ్రార్థితులు" అనినవినియాపేదపాఠుడు తనయదృష్టమును బొగడుకొనియుండులకేవల్లె యనియెను. హిందూదేశమున నెంతకాలమున్నను ముప్పదియైదురూపాయల గుమాస్తాగిరిదొరకక యలమటించి పుస్తకములవ్రాసికొనియింటింటికి దిరిగి యమ్ముకొను హైన్యదశబోయి నెలకు పదివేలరూపాయల గడించుకొనుచు మహారాజుల యాదరణం బడయు నదృష్టము తనకు బట్టినందుల కెంతయు ముదమొందెను. అతను చెప్పుసంస్కృతపాఠములను జార్మణ్యులెంతయు పట్టుదలతో నేర్చుకొనుచుండిరి. మహారాజుతనకు జర్మనుభారతరీసెర్చిశాఖవారు పంపినపుస్తకములనెల్లయతీంద్రనాథభట్టాచార్యుల యింటికిబంపివానిని శోధించితనకావిషయముల దెలియబరచ వలసినదని యాజ్ఞాపించెను. యతీంద్రనాథ భట్టాచార్యులాసంస్కృత పొత్తములుజదివి మనయార్యులమేధాశక్తికబ్బురపడి "అయ్యారే! మనపూర్వీకులెంతటినాగరికులు అప్పటియావిజ్ఞానమెందు మరుగుపడిపోయినది, అదిజార్మణ్యులకెట్లులభించినది. మనమెంతదురదృష్టవంతులము," అనియెను.

అంతియగాక నతడిట్లుతలపోయజొచ్చెను. "ఈపొత్తమునమన పూర్వులెట్లువిమానముల నిర్మించుచుండిరో నదియంతయుతేటతెల్లముగ వివరింపబడియున్నది. ఇందు పుష్పకసౌంభకవిమానముల అసదృశనిర్మాణములగురించి విరివిగ మయశిల్పిచేత వ్రాయబడియున్నది. అంతియగాక నంతకన్న చిన్నవిమానముల సంగతిగూడవ్రాయబడియున్నది. వీనినితొల్లి దేవతలు ఖేచరులునుపయోగించుచుండిరిగాబోలును. ఈమహారాజు నన్నిటకు రప్పించుట వీనిని నేర్చుకొనుటకేగాబోలును. ఇందలిరహస్యములనెల్ల తేటతెల్లముగ దెల్పితినా వీడజేయుడైపోయిరావణాసురాదులవలె ముల్లోకములగారియ పెట్టునేమో! ఎవరెఱుంగుదురు. వీడీసంగతుల నెల్లనెఱింగి యుద్ధమునకు దిగెనాయింక ప్రపంచమాగము.

అందువలన పుష్పకసౌంభకవిమానముల నిర్మాణమీశాస్త్రజ్ఞులకు గోచింపరాదు. వానినిర్మాణవిధానముకంఠస్థమొనర్చుకొనిన మొదలముందు నాజన్మభూమికెక్కుడుసేవజేసిన వాడనయ్యెదను. వీనికిప్రస్తుతము చిన్న విమానములజేయు విధానమును మాత్రముతెలిపెదను. అంతియగాక యీవిమానములంతరిక్షమున తుపాకిదెబ్బలకందకుండ నెంతపైకి బోదలచుకొన్న నంతపైకి పోగలయంత్రమొకటియున్నది. దీనినికూడవీరికి దెల్పరాదు. అట్లైనను వీరజేయులయ్యెదరు." అనిచింతించి పుష్పకసౌంభక విమాననిర్మాణముల కంఠస్థమొనర్చుకొని మేఘములపయికి నెంతదూరముపోవలయునన్న నంతదూరముపోగల యోగమును గ్రహించి యాకాగితముల భస్మీభూతమొనరించెను. కొంతకాలమరిగినపిమ్మటవిలియముకైజరు సైన్యశాస్త్రవేత్తయగు కొంటుజెప్లినతో భూసురసందర్శనార్థమై యరుదెంచి యాగ్రంథంబులగల విశేషంబుల దెల్పబ్రార్థింప నాపుడమిఱేడతి [illegible]నియె. "సార్వభౌమా! ఆగ్రంథములు విజ్ఞాననిలయంబులు. అందు యుద్ధమునకు కావలసిన నూతనసహాయ్యములు ఎన్నియో యున్నవి. అందు 1 పెట్రోలునుగురించియు 2 విద్యుద్యంత్రములగురించియు 3 [illegible]గురించియు 4 విషజలవిషవాయుప్రయోగముల గురించియు 5 ఆకాశయానములగురించియు విపులముగ వ్రాయబడియున్నవి," అనవిని జర్మనుసార్వభౌముడేమేమి! మీశాస్త్రములయందు వీనిని గురించియున్నదా? అట్లైనభారతీయులిదివరలో మిక్కిలి నాగరికతలాగ్రగణ్యులని తలంపవలసియున్నది. పదునారవశతాబ్దమునుండియు యాకసమునకెగురుటనుకనిపెట్టుటకై మాపాశ్చాత్యదేశములు బ్రహ్మాండప్రయత్నమొనరింపుచున్నయవి. 1567 న సంవత్సరమున ఇటలీయాదేశస్థుడొకడువివిధముగుపక్షులఱెక్కలనుజేర్చి తన బాహువులకు గట్టుకొని యొక కొండకొనపైనుండి పైకెగురుటకు యత్నించెను. కాని యతడు భూమి

పైబడి కాలువిఱుగగొట్టుకొనెను. ప్రథమమున మాపాశ్చాత్యులలో నాకాశయానమునకు త్రోవజూచినవాడు జెసవీటుఫాదిరియైన "లానా" యని చెప్పవచ్చును. ఈయన 1670 వ సంవత్సరమున వ్రాసినగ్రంథ మందు ఆకాశమున కనుకూలించు కొన్నియూహలను వ్యక్తీకరించి యుండెను. అంగుళములో 235 వ వంతు మందముగల రాగిరేకుతో 25 అడుగుల వ్యాసపుకొలతగల గుండ్రనినాలుగు గోళములనిర్మించి యందలివాయువును దీసివేసి మూతులనుబిగియించి యానాలుగుగోళ ముల నొక చిన్నపడవకంటగట్టినచో, నది యాకాశమున తేలగలదని "లానా" తన పొత్తమునందువ్రాసెను. ఇంక మాపాశ్చాత్యుల యా కాశయానముల యొక్క ప్రథమప్రయత్నమును వివరించెదను. ఫ్రా న్సుదేశములో "లయన్సు" నగరముదగ్గిర "ఆనోన్నే" యను పల్లెగల దు. అందు మాంటుగాల్ఫియిరు అను ధనాఢ్యుడు గలండు. అతనికి జోసెఫ్, స్టీఫెన్ అను నిరువురు సుతులుగలరు. ఈయన్నదమ్ములాకసా డాకసమున తేలియాడుమేఘపంక్తులగాంచి తేలికయగు వాయువుచే నింపబడిన తిత్తుల సహితమట్టులనే యాకసమున తేలగలవని యూహించి కొన్ని పరిశోధనల గావించిరి.

గాలికన్న పొగ తేలికయగుపదార్థమని కాగితపుగుమ్మటములలో పొగనునింపి వానినిపైకెగురవైచిరి. అవి పైకెగురక నేలమీదనే పొరలాడుచుండెను. ఈశోధనలగాంచుచున్న యొకవృద్ధాంగన గుమ్మట మున నొక చిన్నబుట్టను కట్టినపైకెగురునని యుపాయము చెప్పెను. మాంటుగాల్ఫియిరు సోదరులు 1783 సంవత్సరము జూను నెల 5 తేదీ నగడ్డికట్టలను తగులబెట్టి దానివలనవచ్చు పొగతో 105 అడుగుల చుట్టుకొలతగల గుమ్మటమునిండనింపి దాని నాకసమున విడిచిరి. అంత నాగుమ్మటము రివ్వున నాకసమునకెగసి పదినిముసములలో మైలున్నర దవ్వున నేలబడెను. ఇంతస్వల్పకాలములో గుమ్మటము నేలగూలుటకు

గుమ్మటములోనియున్నవాయువుచల్లబడుటయేయని గ్రహించిరి. మాంటు గాల్ఫియిరు సోదరులుచేయుచున్నపరిశోధనలగాంచిన ప్యారీసునగర వాసిచార్లెసు రాబర్టుఅను ప్రకృతిశాస్త్రవిశారదుడు గుమ్మటమును మరి కొన్నిమార్పులతో తయారొనరించెను. అందున్నవాయువునకు మాఱుగా యినుపరాతిపొడిపై గంధకద్రావకమునుబోసి దీనివలనజనించెడి యుద జనివాయువును తిత్తిలోనింపిరి. కాగితపుగుమ్మటమునకు మాఱుగా రబ్బ రుపూత పూయబడిన పట్టుగుడ్డనుపయోగించిరి. ఈగుమ్మటము నొక మయిదానమునకుగొనిపోయి యాకసమునవిడిచిరి. అంతనాగుమ్మట మమితవేగముతో మూడువేలయడుగుల యెత్తునకెగసెను. అది నలుబ దియైదునిముషములాకసమునుండి విడిచినప్రదేశమునకు పదునైదు మైళ్లదూరమున నేలగూలెను. అక్కడికర్షకులది యేదో భూతమనిభయ పడి కఱ్ఱలతోగొట్టిభిన్న భిన్నములుగావించిరి. తరువాతకొన్నిశోధన లగావించి గుమ్మటము నేలమీద నెమ్మదిగాదిగుటకును, సూర్యరశ్మిచే గుమ్మటమునకు నపుడదిబద్దలుకాకుండ నందలియుదజనివాయువునతెలి కేగుటకు గుమ్మటముయుపరి భాగమున నొకకవాటము (వాల్వు) నేర్పా టొనరించిరి. ప్రథమమున గుమ్మటమునకడుగున వ్రేలాడగట్టబడిన తొట్టిలోనొకమేకను, కోడిని, బాతునుంచియాకసమునకు విడిచిరి. గు మ్మటముభూమికి దిగినప్పుడు, అందుంచబడినజంతువుల కేవిధమైన యు పాయమునుమార్పును లేకుండుటగాంచి భూచరములయిన జంతువులు సహితమాకసమున సంచారమొనర్ప వచ్చునను విషయమునిర్ధారణచే యబడెను.

1783 సంవత్సరమున [illegible] ను, మిసెస్ [illegible] ములు [illegible]

లుదాటుచుండగా గుమ్మటముకాలి బ్రద్దలై యాఖేచరుడు పడిసముద్రమునబడి యకాలమృత్యువాతబడియెను. 1785 సంవత్సరమున బ్లానుచెర్డు అను వైమానికుడు గుమ్మటములో నెక్కి యింగ్లీషుఛానెలును నిరపాయముగ దాటెను.

తొలుదొల్త గుమ్మటములను గనిపెట్టి యాకాశయానమునకు దారిచూపినది మాశతుగ్రిపులగు ఫ్రాన్సుదేశీయులే. అవి సంగ్రామ సమయములందత్యంతోపయుక్తములని గనిపెట్టినది గూడ ఫరాసువారలే. 1794 సంవత్సరమున వారికిని మాకును జరిగిన పోరాటమున యుద్ధములో గుమ్మటముల సాయమున మాగుట్టుమట్టులం గనుగొనుచు యుత్తరముల ప్రచారమును గూడ వారు గావించియుండిరి. మరియు గుమ్మటములలో తరిబీయతునొందిన పావురరాజములం గొంపోయి తిరిగివానిద్వారా లేఖలను బంపుచుండిరి. అప్పటి ఫరాసువారి విజయమునకివియ కారణములు.

గుమ్మటములలో నెక్కి యాకాశయానమొనరించుతరి ధూమశకటముల కూతలు కుక్కలయఱపులుమాత్రము కొద్దిగావినంబడునుగాని మనుష్యుల ధ్వనులు వినబడవు. మనుష్యులు చిన్నచీమలవలెను, రాజవీథులు సన్నని తెల్లగీతలవలెను, నగపడును. నేనుకూడనొకమారు విమానయాన మొనరించితినిసుమా?" యనిపల్కిన జర్మనుసార్వభౌమునకు హైందవబృహస్పతి యిట్లులనియె "దేవా! ఇందువివరింపబడినయాకాశయానములు సర్వోత్కృష్టమైనవి. మీరుపేర్కొన్నవి వీనికాలిగోటికిబోలవు. వీనినిచ్చవచ్చినట్లు దిక్కులకునడిపించవచ్చును. తపాలాలను గొంపోవుటకుపయోగించవచ్చును. ఇచ్చవచ్చినచోటదిగవచ్చును ఇందపాయమేమాత్రమును లేదు. మీ మోటారుకారులవలనే యిది యుకమునానందదాయకము" అనివిన్నవించిననాసార్వభౌముడు హర్షపులకితాంతరంగుడై "ఆచార్యా! మాకౌంటుజెప్లిను యావిషయముల యందునిపుణుడు అందువ్రాయబడినవిషయములనెల్ల నీతనికి తెల్పుము" అనియాజ్ఞచేసి తననిలయంబునకు జనియెను.

జప్లినుమహాశయుడు కుశాగ్రబుద్ధి. అంతియగాక భౌతికశాస్త్రవేత్త. ఈఆకాశయానములవిద్యయందు మొదటినుండి కుతూహలముగలవాడు. కావున భట్టాచార్యులు చెప్పినదంతయు నవగాహనమొనర్చుకొనుటలో నీతనికీడెవ్వరును లేరు. భట్టాచార్యులకిట్టిశిష్యుడు దొరకినందున యతనికష్టముగూడ చాలభాగము దేలికయయ్యెను. యతీంద్రనాథభట్టాచార్యులు క్రిందివిధముగజెప్పుచుండ మేధావంతుడగు జప్లిను శ్రద్ధగావినుచుండెను "కౌంటుజెప్లిను మహాశయా! మనయాకాశయానముల వార్నిసుపూసిన చీనాపట్టుగుడ్డతో నిర్మింపబడిన వాయుకోశముండవలయును. ప్రయాణికులుగూర్చుండుటకొకతొట్టినిర్మింపవలయును. ఈతొట్టికి వెనుకభాగమున నొకనిలువుచుక్కాని యుండవలయును. ఇందలియింజనులకు పెట్రోలియము అనుచమురునువాడవలయును. ఈపెట్రోలుఇంజనే మనము వాయుదేవుని స్వాధీనపరచుకొనుటకు ప్రబలమిత్రము. ఈపెట్రోలు మోటారుకారులను, మోటారుసైకిళ్లను, గాలియోడలను నడుపుటయందత్యంతసహకారి. ఆవిరియంత్రమునెటులడునపునో ఈయంత్రములోని పెట్రోలుగాలిగామాఱి ప్రాణవాయువుతో మిశ్రమయి యంత్రమును నడపును. ఈపెట్రోలు యంత్రము, మోటారుపొగబండియావిరి యంత్రమువలె పెద్దదికాదు. అంతకంటె పెక్కురెట్లుబరువు తక్కువ. అందువలననేనిది గాలివోడలకు ప్రాణతుల్యము. సమశక్తిగలిగియుండి యీవిశేషముల దనముగాగలిగియుండుటచేతనే క్రమక్రమముగా సాధారణమైన పనులన్నిటిని సాధ్యపఱచుటకు పెట్రోలుయంత్రము ప్రకారిగనుండగలదు. శక్తియెక్కువబరువుతక్కువ నగుటచేత నెంతటిబరువులను సునాయాసముగా నీయంత్రమతివేగముతో లాగగలిగియుండును. ఈకారణముచేత నిది యుద్ధరంగమున మిత్రమని చెప్పనగును. ఈయంత్రబలముచే శతఘ్నులనొకచోటినుండి యింకొకచోటికి గొంపోవవచ్చును.

ఆకాశయానమనునది యీపెట్రోలు యంత్రసహాయ్యములేని యెడల సాధ్యముగాదనియే చెప్పవచ్చును. ఏబదిగుఱ్ఱములశక్తిగల యీయంత్రమును నూరుపౌనుల బరువులో నిమిడింపవచ్చును. మాభాషలో తెల్పినమీకవియంతగ బోధపడజాలవుగావున నాంగ్లభాషలో మీకు బోధపరుతును. ఆకాశయానములు మూడువిధములయినవానిగా నిర్ణయింపవచ్చును. ఇవి నాన్‌రిజిడ్డు, సెమిరిజిడ్డు, రిజిడ్డు అని మూడువిధములు. నాన్‌రిజిడ్డు గాలియోడల నిర్మాణమున్గురించి తెలిపెదను. ఇవి ముఖ్యముగా తమకోశములోని వాయువుపై నాధారపడి యుండవలెను. కోశములోనివాయువు సంపూర్ణముగానుండిన, కోశముబిగువుగానుండి యాకాశమున నేవిధమగు నభ్యంతరములేకుండ సంచరింపగలవు. ఈవాయుకోశము పొగచుట్టయాకారమున నుండవలయును. అట్లుండుటచే గాలిని యీయాకాశయానము సులభముగా నెట్టుకొని పోగలుగును. నాన్‌రిజిడ్డు గాలియోడలకంటె సెమిరిజిడ్డు గాలియోడలు యవసరమగు స్థలములకుగొనిపోవుటకు త్వరలో ముడుచుటకు మిగుల ననుకూలముగనుండును. ఇంక రిజిడ్డుగాలియోడలగురించి తెల్పెదను. కౌంటుజెప్లినా! సావధానమనస్కుడవై యాలించుము. ఇవి యున్నతతరగతికి జెందినవి. పైనజెప్పినవి తుపానుగొట్టుటచేతను, వాయుకోశము మండిపోవుటచేతను ప్రమాదభూయిష్టములైనవి. ఇవి యన్ననో నట్లుకాదు. ఇవి తేలికలోహమగు [హాలమినియము] అల్యూమినియముచేత చేయబడవలయును. ఒకగంటకాలములో ముడిచితీసుకొని వెళ్లుటకనువగునట్లు నిర్మింపవలయును. ఇవి గంటకు నలుబదియేబది మైళ్ళదూరము పోగలిగియుండును. ఇందలివాయుకోశమున 17 [illegible] [illegible]

ముగలుగకుండ దానియుపరిభాగముక్కుటీగెలతో సంధింపబడిన యల్యూమినియపురేకులతో మూయబడియుండవలయును. సూర్యరశ్మికిని వర్షమునకును, మంచుకును కోశములోనివాయువు మార్పునొందకుండ కోశమును మైనపుగుడ్డతోడ గప్పవలయును. ఇయ్యది తలక్రిందుగాకుండుటకు చేపలకుండుతెక్కలవలె దీనికిరుప్రక్కలను పొడవగు పలకలను, నిర్మించుము. రెండునిలువుపలకలు క్రింద యడ్డపలకమీదనున్న యుత్తరకల లోనుంచబడి కిటికీతెక్కలవలెనాడుచుండుటకు వీలగునట్లు నిర్మింపుము. వింటివా మహాశయా? మనగ్రంధమునందలి యంశములు పూర్తియైనవి. ఇవి నిర్మించి నీచాతుర్యంబుజూపవేయుని యతనిపొగడి పంపివైచెను. యతీంద్రనాధభట్టాచార్యుని శిష్యులనతికాలముననే సంస్కృతమునందు చాల యభివృద్ధికరుదెంచిరి.

కౌంటుజెప్లినుమరునాడే లేకుకాన్‌స్టెన్సునొద్ద పెద్దపెద్ద రక్షకశాలలునిర్మించి గొప్పగొప్ప యింజనీర్లరావించి గాలివిమానముల నిర్మాణమునకు బూనుకొని యనతికాలముననే పెక్కింటిని నిర్మాణమొనర్చెను. అంతియగాక నతడు తనబుద్ధిచాతుర్యమున బలిష్ఠములయి యుద్ధమునకవసరమగు మందుగుండు సామానులు మూడుఫిరంగులను మోసికొని గంటకిరువదిమైళ్ళ ప్రయాణమొనర్చు గాలివిమానమును నిర్మించెను. యతీంద్రనాధభట్టాచార్యులసహితుడయి కైయిజరు గాలివిమానము లెగురుటనుజూచుటకై కాన్‌స్టెన్సుకడకరుదెంచెను. జెప్లినుమహాశయునిబుద్ధికి [illegible] గాంచి యతీంద్రనాధభట్టాచార్యుడు "నీను వైగావణుడుబాబు! పుష్పకసాంఘకవిమాన నిర్మాణములదెల్పిన నికవిన్నిపట్టపగ్గంబులుండునా?" యని తనలో నాశ్చర్యపడెను. గాలివిమానములెల్ల బాగుగనెగిరినవి. కైయిజరు సంతోషమనస్కుడై యతీంద్రనాధభట్టాచార్యులకు కానుకలొసంగెను. కౌంటుజెప్లినుకు గార్డరుఆఫ్ ది కోర్టు అను గొప్పబిరుదమును యొక [illegible] పత్రమును బహుమతి నొసంగెను. కైయిజ

యుత్సాహముతోఁ బొంగిపోవుచుండెను. ఫ్రెంచివారినెటులయిననోడింపవలయుననియే యతనియభిలాషము. కాని యాసంగతి నెవ్వరు నెఱుంగరు. అతఁడాతలంపెవ్వరికి బయలుపరుపలేదు. దినకృత్యములు యథావిధిగనే జరిగిపోవుచున్నవి.

ఎనిమిదవప్రకరణము.

మఱియొకనాఁడు కెయిజరు సార్వభౌముఁడు తన ముఖ్యసేనాధిపతియగు వాన్‌హిండెంబర్గును వెంటఁబెట్టుకొని యతీంద్రనాథభట్టాచార్యు మందిరమునకరుదెంచి యతనికి బ్రణమిల్లి "ఆచార్యా! మా కౌంటుజప్లిను ఆకాశయానముల జేయుపద్ధతి మీకడ పూర్తిగనభ్యసించినాఁడు. ఇదిగో! ఇతఁడు మాసర్వసైన్యాధిపతియగు వాన్‌హిండెంబర్గు. సుమారు 2800 సంవత్సరములక్రిందట గ్రీసుదేశమున జరిగినట్టి యొక యుద్ధమందు శత్రువులు కోటను ముట్టడించినపుడు వారును గంధకమును కోటగోడలప్రక్కను గాల్చి దానివలన వెలువడు పొగగాలులవలన లగ్గలకెగఁబ్రాకు శత్రువుల పారదోలినట్లు చరిత్రలవలన దెలియనయ్యెడిని. అట్టినాని విషయములు యోగగ్రంథములందున్నవని తమరిదివఱలో సెలవిచ్చియుంటిరి. వానిని నేర్చుకొనుటకై మా ప్రధానసేనాధిపతియే తమకు శిష్యునిగ వచ్చియున్నాఁడు. ఇతనికావిద్యగఱప వేఁడెద" నని తానతనికడ సెలవుగైకొని వెడలిపోయెను.

అప్పుడు యతీంద్రనాథభట్టాచార్యులా సర్వసేనాధిపతికిట్లనియె. "శూరాగ్రేసరా! 2200 సంవత్సరములక్రిందట చాణక్యుడను నామాంతరముగల కౌటిల్యుఁడు, నందరాజులనిర్మూలనజేసి చంద్రగుప్తు రాజ్యాభిషిక్తుని జేసెను. ఆచాణక్యుడర్థశాస్త్రమను గ్రంథమును రచియించెను. అందు శత్రువుల సాధించు విషయములనేకము పేర్కొన

బడియున్నవి. శత్రువులు నీరుద్రావు చెఱువుల విషముగల్పుట, శత్రువులశిబిరములదగ్గఱ కొన్నివస్తువులను సంపుటిచేసి కాల్చి దానివలన వెలువడు విషవాయువులచేత వారిని చంపుట విషజలము వారిమీఁద చల్లుట, ముఖ్యమయిన శత్రునాయకులను విషప్రయోగముచేత బరిమార్చుట, మొదలగు ననేకవిషయములు వ్రాయఁబడియున్నది. అదియే యోగగ్రంథము. కాని యిందలివిషయములు మనపై నన్యాయముగ నొరులు దండెత్తినపుడుగాని, ధర్మసంరక్షణార్థమొరులపై మనము దండెత్తినపుడుగాని యాచరింపఁజెల్లును. అట్లుగాక దిగ్విజయార్థమొనర్పఁబోవు సమరంబులనుపయోగించిన నదెపుడూరకుండదు. విషజలవిషవాయుప్రయోగంబులు మా పూర్వులు బాగుగ నెఱుంగుదురు. గోగ్రహణకాలమున అర్జును డీసమ్మోహనాస్త్రముచేతనే కౌరవులనెల్ల మూర్ఛాక్రాంతులనుగ జేసి వారితలపాగల నపహరించెను. సమ్మోహనాస్త్రమనగ విషవాయుపూరితమగు బాంబుగుండు. దానిని వదలిన వెంటనే ఎదిరిసేనయందెల్లరు మూర్ఛాగతులయ్యెదరు, అని ఆవిషవాయువుల వేనిసంపుటీకరణమున తయారొనర్చునదియు దానిని పెల్లులయందును, బాంబులయందు నెట్లు నిలువచేయవలయునో యావిషయముల నెల్ల తెలియఁబరచగా ముఖ్యసేనాధిపతి వానినెల్ల గ్రహించి మరుచటి దినముననే పేరొందిన క్రుప్‌యంత్రాగారమున వానిని తయారొనర్చి పరీక్షించి చాల సంతోషించెను. [జర్మనీదేశమునగల క్రుప్ కర్మాగారము ప్రపంచమునగలయన్ని కర్మాగారములకన్న పెద్దది. అచ్చటనే తుపాకులు, శతఘ్నులు మొదలగు నాయుధసామాగ్రియెల్ల తయారగును.

పిమ్మట మఱొకదినమున జర్మనుచక్రవర్తి కెయిజరు యతీంద్రనాథభట్టాచార్యులకడకు తనకారాగృహకేంద్రాధిపతియగు వా

మౌల్కితో డయరుడెంచి గురువర్యా! యుద్ధసమయములయందు ఖైదీలుగ గైకొన్నవారిని పెద్దజెయిళ్లయందుంచుట యసంభవముగదా? అదియును గాక నంతకన్నఖర్చుతక్కువ జాగ్రత యెక్కువయగు నుపాయమెందేని యుండినచో తమపుస్తకముల జూచి తెల్పెదరా?" యని యతీంద్రనాథభట్టాచార్యు లిట్టులనియెను. ఆర్యా! యీగ్రంథము విద్యుచ్ఛక్తిని దెల్పును. మబ్బులు వేసినవర్షముకురియు నపుడుపిడుగులు పడికొంతమందిజనులు ప్రతిసంవత్సరమును చనిపోవుటను తమరు చూచుచునేయుంటిరిగదా? ఈపిడుగువిద్యుచ్ఛక్తి మహిమయేగాని వేరేమియుగాదు. మిక్కిలిబలమయిన విద్యుచ్ఛణుకులను విద్యుద్యంత్రమునుండితీసినపుడు,అవిచిన్న మెఱుపులవలెనుండువనియుచాలప్రాణాపదకరమయియుండుననియు భౌతికశాస్త్రవేత్తయగుతమఇన్స్పెక్టరుజనరలు ఆఫ్ప్రిజన్సుగారికి తెలియనిసంగతికాదు. ఆలాగుననేబలమయిన విద్యుత్తుప్రవహించుచున్న తీగెలనుముట్టిడిచో మనశరీరముకంపించి గగుర్పాటొందవును. ఈవిద్యుత్ప్రవాహమేచాల బలమయినయెడల ఆ తీగెలను ముట్టినతక్షణమే మానవుడు మృతినొందును. ఖైదీలుగ గైకొనబడిన వారొక పెద్దయావరణ యందుంపబడి వారిచుట్టురాగితీగెలకంచెను వైచియందుబలమయిన విద్యుత్తునుబ్రవహింప జేసినయెడలలక్షమంది ఖైదీలనునిలువరించుటకొక్క జర్మను సైనికుడుచాలును. అనియింకనువిద్యుచ్ఛక్తి వలనగలుగు లాభములను అండలిసంహారోపసంహార మర్మములను విపులముగ తెలియజెప్పెను. ఇట్టులాయాగ్రంథములగలపెక్కువిషయముల జర్మనుయుద్యోగస్థులెల్లనేర్చుకొనిరి. యతీంద్రనాథభట్టాచార్య [illegible] కేయింటికి బంపుచుండెను. భార్యాబిడ్డలుకోటీశ్వరులైరి. జర్మనుగురువులెల్ల సంస్కృతవిద్యాపారంగతులైరి. శాస్త్రములలోని విషయములనెల్ల జర్మను యుద్యో[illegible]గ్రహించిరి. ఇంకతనకడ నేర్చుకొనవలసినదేదియు లేకుండు

టచేతను, భార్యాబిడ్డలను మాతృదేశమును జూడవలయునన్న యుత్సుకత జనియించుటచేతను యొకనాడు యతీంద్రనాథభట్టాచార్యులవారు కెయిజరు సార్వభౌమునితో నిట్టుల విన్నవించెను.

"కెయిజరు సార్వభౌమా! మాహాత్మ్యములుగల యావద్రహస్యములనాపవాలాగ్రముగ మీయుద్యోగులకు గఱపితిని. సంస్కృతమున చాలమంది యొజ్జలను తయారొనరించితిని. భార్యాబిడ్డలను మాతృదేశమునుజూడవలయునని మనము తొందరపడుచున్నది. సెలవయ్యెడినేని పోయివచ్చెద" ననిన కెయిజరింక కొంతకాలముండవలసినదని ప్రార్థించి యామాహాత్మ్యములయందింక నేదైనసందియవిషయములున్న నేర్చుకొనవలసినదని మాక్సుముల్లరు అను పండితుని నియమించెను. ఇతడు సంస్కృతమును నూతనముగ నేర్చుకొనినవారలలో నగ్రగణ్యుడు. ఇతడాపుస్తకముల దరుగవేయుచు నొకపుస్తకముచివరనున్న చిత్రబంధమునుజూచి దీనిని సమన్వయించి యందువలన నాపుస్తకములయందు పుష్పకసౌంభకవిమానముల నిర్మాణముండియుండెననియును ఆకాశయానములించుకంతయుహానిలేకుండ నెంతయెత్తునకైన నెగురగల యోగమందుగలదనియును గ్రహించెను. ఆయోగములనుజింపిదగ్ధమొనరించిన యతీంద్రనాథభట్టాచార్యునికంట యీచిత్రబంధము బడియుండకపోనోపును. లేకున్న యాధీవిశారదుడిద్దానినిగూడ బుగ్గిచేసియుండకపోవునా? మాక్సుముల్లరు భూగర్భగృహమున కెయిజరుసార్వభౌమునకు తాను గనుగొనిన విషయమును తెలిపెను. అప్పుడు జర్మను సార్వభౌముడగు కెయిజరిట్లు యోచించెను. అయ్యారే! పుడమీసురుడెంతగడుసరిపిండము. ముఖ్యమైన యోగముల మాయమొనర్చినాడు. విద్యపూర్తియైనదిగావున నిక నితని నిచ్చటనే యుంచుమనుట కష్టసాధ్యము. ఇతనిని హిందూదేశమునకు వదలినయెడల బ్రిటీషువారికీకీలకముల నెల్ల దెలియపరచక నూరకుండడు. అప్పుడు మన యత్నమంతయు

బూడిదపోసినపన్నీరుకాఁగలదు. అంతియగాక నింతకన్న నెక్కుడు జవసత్వములుగలిగి పుష్పకసాంభకముల బోలినవిమానములను బ్రిటిషువారీబాడబునిసాయమున నిర్మింపకబోవరు. ఇప్పట్టుననీయవనీసురాధముని వధించుటయే యుక్తంబు. లేనియెడల పదియేండ్లనుండి నేనొనరించుచున్న సమరసన్నాహమంతయు పాడైపోగలదు. అబ్బా! ఇతడెంతటి మొత్తునెత్తినాడు. అందులకు తగినఫలంబు నేటిరాత్రియే యనుభవించగలఁడు" అని మదితలంచి మాళ్సముల్లరుని బ్రాహ్మణియనుజ్ఞనిచ్చి యర్ధరాత్రిసమయమున యమవశనిశియందు కృపాణధారియై యతీంద్రనాథభట్టాచార్యుని గృహంబుసొచ్చి గాఢసుషుప్తియందున్న యాపాఱునిలేపి రెట్టించుచున్న బిట్టలుకతో యాధరణీపాలు డాధరణీసురునకిట్లులనియె "ఓయీ! విప్రాధమా! తిన్నయింటివాసములలెక్కబెట్టెదు పరమఛండాలుడవునీవు. పుష్పకసాంభకవిమానయోగంబుల నాకుగాకుండజేసి నీవెందేగదలంచితివి. నేడే నిన్ను కృతాంతనికాంతంబున గతిధిగ జేసెదను. కాచుకొమ్ము" అని కత్తినెత్తిన యతీంద్రనాథభట్టాచార్యుడు భయకంపితుడై తనకింక చావుతప్పదని నారాయణనామస్మరణ మొనర్చి యాభూపాలునకిట్లులనియె "నరపాలాధమా! ఏలకారులు ప్రేలెదవు. ఏనాడు నీరాజ్యమున నేనడిగిడితినో యానాడే నాప్రాణములపై నాసవదలుకొంటిని. అందువలన చావునకు భయపడువాడనుగాను ఇంతకును మరణము దేహికాయాత్మకా? ఆత్మకుమరణములేదు. అట్టియెడల నేనేలభయపడవలయును. కాని గురుడనగునను బ్రాహ్మణుడనగునన్ను జంపి నీవు గురుహత్య బ్రాహ్మణహత్యాపాతకంబుల నొడిగట్టుకొనకుము. అవియగ్నికన్న తీవ్రతరములుసుమా? దైవాంశసంభూతుడగు రాముడే బ్రహ్మహత్యాపాతకంబును దప్పించుకొనజాలకపోయినాడు. అంతియగాక విప్రశాపమమోఘముసుమా? నీవు నన్నుచంపితివా రాజ్యచ్యుతుడవగుదువుగాక. పూజ్యతలేనివాడవగు

దువుగాక యని నిన్ను నేను శపించుచున్నాను. పరశురాముని శాపమున కర్ణుడెట్లు యుద్ధమున నజేయుడయ్యును విజితుడయ్యెనో అట్టులనే యనంతసేనాసమేతుడవయ్యును, భౌతికశాస్త్రప్రఖునివయ్యును, నీవుగూడ రాగలయుద్ధమునందపజయము పాలయ్యెదవుగాక. నీసమరవిద్యనీకు సమయమున కక్కఱరాకపోవుగాతయనియుగ్రుడై శపియించియాధరామరపుంగవుడు తనఛాతిని కెయిజరునకిచ్చెను. శాపములకు చావుటను, పరంత్రములకు చింతకాయలును రాలునాయని కెయిజరొక్కనిమిషము హృదయమును పదిలపరచుకొని, యవియెల్ల చసపోవువాని యున్మత్తప్రలాపములుగా నెంచుకొని యతడు బ్రతికియున్న సామ్రాజ్యమునకెంతముప్పో యోచించుకొని తనకరవాలంబున నాభూసురపుంగవుని తల కొబ్బరివుచ్చెయట్లు నరికివైచి తనభటులబిల్చి ఖననమొనర్పనాజ్ఞాపించి యింటికివెడలిపోయెను. యతీంద్రనాథభట్టాచార్యుని ప్రాణములు పంచభూతములయందైక్యమయిపోయినవి. మరునటినెలనుండి ధనమురాకపోవుటచేత తల్లిబిడ్డలెంతయు విచారించిరి. కాని యేమి చేయగలరు?

తొమ్మిదవ ప్రకరణము.

సర్వియా సరిహద్దులకడ నిరువురు యువకులొకనాడు నిలువబడియుండి చేతిలో పిస్తోళ్ళుధరియించి యెవరికొరకో నిరీక్షింపుచుండిరి. అందొకయువకుడు పొడుగుపాటివాడు. అతడు ధరియించినవస్త్రములను బట్టి యతడున్నతవంశీయుడని తలంపకవీలులేదు. అతనిపేరు విల్ ఫర్డు రెండవవాడు అతనికంటె కొంచముపొట్టి. అతడుకూడ నున్నతవంశస్థుడే. అతనిపేరు జేమ్సు. వారిరువురు నిట్లు మాట్లాడుకొనుచుండిరి.

మి.—సోదరా! సర్వియాదేశమున నుద్భవించి సర్వియాదేశపు రొట్టె భుజియించుచున్నందులకు మనకాల్ప్రాణములత్యజించియైనమన దేశమాతఋణము దీర్పవలయును.

జే.—నాయకాగ్రణీ! నీయచంచలదేశభక్తియెల్లరకు విదితమే. ఆస్ట్రియనులు మనల పెట్టుచున్న బాధలు వర్ణనాతీతము. ఈఅస్వతంత్రజీవనముకన్న కనబడ్డఆస్ట్రియనులనెల్ల హత్యయొనర్చి దేశమాతవిమోచనమున మనయసువులబాయుటయే యుత్తమోత్తమము.

మి.—బాల్కనుయుద్ధమునందు మనకు సంపూర్ణవిజయముకలిగినను ఆస్ట్రియాకుట్రవలన తగినప్రతిఫలము లభియింపదయ్యెను. వీరలు మాపాలిటికి శనిగ్రహములవలె దాపురించినారలు. మన యుచ్ఛస్థితిగాంచి యోర్వజాలరు.

జే.—అంతటితో సరిపోయినదా? మనబోస్నియా, హర్జగోవినియాలను నాస్ట్రియా తనరాజ్యమున నన్యాయముగ గల్పుకొన్నదిగదా? ఆస్ట్రియా సర్వియావ్యాపకమునకన్నిదిశలందు నాటంకమును గల్పించుచు స్లావుజాతి నధోగతిపాల్సేయుచున్నది.

మి.—మనము స్వాతంత్ర్యప్రియులము. శూరులము. దేశాభిమానులము. మనగాఢమైనదేశభక్తియే మనలవిజయవంతులుగ జేయుగాక. మనరిపబ్లికనుసైన్యమునంగతి సామాన్యులెవ్వరు నెరుంగరు. సర్వియాగవర్నమెంటంతకన్న నెఱుగదు. దేశద్రోహులనెల్ల మనము బహిష్కర్తము. ఆస్ట్రియనులనెల్ల హతులొనర్తము.

అని యివ్విధముగ నావిప్లవోద్యమనాయకులగు యువకులనుకొనుచుండ వారెదురుచూచుచున్న యొకమోటారుశకట మరుదెంచుచుండెను. సర్వియనుల నధోగతికిదెచ్చుటయందించుకంతయేని

జోక్యములేని ఆస్ట్రియాయువరాజును యువరాజ్ఞియునందుండిరి. వారత్యంతానందముతో మనోహరమైన యాయుషఃకాలప్రకృతిని దిలకించుచు కిలకిలనవ్వుచు కబురులజెప్పుకొనుచు నరుదెంచుచుండిరి. ఇంతలో వారిమోటారుకారుయొక్క టైరునకు త్రోవలోయుంచబడిన మేకేదియో తగిలి చిల్లుబడినది. బండియాగిపోయినది. ఇంతలో కాలాంతకులవలె విప్లవోద్యమనాయకులగు మిల్‌షర్డు, జేమ్సులరుదెంచి మోటారుకారు పైకిలంఘించి మోటారుడ్రైవరును ముంజంపి తమకాళుల పైబడి ప్రాణభిక్ష వేడు భయాకులితమానసులగు యువరాజునుగాని యువరాణినిగాని లెక్కసేయక తమచేతిపిస్టలుసందలిగుండ్లచే వారిని యమపురికంపి తామొక ఘనకృత్యమొనర్చినట్లుసంతసింపుచుమెండేని యుజనిరి. సర్వియనులుఆస్ట్రియాయువరాజును యువరాణినిచంపిన విషయము నిమిషములో ఆస్ట్రియానగరమున కార్చిచ్చువలె వ్యాపించినది. వృద్ధుడగు ఆస్ట్రియాచక్రవర్తి ఫ్రాన్సిస్‌జోసెఫు తనకుమారుని యొక్కయు కోడలియొక్కయు యకాలభీభత్సమరణమునకు కంటికి మంటికి నేకధారగనేడ్చియేడ్చిదహించుకొని పోవుచున్నమానసమున క్రోధానలముద్భవింప మంత్రిసేనాపతులను ప్రజాప్రతినిధులను రావించి యువరాజును రాణియుసర్వియానగరమున కేగుటయు, నచ్చునప్పుడు వారినిసర్వియనులు హత్యనొనర్చుటయునాగల విషయములు గద్గదకంఠముతో నుపన్యసింప వారెల్లరు "మహారాజా! శోకముమానుడు. మనమెల్లరమునుగలసి యాసర్వియనులపై పగదీర్చుకొందుము. సర్వియాను పురుగైన లేకుండ సంహరించి యువరాజుగారియొక్క యాత్మకు శాంతినిగలిగించెదము" అని యార్చి వెంటనే సమ్మతులుగలిగిన యొక యుత్తరమును సర్వియను గవర్నమెంటువారికి వ్రాసిరి. [illegible]గీకరించి తీరవలయును. తమయంగీకారమును 48 గంటలలో తెలుపవలసినదనియును, అట్లుచేయనిచో [illegible]నియును వారాయుద్ధమునకు[illegible]

బరచిరి. పాపము! అష్ట్రియా యువరాజుగారిహత్యనుగురించి సర్వియా గవర్నమెంటువారి కేమియును తెలియదు. వారట్టి విప్లవపద్ధతుల గర్హించుచుండిరి. నిజముగ నీహత్యయందు సర్వియాగవర్నమెంటున కెట్టిజోక్యమునులేదు. ఇదిగాక వారిరాజ్యము మిక్కిలిచిన్నది. రెండు సంవత్సరములనుండి వారు శత్రువులగు తురకలతో పోరిపోరి యలసి యుండిరి. ఇట్టిస్థితిలో బలవంతులగు యాష్ట్రియనులతో యుద్ధమునకు దిగుట యుక్తముకాదని జూలై నెల 25 వ తేదిని 48 గంటలలోపలనె వారుఆష్ట్రియావారికిప్రత్యుత్తరమంపిరి, అష్ట్రియావారి పదిసలహాలలో నెనిమిదింటి నంగీకరించిరి. మిగిలిన రెంటివిషయమై కొన్నిసంశయములుండుటవలన 48 గంటలలో వాని నంగీకరించుటకు వీలుపడదనియు, అవి వివాదాంశములుగను, సర్వియా రాజ్యస్వాతంత్ర్యహానికరములుగ నుండుటచే నిష్పక్షపాతకముగ తీర్పు చేయగల మధ్యస్థులైన ప్రబలరాజ్యాంగములవారిచే బరిష్కరింపించిన వారితీర్పుప్రకారము నడచుకొందుమనియును ప్రత్యుత్తరమునువ్రాసిరి. ఇంతకుమించు స్వాతంత్ర్యప్రియులగు సర్వియనులంగీకరింతురని యెవరు ననుకొనియుండలేదు. ఇంతకంటె తృప్తికరమగు జవాబింకొకటి యుండబోదు.

బాల్కనుప్రజలందరిలోను సర్వియనులే స్వేచ్ఛాసామర్థ్యములు గలవారు. సర్బులనబడువీరలు సర్వియారాష్ట్రమందేగాక బాల్కను రాష్ట్రములోగూడ ననేకస్థలములయందు గలరు. వీరతిశూరులు. రణమన్న నత్యుత్సాహము. క్రీస్తుశకము రెండుమూడుశతాబ్దములయందు వీరు కార్పేతియను పర్వతప్రాంతములనుండి వచ్చి బాల్కనుద్వీపకల్పమునందంతట నక్కడక్కడ ప్రవేశించిరి. వీరు క్రమక్రమముగవృద్ధియై యేడవశతాబ్దమునకు దక్షిణయూరపునంతను దోచుకొనసాగుదలుపెట్టిరి. పిమ్మట వీరు రాజ్యమును స్థాపించుకొని సక్రమపరిపాలనసలవరచుకొనిరి. వీరు గాఢమైనదేశభక్తులు. సర్వియాదేశవిస్తీర్ణము 34000సీ

చదరపుమైళ్ళు. జనసంఖ్య 5000000, ఆదాయము 4803262 సవరనులు. వ్యయము 5230588 సవరనులు. ఆదాయమునకుమించిన వ్యయముతురుష్కులపోరాటమువలనగలిగినది. సైన్యబలము 250000. పాలనము నియమితపాలనము. ఆష్ట్రియావారికి తమయువరాజునుచంపిన కసితీర్చుకొనవలయునని యున్నదిగనుక, ఆజవాబునకు సమ్మతింపక తక్షణము యుద్ధసన్నాహ మొనరింపదొడంగిరి.

సర్వియావారును రష్యావారును "స్లావు" అనెడి యొకజాతిలో చేరినవారలే. ఇంతియగాక యిదివరకు సర్వియా కష్టదశయందుండి స్వాతంత్ర్య రక్షణార్థము టర్కీతో బోరాడునప్పుడు రషియనులు సర్వియనులకెంతయు జాత్యభిమానమున దోడ్పడిరి. ఇప్పుడుగూడ నట్టిసాయమే బడయ నగునను తలంపుతో శూరులగుసర్వియనులు 23 తేదీని ఆష్ట్రియావారికడనుండి యుత్తరమురాగానే తమకు సాయమొనరింపవలసినదని సర్వియనురాయబారిని రష్యనులకడ కంపిరి. రష్యనులు 24 తేదీని సర్వియాకు సాయమొనర్తుమని బహిరంగప్రకటన మొనర్చిరి. రషియావారిటువంటి యుద్ధమున ప్రవేశించినయెడల వారితో కలసి యుద్ధమొనర్చెదమని ఫ్రెంచివారు కొన్ని వత్సరములకుపూర్వమే యొప్పుకొనియుండిరి గావున ఫరాసులు రష్యాపక్షమున జేరిరి. మిత్రసహాయమువలన మఱింతబలముగలవారైనను రష్యావారు వెంటనే యుద్ధమునకు బయలుదేరలేదు. యుద్ధ ముభయపార్శ్వములవారికిని నష్టదాయకము గావున ఆష్ట్రియాకును సర్వియాకును సంధిచేయుటకై రష్యా మూడుదినము లెడతెఱిపిలేకుండ యత్నించెను. కాని ఆష్ట్రియనులు వారిమాటను వినక సర్వియాతో యుద్ధమునకు దలపడిరి. వెంటనే రష్యావారు తమచతురంగబలములు సమకూర్చుకొని సర్వియావారికితోడై నిలచిరి. రష్యావంటి ప్రబలరాష్ట్రము సర్వియనులకుతోడై నందున ఆష్ట్రియనులు సర్వియనులతో యుద్ధమొనరించుటకు తటపటాయించిరి.

పదియవ ప్రకరణము.

జర్మనుసార్వభౌముడగు కెయిజరు ప్రచండయుద్ధ సన్నాహ మొనరించుకొని జర్మనీసామ్రాజ్యమును ఖండఖండాంతరముల స్థాపించుటకు కృతనిశ్చయుడయ్యెను. అందువలననే జర్మనుసార్వభౌముడాగత శతాబ్దమునుండిన మిలీషియా యనుయొక క్రొత్తయాచారము నమలులోపెట్టెను. దానిమూలమున పదునెనిమిదేండ్లకు పైబడినట్టియు 45 యేండ్లకులోబడినట్టియు ప్రతిజర్మనుపౌరుడు రోగగ్రస్తుడైననే తప్ప, తప్పక సైనికశిక్షణమును బొందియుండవలెను. ఇందుమూలమున అసంఖ్యాకమైన మిలటరీసేన యాపద్దశయందు సునాయాసముగ లభించును. అంతియగాక జాతివీర్యవంతమగును. దుర్బలసంతానముండబోదు. శత్రువులెవ్వరు నిట్టిదేశముపైకి దండెత్తిరాబోరు.

యుద్ధమునకై యత్యాతురతతో వేచియుండిన జర్మనుసార్వభౌమునకే యాస్ట్రియా సర్వియనుయుద్ధము చక్కటి యవకాశమును లభింపజేసినది. జర్మనుసార్వభౌముడు తనమంత్రి సామంతప్రజాప్రతినిధులనెల్లర నొక్కచో సమావేశపరచి యిట్లనియెను. "క్షేమధురంధరులగు మంత్రిసత్తములారా! అపరకుబేరులగు ప్రజాప్రతినిధులారా! సామంతనృపాలులారా! నామాటలవినుడు. మనదేశము పరిశ్రామిక దేశము. ఇందుత్పత్తియైన వస్తువులన్నియు విదేశంబుల నమ్ముడువోయినగాని మనకు భుక్తిగడువదు. విదేశరాజ్యాంగములు వారు మన వస్తువులపై దిగుమతిసుంకముల విధించి తమసామ్రాజ్యవాసుల క్షేమమునే విచారించుచున్నవారలు. ఇట్లైనయెడల మనము మలమల మాడిపోవలసినదే. అందువలననే మనకు సామ్రాజ్యనిర్మాణ

మత్యావశ్యకము. వార్తాపత్రికలన్నియు జర్మనుసామ్రాజ్యనిర్మాణముపై ననే వ్రాయుచున్నవి.

హిందూదేశము రత్నగర్భ. అందెన్నియో ఖనిజములుగలవు. హిందూదేశమును జయించినయెడల మనకది కామధేనువుక్రిందనుండ గలదు. మనసామ్రాజ్యాంతర్గతకాలనీలయందు కష్టపడిపనిచేయుటకు భారతీయులు చౌకగ లభింతురు. వారు బానిసలకన్న నధములు. వారిని కొట్టినను తిట్టినను పడియుందురు. హిందూదేశమిప్పుడు స్వరాజ్యమును వాంఛించుచున్నది. మనమాంగ్లేయులపై యుద్ధమునకు వెడలిన యెడల హిందూదేశమున విప్లవము చెలరేగగలదు. మహమ్మదుగజనీ పదునేడుసార్లు హిందూదేశమును దోచుకొని రత్నరాసుల కొల్లగొట్టుకొని పోయెనని మనము చదివియుండలేదా? వారియాలయముల దోచుకొనవచ్చును. వారిని కిరస్తానిమతమున బలవంతముగ గలుపుకొనవచ్చును. మనసరకులన్నియు వారినెత్తిని రుద్దియేటేట ధనప్రవాహమును మనరాజ్యమున ప్రవహింపజేయవచ్చును. ఇదియంతయు మీసుఖము కొఱకేసుమా? ఇక రెండవయంశము మనకుశత్రువులైన ఫ్రాన్సువారి నోడించవచ్చును. పొరుగురాజ్యాంగము బలముగలిగియుండుట మనకెంతమాత్రమును క్షేమకారణంకాదు" అనిన కాఫీవర్తకమునందు లక్షలార్జించిన నాఘాహీటనుఅనుయొక ప్రజాప్రతినిధిలేచి యిట్లనియెను "జర్మనుసార్వభౌమా! మనసామ్రాజ్యముతప్పక స్థాపింపవలయును. జర్మనుపౌరుడైన ప్రతివాడు తనధనమును శక్తినియిందులకు ధారవోయగలవాడు. ఇది జాతీయపోరాటముక్రింద నెంచుకొనుచున్నవాడను. మనవర్తకనౌకలన్నియు ఇంగ్లీషుఛానలుగుండ వెళ్ళవలసి వచ్చుచున్నది. ఇదిమనకెంతయు చిన్నతనము. ఆంగ్లేయులద్వీపమాతిచిన్నదయ్యును అమెరికా, ఏషియా, ఆఫ్రికా, ఆస్ట్రేలియాలయందు తమ కాలనీల స్థాపించియున్నారు. ముఖ్యమైన జిబ్రాల్టరు, ఏడెను, హాం

కాంగువంటి రేవుస్థలములు హార్బరులు ఆంగ్లేయులచేతిలోనే యున్నవి. వీనిని మనము వశపరచుకొనుట ముఖ్యకర్తవ్యము. మనము 1870 సంవత్సరమున జయించిన ఫరాసువారికిగూడ ఏషియాయందును ఆఫ్రికాయందును కాలనీలున్నయవి. ఓడిపోయినవారికా సామ్రాజ్యము! ఎంతవింత! వారిని మనము జయించియే తీరవలయును. అప్పుడు జర్మనుసార్వభౌముడగు కెయిజరు సింహాసనమునుండిలేచి "నా ప్రియమైన జర్మనుతనయులారా! వినుడు. ఈ 1914 సంవత్సరమున మన సైన్యమిదివరకెన్నడు లేని యుచ్ఛస్థితియందుంచినాను. మననౌకాదళముకూడ చాలపెరిగినది. మన సేనలరక్షణకై కేలుకెనాలును నిర్మించినాడను. మన నౌకాదళముచే సురక్షితములైన జర్మనుతీరముల నంబుధిరాణి యని పేర్గొన్న బ్రిటిషుప్రభుత్వమైన యొండిపలేదు. ధనము, సేన, మందుగుండు, ఆహారపదార్థములు వీనినన్నిటిని పుష్కలముగ నిదివరకే జాగ్రత్తపెట్టియున్నాడను. మీ సానుభూతికి నా వందనములు. బెల్జియమువరకు వర్తకవ్యాపారవ్యాజమున రైళ్లను వేసియున్నాడను. క్షణములో మనయపారసైన్యమును బెల్జియముసరిహద్దులకడ చేర్పవచ్చును. మనక్రుప్ యంత్రాగారము రాత్రింబగళ్ళు మనకొఱకై యుద్ధపరికరముల సమకూర్చుచున్నది. జర్మనుసామ్రాజ్యమునకు జై" యని కెయిజరుపల్కి కూర్చుండెను. జర్మనుసామ్రాజ్యనిర్మాతకు జై, విలుహెల్ము కెయిజరు సార్వభౌమునకు జై యని యాసభికులెల్లరు దిక్కులు మారుమ్రోగ బల్కిరి. అంత నాటికి కొలువుచాలించి జర్మనుసార్వభౌముడింటికేగి తనయంతఃపురాంగనలకెల్లర కీయుదంతము నెఱింగించి మహదానందపరవశుడై యుండెను.

వెంటనే జర్మనుసార్వభౌముడు రష్యావారి కిట్టులని యుత్తరము వ్రాసెను. "అన్నా! మీరలు సర్వియారాష్ట్రమునకుసాయ మొనరించెదని మాచారులు తెల్పుచున్నారలు. ఆస్ట్రియాయువరాజును

యువరాణిని హత్యగావించిన సర్వియనులు శిక్షాపాత్రులు. అట్టివారిపై యాస్ట్రియనులు యుద్ధమునకు బోవుచుండ మనవంటిపెద్దరాష్ట్రములవారు చూచుచు మిన్నకుండవలసినదేగాని దుష్టులకు సాయమొనరింపజెల్లునా? ఇది యధర్మముగాదా? ఇది నీతిపథమా? ఇప్పటికైన మీరలు ధర్మాధర్మములాలోచించి 12 గంటలలోపల యుద్ధసన్నాహము నాపుజేసి అట్లాపుజేయుటకుగల మీయంగీకారమును వెంటనే మాకు దెలుపవలయును. అట్లుకాదేని ధర్మరక్షకుడనగు నేనుఆస్ట్రియావారితో కలసి యాస్ట్రియావారి శత్రువులైన మీతోడను, సర్వియనులతోడను, ఫ్రాంసువారితోడను యుద్ధమునకు పూనెదము," ఈయుత్తరమును రష్యారాజ్యాంగయధికారి తిలకించి మించినకోపంబున మండిపడుచు "ఔరా! ఏమి యీజర్మనుసార్వభౌముని కావరము. అతడు యుద్ధమునకు దిగిన మనము భయపడెదమా? మనదధర్మయుద్ధమా? అతనేధర్మసంరక్షకుడా? కానిమ్ము రాజలోకమంత మట్టిగొట్టుకొనిపోయి యుండలేదు. మీరాయొక్కడే మగవాడా? మాకుమగటిమిలేదా? ఈయుత్తరమునకిదియే ప్రత్యుత్తరమని మీకెయిజరుతోడ జెప్పుము. పొమ్ము" అనియాయుత్తరమును కాలిక్రింద వైచిత్రొక్కెను. రాయబారియు కెయిజరుకడకరిగి "దేవా! రష్యావారు మనపట్లనొనరించిన యగౌరవము చింతింతగాదు. మనలనోటికివచ్చినట్లు తూలనాడి మనయుత్తరమును కాలమట్టి యుమ్మివైచిరి. ఇదిక్షంతవ్యముగాదు. యుద్ధమవశ్యకర్తవ్యము. ఫ్రాంసుకూడ సర్వియనులపక్షము చేరినదని మన వేగులవాడెఱింగించినాడు," అనిపలికిన కెయిజరుసార్వభౌముడు తనసేనానాయకులబిల్చి నాడే రణదుందుభిని మ్రోయింప నాజ్ఞాపించి యుద్ధమును ప్రకటించెను.

ఆస్ట్రియాదేశపు యువరాజుయొక్క మరణమువలన నింతదారు[illegible] సంభవించునని జార్జిసార్వభౌముడుగాని యతనిమంత్రివర్గంబు

గాని కలనైన తలంచరైరి. ఈహత్యకాండనుగుఱించి ఆస్ట్రియావా రొనరించువిచారణములు ఆలోచనలు రహస్యముగ జరుగుచుండినందు న ఏమిజరుగుచుండినదియు తెలిసికొనుట కాంగ్లప్రభుత్వమునకు వీలు లేకపోయెను. కాని 23 వ తేదిని సర్వియావారికాస్ట్రియను లంత్యసం దేశమంపిన వెంటనే బ్రిటిషుసామ్రాజ్యవిదేశాంగమంత్రియగు గ్రేప్రభు వతంసుడు ఆయుత్తరమువలనను చిక్కులనివార్యములుగ బయలు దేరగలవని యూహించి యుద్ధముత్పన్నమైన నెల్లరకును నష్టమనియెఱింగి యుద్ధనివృత్తి జేయుటకు ఆగస్టునెల 4 వ తేదివరకు కెన్నియోప్రయత్నము లాగావించిరి. జర్మనులుగూడ వీరితోగలసినయెడల యుద్ధమంకుర ముగాకుండెడిది. గ్రేప్రభువర్యుడాస్ట్రియండకప్రప్రథమమున యుత్తరము లోని యున్నయంశములనాలోచించి జవాబిచ్చుటకు 48 గంటలయవ కాశము చాలదుగనుక దానిని పొడిగింపవలయునని యాస్ట్రియావారి కుత్తరమువ్రాసి, సాధ్యమగునంత వఱకందలిషరతుల క్రియకొనవలసి నదని సర్వియనులకువ్రాసెను. జర్మనీకికూడనిందు జోక్యముకలిగించు కొని నివారించవలసినదిగ గ్రేప్రభువుత్తరమువ్రాసెను. గానియుద్ధసన్న ద్ధులైన జర్మనులీయవకాశమును బోగొట్టుకొందురా? వారంతమూర్ఖు లా? 25 వ తేదిని సర్వియావారు ప్రత్యుత్తరమంపిరనియు నదిసంతృ ప్తికరముగ నుండకపోవుటచేత ఆస్ట్రియావారుయుద్ధసన్నాహ మొనరిం చు చున్నారనియును బ్రిటిషువిదేశాంగమంత్రి గ్రేప్రభువికి దెలియవ చ్చెను. జర్మనీసాయములేనిదే ఆస్ట్రియనులొంటరిగ సర్వియా,రష్యా సామ్రాజ్యములతో యుద్ధముప్రకటింపజాలరని బుద్ధికుశలుడగు గ్రేప్రభు వతంసుడిచటి లండనునందలిజర్మనీ, ఇటలీ, ఫ్రెంచిరాయబారులును తానునుకలిసి యొకసభయొనరించి యందఱికిసమ్మతియగు నొకతీర్మాన మును గావింపవలయునని వీరారాయబారులనుకోరిరి. దీనికిజర్మను రా యబారి [illegible] వారొల్లనొప్పుకొనిరి. ఇట్టిసభ చేయుటయిష్టము

కానియెడల మఱేదైనమార్గము సూచించియుద్ధమాపుటకు ప్రయత్నిం పవలయునని మీరుజర్మనురాయబారిని కోరిరిగాని దానికిగూడప్రత్యు త్తరమురాలేదు. యుద్ధమాపుటకై గ్రేప్రభువిట్లు తన శక్తినంతయు ధారపోయుచుండ నతని కొకవింతలేఖ కెయిజరు కడనుండి యరు దెంచెను.

పదునొకండవ ప్రకరణము

అయ్యది 1914 సంవత్సరము ఆగస్టు రెండవతేదీనాడత్యవసర ముగ లండనునందలి పార్లమెంటరీ భవనములయందు పార్లమెంటుసభ కూడినది. ప్రభువులసభ వేరుగను, కామన్సుసభ వేరుగను గాక యొక్క టిగనే సమావేశపరుపబడినది. అందుప్రధానమంత్రియగు ఆస్క్విత్తుమంత్రిపర్యుడును,యుద్ధాంగమంత్రియగు ఫీల్డుమార్షలు కిచెనరుప్ర భువును, ఆంగ్లసేనాధ్యక్షుడగు ఫీల్డుమార్షలుసర్ జాన్ ఫ్రెంచియును, అధినివేశాంగ(కాలనీలు) మంత్రియగు బోనరులాగారును, లంకాస్టరు ప్రదేశమంత్రియగు విన్‌స్టనుచర్చిలుగారును, యుద్ధసామగ్రిమంత్రి యగు లాయిడ్‌జార్జిగారును ఆసభయందు సముచితాసనములనాక్రమిం చిరి. జార్జిసార్వభౌముడుగూడ నాడరుదెంచి సింహాసనాసీనుడైయుం డెను. ఇంతమందిమహామహులచట చేరుటకేదైనప్రబలతమమగుకార ణముండవలయును. వారందఱును విదేశాంగమంత్రియగు గ్రేప్రభు వతంసముఖవార్తకై కనిపెట్టుకొనియుండిరి. నియమితకాలమునకు గ్రే ప్రభువరుదెంచి సార్వభౌమ జార్జితో కొంతసేపు ప్రసంగించి సభ్యులవం

కదిరి యిట్లులనియెను. "ప్రియసోదరులారా! సోదరమంత్రిపుంగవులారా! లోకచరిత్రమునందింతవరకును బ్రిటీషుసామ్రాజ్యమును బోలిన మహాసామ్రాజ్యముగానరాదు. వైశాల్యమునందును, వైభవమునందును, పరిపాలనమునందును, ప్రతిభయందును, ధర్మసంరక్షణమునందును బ్రిటీషుసామ్రాజ్యము భూతవర్తమానసామ్రాజ్యములయం[illegible]దు నాల్గవపాలాక్రమించియుండుటవలన దానియందు రవియస్తమించదు. రవియస్తమింపనిమా బ్రిటీషుసామ్రాజ్యము ప్రజాపరిపాలనానిర్మాణములకు మాతృస్థానము. గౌరవసన్మానములకు ప్రమాణముగ విదేశీయులు మనలఁబేర్కొందురు. మనబ్రిటిషు ద్వీపములవిస్తీర్ణము 121377 చదరపుమైళ్ళు. జనసంఖ్యయున్నారో 46107037. ఇట్టియద్వితీయమైన సామ్రాజ్యమునకు నేడుముప్పువాటిల్లనైయున్నది. నిన్నను జర్మనీదేశపు సార్వభౌముడగు విలుహెల్ము కెయిజరుకడనుండి వచ్చినలేఖను పఠించెదను. అయ్యది ప్రకృతజర్మనువిదేశాంగమంత్రియగు హెర్ వాన్ జాగోవలన వ్రాయబడి కెయిజరుచే వ్రాలునుగలిగియున్నది" అనియిట్లుచదువ మొదలిడెను. "శ్రీశ్రీజార్జిసార్వభౌములసన్నిధికి జర్మను సార్వభౌముడు నమస్కారములొనరించి చేయుంగలవిన్నపములు. మహాశయా! మాప్రబలశత్రువులగు ఫ్రెంచివారిపైకి మేము యుద్ధము సేయబోవుచున్నారము. వారినోడించివారి రాష్ట్రములకొన్నిటిని మేము వశపరచుకొందుము. మీరాయుద్ధములో వారికిసహాయము చేయకతటస్థులుగనుండుట కిష్టపడియెదరా? దీనికిమీరంగీకరించెడియెడల యుద్ధముముగిసిన తర్వాత మేము మీతోకలసి మిత్రులమైప్రవర్తించెదము. ఇదియంతయు మీకుసమ్మతమేనా?

ఇట్లు,
మీప్రేమాస్పదుడు,
విలియముకెయిజరు.

ఆయుత్తరమును వినినంతనే సభలోనివారెల్లరు కోపావేశపరులైరి. దిగ్భ్రమచెందిరి. యుద్ధమాపుటకు బదులు యుద్ధమునకే జర్మనులు ప్రయత్నముచేయుచున్నారని బ్రిటీషువారు గ్రహించిరి. అప్పుడాసభయందున్నవారెల్లరు శాంతముగనాలోచించిరి. అప్పుడులాయిడ్ జార్జిమంత్రియిట్లుపన్యసించెను. "అస్మద్దేశీయులారా! మనముఫ్రెంచివారికి సాయపడుటముఖ్యధర్మము. ఏలయందురా ఫ్రెంచివారినిజర్మనులోడించినయెడ మనదేశమునకు వారు దగ్గరగుదురు. అప్పుడు మనలమాత్రము జయింపరను నమ్మకమేమిటి? శత్రువును దూరముగనుండగ దాకుటయే మనకు శ్రేయస్కరము" అనియుపన్యసింపుచుండ నొకవార్తాహారియరుగుదెంచి విదేశాంగమంత్రిగారికి బెల్జియమురాజుగారిచ్చిన యుత్తరమునందంచెను. అదివిప్పి గ్రేప్రభుపట్లుచదివెను. "జార్జిసార్వభౌమునకు బెల్జియము రాజకుమారుడభివాదనము లొనరించి [illegible]మొనరించుమనవి యేమన, 1839 వ సంవత్సరమున మీరును మేమును ఫ్రెంచివారును, జర్మనీవారునుకలసి యీక్రింది షరతులతో సంధినొనర్చుకొనియుంటిమి.

సంధిపత్రమునకునకలు.

1. బెల్జియమురాజు పరరాష్ట్రములజయించుటకై యుద్ధమెన్నటికిని చేయగూడదు.
2. స్వరాష్ట్రమునుజయించ శత్రువులెవరైన తలపడినయెడల, నప్పుడు మాత్రమేయుద్ధమొనర్పవలసినది.
3. పరదేశపుసైన్యముల నెన్నటికి స్వరాష్ట్రములోగుండ పోనీయగాదు.
4. ఈయొడంబడికలోచేరిన యింగ్లీషువారును, ఫ్రెంచివారును, జర్మనీవారును బెల్జియమును స్వాధీనపరచుకొనుటకై ప్రయత్నము చేయగూడదు.

5. ఇతరులెవ్వరైనట్లుచేసెడిపక్షమున మిగతవారెల్ల రొక్కటై బెల్జియ
మును రక్షింపవలయును.

మిత్రమా! జర్మనీసైన్యములు బెల్జియమును స్వాధీనపరచుకొనుటకు ప్రయత్నించినయెడల అట్టిప్రయత్నముల విఫలముగావించి మారాజ్యమును రక్షించుటమీవిధి. ఇప్పుడు జర్మనుసార్వభౌముడగు కెయిజరు "మాసైన్యములను మీదేశముగుండ పోవలసిన యవసరము మాకుగలిగినది. ఇట్లుపోవుట 80 సంవత్సరములనాటి తీర్మానమునకు విరుద్ధమని మాకు తెలియును. కానియాతీర్మానమునుల్లంఘింపవలసిన యాదనిప్పుడరుదెంచినది. మాసైన్యము మీదేశముగుండబోవుటకుతమరనుమతింపవలయును. అట్లుజేసినయెడల యుద్ధము ముగిసినపిదప మీదేశమును ఏలోపము కలుగజేయక మీకిచ్చివైచెదము. అట్లొనర్పనిపక్షమున మిమ్ము మాశత్రువులుగ పరిగణించి మీదేశమును బలవంతముగ స్వాధీనపఱచుకొనెదము" అని కబురంపినాడు. అందుకు మేమాశ్చర్యపడి "మేము కష్టదశలోనున్నారము. మమ్ముగ్రక్షించెదమని ప్రతిజ్ఞనొనర్చినవారిలో తెమరొకరు. రక్షింపవలసినదని" ఫ్రెంచివారికివ్రాసితిమి. వారుమమ్ముల రక్షింప సభయహస్తమొసంగిరి. సంధిపత్రముల తుక్కుకాగితములక్రింద భావించిన జర్మనీపొగరణచుట యందుతమరు తోడ్పడెదరని నేను నమ్ముచున్నాను. ధర్మముకొఱకు సత్యముకొఱకు సంధిపత్రమునందలిషరతుల కొఱకు నాసామ్రాజ్యము నశించినను, నేను బంధుమిత్రకళత్రసహితముగ నాశనమయినను జర్మనీని నిలువరించితీరెదను. భారతయుద్ధమున భీము నెదిరించి నిలుచుండిన సైంధవు భాతి జర్మనీకి నేనడ్డుతగిలెదను. తమరత్యంత త్వరితముగ సేనలబంపగోరెదను" అని యున్న యుత్తరమును జదివినంతనే పార్లమెంటు సందలి సభ్యులెల్లరు జర్మనీపై యుద్ధముచేయవలసినదని యేకకంఠ్యముగ నొక్కిచెప్పిరి. అప్పుడుజార్జి

సార్వభౌముడు. "దుర్మార్గుడగు నొకడుపొరుగింటిని దోచుటకు సిద్ధపడి తన యభిప్రాయమునెఱింగి బలవంతుడగు పొరుగువానికడకఱిగి "నేనుదోచుకొనిపోయెదను. నీవుచూచుచు నూరకుండెదవా? కావలసిన యెడల నీకుగూడకొంతయిచ్చెదను" అని చెప్పినపుడుబలవంతుడు దానికంగీకరించిన యెడల నెంతగౌరవహానియో నెంతయధర్మమో యట్టులే మనము ఫ్రెంచివారికి సాయమునకరుగక జర్మనీపలుకులకుతలయూచినయెడల నంతయప్రతిష్టపాలగుదుము. కావునయుద్ధమవశ్య కర్తవ్యమనిచెప్పెను. అందఱుజార్జికిజై యని యరచిరి.

పండ్రెండవప్రకరణము

ఐరోపా మహాసంగ్రామమారంభమైన సంగతిన్నీ జర్మనీపై ఇంగ్లండు ధర్మసంరక్షణార్థము యుద్ధమును ప్రకటించినట్లును కేబిలుగ్రాము ద్వారా హిందూదేశమునకు వార్తలరుదెంచినవి. హిందూదేశపత్రికలయందీయుద్ధవార్తలు ప్రకటితములగుటతోడనే యెల్లరునాశ్చర్యపరవశులైరి. అదివరకు వార్తాపత్రికలమొగ మెఱుంగనివారుగూడ చందాదారులై వార్తాపత్రికలదెప్పింపదొడగిరి. దేశీయవార్తాపత్రికలకు ప్రచారము హెచ్చెను. ఒకరుపత్రికను చదువుచుండ చదువురానివారాతనిచుట్టునుజేరి సమాచారముల వినదొడగిరి. కొందఱువర్తకులదియాయదనసివిదేశవస్తువుల నమితముగఖరీదుచేసి నిలువయుంచిరి. ప్రజలలో చైతన్యముదయించినది. అదివరలోచీలికలుగ నున్న హైందవులెల్లరు నొక్కటైరి. గాంధీమహాత్ముడు ఆంగ్లేయులసహాయార్థమై స్వదేశసేనలపోగుచేసి పంపుచుండెను. హైందవప్రజలెల్లరేకమై ఆంగ్లేయులీయుద్ధబోవు సంస్కరణలకాసించి హిందువులే ఖ్ఖుతర విదేశీయులనుగూడ తమపై రాజ్యముచేయుట కిష్టపడరని తె

లుపుటకు ధనమును మనుష్యులనుగూడ ఆంగిలేయులకు సప్లయిచేయుచుండిరి. విప్లవము జరుగునని యాశించిన జర్మనులకిందువలన నాశాభంగము గల్గుటయేగాక ఐరోపాసంగ్రామ శుభోదంతమునకు హిందూదేశమే నాయకమణియై యలరారినది.

యశశ్వతీభాయి రూపము, సుగుణములు, విద్య మొదలగునవి యెల్ల ఆనాటిహిందూదేశమున మిక్కిలి పేర్వడసినవి. ఆనాటివార్తాపత్రికలయందెచట చూచిన ఆంగ్లేయులకు సాయమొనర్చనామెవ్రాసెను యుపన్యాసములు ఆమె ఛాయాపటములు గానవచ్చెడివి. రాకొమారులెల్ల రాశరదిందువదనను భార్యగా బడయగోరి జాంనగరుసంస్థానాధిపతికడకు రాయబారముల బంపసాగిరి. వారికెల్లరకు ప్రత్యేకముగ నాశాభంగముగలిగింప నిష్టపడక జాంనగరుసంస్థానాధీశుడానంద సంవత్సర శ్రావణ బహుళపంచమీ గురువారమునాడు రాకుమారియశశ్వతీదేవి స్వయంవరమును ప్రకటించెను. ఆస్వయంవరప్రకటనముగాంచి రాజలోకమెల్లనానందపరవశులై యాయన్నులమిన్నను భార్యగాబడయ దలంచి చక్కగ నలంకరించుకొని నియమితదినమునకు జాంనగరుసంస్థానమును జేరిరి. జాంనగరుసంస్థానాధీశుడువారినెల్ల సగౌరవముగ నెదుర్కొని యుచితమర్యాదలనెరపి వేర్వేరుబసలనిచ్చి యాదరించెను. కుమారయశ్వంతసింహుడు పాటియాలాసంస్థానమునుండి మిక్కిలి వైభవముతో నరుదెంచెను. మణిపురాధీశుడగు దుర్జయసింహుడుగూడ బిడియమువదలి యాయంగనాశిరోవతంసము స్వయంవరమునకరుదెంచెను. ఆపంకజవదన యహీనసౌందర్యమే యిందులకు కారణముగానోపును. తన్నువరియించినను వరియింపకున్నను యాచంద్రాననను మరలనొక పర్యాయము తనివిదీర విలోకింపనగును. స్వయంవరమండపము చక్కగ నలంకరింపబడినది. రంగురంగుల కాగితపుతోరణములు గట్టబడినవి. రాజకుమారి యశశ్వతీభాయి స్వయంవరమహోత్సవము అనుపెద్ద

యార్చి స్వయంవరమంటపముఖమున నిర్మింపబడినది. లోపలి మండపమధ్యము రవివర్మపటములచేత మనోహరముగ నలంకరింపబడినది. వేయేల? ఒక్కరితయే కొమరితయగుటచేత తనజాంనగరుసంస్థానాధీశుడామండపమునత్యంతరమ్యముగ నిర్మింపజేసెను. రాజకుమారులెల్లరు తమకు నియమింపబడిన యాసనములనుపవిష్టులైరి. నియమితకాలమునకు సరిగ యొక హజారమునుండి వెంటచెలికత్తియ చంపక దారిజూప క్రొక్కారుమెఱుంగు చందంబున, అనంగువీడి భూమికవతరించిన రతీదేవిభాతి, పాలసముద్రమువందలి నారాయణునివదలి పుడమి నవతరించిన క్షీరసాగరకన్యరీతి, చంద్రునిపై కోపంబున మర్త్యలోకమునకువచ్చిన రోహిణీదేవిచందంబున, ఇంద్రాణియగు శచిపోల్కి, హంసగమనంబుల, తేంట్లకుచెలులై, నెడదలై, చెంగల్వచుట్టంబులై, మరునారాచంబులై యలరు వెడదకన్నులనుండి యపాంగవీక్షణముల రాజలోకంబుబరికింపుచు, చెలిచంపకదెల్పువివరంబులవినుచు మండపముజుట్టివచ్చెడి యామదమరాళగామినిని, యావికసితపద్మపత్రేక్షణను, యాసికతాతలనితంబను రెప్పవాల్పక యారాజకుమారులెల్లరు బరికించి "అయ్యారే! ఈచంద్రముఖి యెవ్వరిని జేపట్టునో! వాడు తొలిజన్మంబున నెట్టిపూజలుచేసెనో యీవనజాక్షిణి భార్యగాబడయుగ వానిజన్మమే ధన్యంబుగదా. అరరే! ఈజలజవదన నన్ను దాటిపోయినదే యని విచారించువారును, నాకర్మమిట్టులుండ నాసమదచంచరీకవేణి నన్ను వలచునా యనియనువారలును, పోని యాగంధగజేంద్రగామినిని కన్నులకరవుదీర గాంచితిమనువారును అటుయారాకుమారులెల్ల కలగుండుపడుచుండిరి. చేతిలోని సితపుష్పహారము చెన్నలారుచుండ "ఇతడుపాటియాలాభూపాలకుని పుత్రుడు. బి. ఏ. డిగ్రీనిసంపాదించిన యశోవిశాలుడు. ఇతనిసంస్థానమున కేటా ఏడుకోట్లాదాయమని" చంపక జెప్పుచుండ చంపకునవాగి యామదవతీరత్నము తనపుష్పహారమా

యువకుని కంఠమున గీలింపనెంచి యంతలో మెఱుపు మెఱసినచందంబున తనమనంబునకొక వింతయాలోచనదోప తన్నుఁ దప్పయితరుల వరింపదని ధైర్యంబుతోనున్న యశవంతసింహుండు రిచ్చవడ యతనిదాటి దుర్జయసింహుని "తులువా! నామానమపహరింపయత్నించిన దుర్జనుడవీవ గావా?" యనునర్థముస్ఫురించునట్లు రూక్షవీక్షణంబులదిలకించి తక్కిన రాజలోకంబును సరకుచేయక వెళ్ళి తండ్రియాసీనుఁడై యున్న సింహాసనముచెంత సవినయముగ నిలుచుండి యారాజసమూహమునకిట్లు మంజులవాక్కులననియె. "రణరంగమార్తాండులగు రాకుమారులారా! తొల్లినుండియు స్వయంవరముల వీర్యశుల్కమనుశాస్త్రీతముగ వచ్చుచున్నయది. పూర్వము శతపత్రేక్షణయగు ద్రౌపదిని భార్యగాబడయుటకై యర్జునుడు మత్స్యయంత్రమును భేదించినాడు. మైథిలియగు సీతారాజీవగంధిని దాశరథిహరు కోదండమునువిఱిచియేకదా చెట్టపట్టినాడు. అరిభయంకరులగు మీరు ఆనందసముద్రమున దేలియాడుటకిది యదనుగాదు. దవానలమువలె ఐరోపాసంగ్రామము పాశ్చాత్యదేశములయందు చెలరేగినది. ధర్మసంరక్షణార్థము మనఆంగిలేయులందు పాల్గొనుచున్నవారలు. ఇట్టియదనున హైందవరాజలోకముమిన్నకుండుట యనయశదాయకంబు. వీర్యవంతులగు రసపుత్రులారా! శౌర్యధనులగు రాజకుమారులారా! భండనభీములగు నృపాలకులతిలకులారా! నే జెప్పెడువాక్యముల వినుడు. యుద్ధభటుడుగాని సేనానాయకుడుగాని పొందదగినగొప్పగౌరవము విక్టోరియాక్రాసు. దీనిని యుద్ధమున నెవ్వడు తనప్రాణములకాసింపక నేదేనిమహాత్కార్యమువలన యుద్ధముయొక్క ఫలితమునుమార్చి యపజయమును జయముగమార్చగలడో వానికిమాత్రమే యొసంగబడును. మీరలెల్లరు రణభూమికరిగి యావిక్టోరియాక్రాసును సంపాదింపుడు. అయనల్పభూరిగౌరవమెవడు సంపాదించునో వానినే నేనువరించెదను. అతడే నాజీవితేశ్వరుడై వరలగల

వాడు," అనిపల్కిన రాజకుమారులెల్లరు నానీరజముఖినిబడయుతలంపుతో రణోత్సాహులై జాంగరుసంస్థానాధీశునికడ సెలవుగైకొనియతడొసంగిన చందనతాంబూలాదుల స్వీకరించి యాంగ్లదేశమునకరుగుటకై సేనలగూర్చుకొనుటకు తమ తమసంస్థానముల కరిగిరి. 700 మంది చిన్న చిన్నసంస్థానాధీశ్వరులీ ఐరోపామహాసంగ్రామమునకు సర్వవిధములదోడ్పడిరి. హైదరాబాదునవాబు తనగుఱ్ఱపుదళమును అమితముగు ధనమునొసంగెను. నేపాళాధీశ్వరుడు తనగుర్ఖాపటాలమునుబంపెను. పాటియాలాసంస్థానాధీశుడు తనయొంటెల సైన్యమునుకుమారుని, వేయిమంది యోధులను, ధనమునొసంగెను. మణిపురాధీశుడు తనగజబలముతోగూడ నేగెను. ఇట్టులే యిందు తమశక్తిగ నెవరికితోచినది వారు సాయమొనరించిరి. "శైవాలనికేత్ క్రాసుదళము" నుపేరుతో గాకుమారి యశశ్వతీభాయి ప్రచ్ఛన్నవేషమున వేయిమందినర్సుల కధిపతియై రణరంగమున బాధపడెడు సోల్జరులనిమిత్తార్థము సేవయొనర్పుటకరిగెను. తుదకుగవర్నమెంటు సేవకులుసహితము యుద్ధఋణమునకు తమస్వల్పవేతనములనుండి పదేసిరూపాయల నొసంగిరి. గ్రామగ్రామములనుండి బీదవారు యుద్ధభటులుగ జేరుచుండిరి. బొంబాయిరేవునుండి ప్రతిదినము కొన్ని వందలమంది యుద్ధభటులతో స్టీమరులు రణరంగములకేగుచుండినవి. దేశమున విదేశివస్తువుల [illegible]. ఈసమయముననే జపాను తనపరిశ్రమల నభివృద్ధిపరచి హిందూదేశవాణిజ్యమును గుత్తకుగొని కొల్లార్జించెను. స్వదేశీ పరిశ్రమలకుగూడ కొంతప్రోత్సాహము కలిగినది. యుద్ధమునకుపూర్వము జర్మనులుతమదేశమునరిట్లు కరపత్రములబ్రకటించిరి. "ఇంగ్లాండు దేశముతో మనము యుద్ధమును ప్రకటించినంతనే హిందూదేశమున విప్లవము, పొడసూపగలదు." హిందూదేశము సర్వవిధముల సాయమొనరింపగ దని యప్పటి రాజప్రతినిధి బ్రిటిషువారికి తంతినంపిరి. యుద్ధసమయమున మైసూరు మహారా

జాగారే బదిఃతులనిచ్చిరి. సింధియామహారాజాగారు రోగులజేరవేయు అంబులెన్సు మోటారు కారులనిచ్చిరి. జాంనగరుసంస్థానాధీశుడు తన పుత్రికయాధిపత్యముక్రింద మార్గురునర్సులకగు ఖర్చునంతయుభరించి వైద్యదళమును బంపించెను. భూపాలుబేగంగారున్ను గ్వాలియరు మహారాజాగారు వైద్యనౌక నొసంగిరి. బికనీరునుండి యొంటెలదళమంపబడినది. రీవామహారాజా తననగలనుగూడ యమ్మివేసియుద్ధనిధికిచ్చుటకు సంసిద్ధుడయ్యెను. జోధపురసింహమగుప్రతాపసింహుడు డెబ్బదేండ్లకు పైబడిన వృద్ధుడయ్యును, ఐరోపాయుద్ధరంగములకు తీసుకొనిపోవలసినదని పట్టుబట్టెను. "రణరంగమున మరణించుట మరణము గాదు. నాయనుపూర్వులు ధర్మసంరక్షణార్థముపోరాడు పంచమజార్జిసేవక్రిందవినియోగపడినధన్యుడను" అని యాముదుసలివీరుడుపల్కెను. ప్రతాపసింహా! నీవుధన్యుడవు. నీవంటివారిమూలముననే హిందూదేశముపేసంపన్నులకు గొడ్డుపోవలేదనకీర్తినిలచినది.

టర్కీని గూడ యుద్ధరంగమునకొచ్చి హిందూదేశమునందలిమహమ్మదీయులయందు మతావేశమునుపురికొల్పి యెట్టులైనవిప్లవమును చెలరేపవలెనని కెయిజరుబ్రహ్మాండమగు మాయావాగురబన్నెను. కాని హిందూదేశమునందలి మహమ్మదీయులు అప్పుడు టర్కీపరిపాలకులగు ఎన్వరుబెగు, తలాతుబేగులు కెయిజరు చేతిలోనియాటబొమ్మలనిగ్రహించిరి. బెల్జియము ఫ్రాన్సునందలి దేవాలయవిధ్వంసకులగు జర్మనులమాటలకంటె మాపుణ్యస్థలముల గాపాడెదమను బ్రిటీషువారిమాటయందె ఇండియామహమ్మదీయులునమ్మకముంచిరి.

పదమూడవ ప్రకరణము

ఐరోపాదేశమునందలి నదులన్నిటియందు మ్యూజునదచాలయుత్కృష్టమైనది. ఈమహానదియొక్క పొడవు నాలుగువందలమైళ్లు. ఇయ్యది ఫ్రాంచి, బెల్జియము దచ్చివాగలదిగా బరిగణింపబడుచున్నయది. దేశసంరక్షణార్థమై కట్టబడిన బెల్జియము కోటలనొరసికొని యీనదీతోయంబులు ప్రవహింపుచుభగవన్నిర్మితమైనకందకమైయలరారుచుండెను. బెల్జియముదేశముకోటలకాటపట్టు. అందు 1831వ సంవత్సరమున ఇరువది దుర్గములుండెడివి. అందు హై, లీజు, మాస్ట్రిచ్, నామూరు దుర్గములుచారిత్రకప్రసిద్ధమైనవి. ఇరువదికోట్ల ఫ్రాంకులు వ్యయపరచి బెల్జియము వానిప్పులీకోటల శత్రుదుర్భేద్యముగ బలపఱచిరి. ఇన్నికోటలనవసరమని బెల్జియము యింజనీయరులు దెల్పిరి. అందువలననే యీపైన బేర్కొనబడిన నాలుగు దుర్గములును మిక్కిలి బలీయముగ నొనర్పబడినవి. బెల్జియము దేశమునకు లీజుపట్టణము నాయకమణివంటిది. లీజుపట్టణము పరిశ్రమలకు మిక్కిలి పేరొందినది అందువలననే దీనికిషెఫీల్డు ఆఫ్ది బెల్జియము అను పౌరుషనామము గలిగినది. ప్రజలుసాహసవంతులు. ధైర్యవంతులు దేశభక్తివారుగ్గుపాలతో నేర్చుకొన్నది. స్వాతంత్ర్యప్రియులు. కావుననే అంతచిన్నరాజ్యము పెద్దరాజుల రాజ్యములముందు తలయెత్తుకొని నిలువబడగలిగినది.

"బ్రియిలుమాంటు" అను బెల్జియముజెనరలు యొక్క బుద్ధికుశలతవలన నీనగరము చుట్టును 12 కోటలుమూడుమయిళ్లదూరమునను మధ్యకోటకన్నియు నారుమయిళ్లదూరముననూ యుండునట్లు నిర్మింపబడెను. పరిపంచవిభాగ త్తమయి 33 మయిళ్ళ

చుట్టుకొలతగలయీలీజుకోట ఒకబెల్జియను మేధావంతునిచే సంకల్పింపబడి, ఒకఫ్రెంచియింజనీరింగు కంపెనీవారిచేకట్టబడినది. ఇందుజర్మను 6 ఇంచిహావిజరుశతఘ్నులు గలవు. పెద్దకోటలందు రెండువందలమంది సైనికభటులును చిన్నవానియందు 169 మందియు నుందురు. కోటలోననేకయంత్రశకటంగులు (మెషీనుగను,) నుకాత్రినిపగలుగాచూర్చిచేయుగల దేదీప్యమానమగు దీపములు (సెర్చిలయిట్లు)ను కోటలచుట్టుకందకములునుగలవు. సెర్చిలయిట్లననేమియో మాపాఠకులకుదెల్పెదను. ఇవిమిక్కిలిబలమైన విద్యుత్ప్రవాహమువలన వెలిగింపబడిన దీపములేగాని వేరుగావు. మనమెల్లరమునిత్యము చలనహేతుకశకటములు (మోటారుకారులు) కుబెట్టుదీపములజూచుచున్నారముగదా? ఈ సంగ్రామమందుపయోగించెడునవిగూడ నట్టులేయుండును. కానివాటికంటెమిక్కిలిపెద్దవి. ఈభేదమును జ్ఞాపకముంచుకొని రెంటినిసందృష్టితోచూడవచ్చును. పైనచెప్పినవిధంబునబలమయిన విద్యుత్ప్రవాహమును "ఆర్కులాంపు" అను దీపముగుండప్రవహింపజేసినపుడు, మిక్కిలికాంతిగలయొక చిన్నదీపముండును. ఈదీపమొక పుటాకారదర్పణము యొక్కప్రధానకేంద్రమున నుంచబడును. ఈదీపకిరణములు దర్పణముపై బడునపుడు వానినన్నివైపులకు చెదరనీయక, యొక్కవైపునకే పరావర్తింపజేయును. ఇదిగాక యీపరావర్తకిరణములన్నియు సమతలములుగా బోవును. ఈసెర్చిలయిట్ల నుపయోగించుదర్పణములవలయాంతర్మధ్య రేఖ సాధారణముగ నొకగజముండును. ఒక కిటికీయంతస్థలమునాక్రమించును. ఈదర్పణముమంచిలోహముతోజేయబడును బంగారముతోమలాము చేయబడిన, యుద్ధములుపయోగింతురు. వానివలన ప్రతిఫలింపజేయబడిన కిరణములైదుమయిళ్లదూరము వెలుతురునిచ్చును. లీజుకోటయందుకావలసినమందుగుండుసామాగ్రియు భోజనపానాదులునుండెను. వేగరు

పాఠకమహాశయులకు దెలుపనక్కరలేదు. గొప్పదూరదర్శనీయంత్రములబెట్టుకొని సేనాధిపతియెల్లప్పుడు వ్యూహములను బరీక్షించుచు తనకు తోచినతరంగుల గాల్చుటకయి బంపుచుండును. కోటగోడలనానుకొని యేటవాలుగానుండు బయలుకడకొక శత్రువులురాగల్గినను, వారిని చెండాడుటకు ఫిరంగులు తయారుగనుండును.

ఫ్రెంచిదేశమునకు నాయకమణియై నవీననాగరికతకాలవాలమయి సుఖలాలసులకాటపట్టయి అందమునకు నేమి, భోగమునకేమి, రూపమునకేమి ప్రపంచమందలియన్నిపట్టణములందునుపట్టణరాజముగ నెన్నదగిన పారిసునగరవతంసమును బట్టుకొనుటకై యి జర్మనురాక్షసులు బెల్జియముగుండ నరుదెంచుచున్నారనుపిడుగువంటివార్త బెల్జియము సేనాధిపతులు విన్నిసునామకుటకై యరుగుదెంచుచుండవినిదిగ్భ్రమజెందిరి. వెనుక నెపోలియను తమదేశముపై దండెత్తి వచ్చినప్పుడునెపోలియను వచ్చెడు సంగతి నెవ్వను సేనాధిపతికి కాలిబంటినూట నాడుచుండగ దెలిసెను. అంతయాకస్మికముగ జర్మనీబెల్జియముపైబడినది.

1914వసంవత్సరము అగష్టు 2వతేదీయాదివారంసాయంకాలము యేడుగంటలకుజర్మనుచక్రవర్తియుద్ధమునకాజ్ఞనొసంగెను. లీజునగరవాసులు మరునాడు రయిళ్లాపబడుటవలనను తంత్రీసమాచారములుజర్మనీనుండి రాకుండుటవలనను తమదివ్యనగరము జర్మనుశతఘ్నులకు బలిదానముగా నర్పింపబడవలసియున్నదను దుఃఖవార్త నెఱింగిరి. జర్మనీసోమవారమునాడుదయమున యేడుగంటలకు బెల్జియమురాజునకిట్లనివార్త నంపెను. "బెల్జియమునృపాలాగ్రణీ! మేము ఫ్రాన్సుపైకి యుద్ధమునకేగవలయును. మీరాజ్యముగుండ మాసేనలేగుట కనుజ్ఞనీయవలయును. అట్లు 12 గంటలలో ననుమతీయరైతిరేని బెల్జియముఅనురాజ్యము ధరాస్థలిలేకుండ బెకలించివైచెదము." ఈవార్తనువిన్నబెల్జియనులు స్వాతంత్ర్యమును ప్రాణముకంటెనధికముగాజూచుకొను బెల్జియను

సత్యమే సర్వధర్మములలో నుత్కృష్టమని యెంచు బెల్జియనులు, సంధిప
త్రికముల జవదాటిరెట్లుంగని బెల్జియనులు, జర్మనీకి దాసిగానుండనొ
ల్లక, స్వాత్మగౌరవమును కాపాడుకొనుటకయి, జర్మనిమహాతుల కంగీక
రింపక, జర్మనుసైన్యము వచ్చెడుమార్గములను తెగగొట్టి, రైళ్ళనునిర్మూ
లనమొనర్చి యుద్ధసన్నద్ధులైరి. లీజుకోటలనుండి పారఫిరంగిగుండ్లుకడ్డ
ముగా నెత్తుగానున్న యిండ్లన్నియు నధికారులయాజ్ఞచే కిరోసినాయి
లుతో గాల్చివేయబడెను. చెట్లుకొట్టివేయబడెను. మంగళవారమునాడు
దయమునకు జర్మనుసేన బెల్జియమునేలపై నడుగుపెట్టినది. సాటిలేనిమేటి
మగలనంబడుగు జర్మనుసేనకు వాన్ఎమ్మిక్ అనునొకడు సేనాధిపతి.

1914 వ సంవత్సరము 5 వ ఆగష్టునాటిరాత్రి 11 1/2 గంట
లకు నిండువెన్నెల కన్నులపండువొనర్చుచుండ లీజునగరపుముట్టడి
యారంభమయినది. ఈలీజునగరము ముట్టడిచారిత్రకప్రసిద్ధమయినది.
ప్రపంచములో నిదివరకెన్నడు నెచ్చటజరిగినంతఘోరయుద్ధము జరుగ
లేదు. ఇందు బెల్జియనులు ప్రదర్శించిన శౌర్యమే మిత్రమండలివిజయ
మునకు ప్రధానకారణము. బెల్జియనుల నిగ్రహము జగన్నుతపాత్ర
మయినది. జర్మనుసైన్యములు అపరిమితకోపముతో లీజునగరముపై బడుచుం
డెను. బెల్జియనులతిజాగరూకులై యందుకు తగినవిధమున
ప్రత్యుత్తరమొసంగుచుండిరి. ఉత్తరమున
12 మైళ్ళదూరమునయున్న నైజు మొదలు లీజుకు దక్షిణభాగమందున్న
భూమియంతయు రణరంగముగామారెను. ఉదయమున తూర్పుకొండ
పై బాలభానుడుదయించునప్పటికి యుద్ధము హాహాకారముగ జరుగు
చుండెను. అప్పటికి ఫ్లెరానుఅనుకోట జర్మనుఫిరంగులచే నిశ్శేషముగ
నాశనమొనర్పబడినది. అచ్చటచ్చట జర్మనుకాల్బలములనడుమ జర్మను అశ్వ
సైనికులు తిరుగాడుచు వారిని పురికొల్పుచు తమతుపాకులచే కోటల
పైభాగమును గాల్చుచు రణరంగవిహారము సల్పుచుండిరి. ఆభూమియొక్క

ప్రకృతినిబట్టి జర్మనులు బాగుగ దాగియుండుటకు అనుకూలములనేక
ములుండెను. అయినను నాటిదినము 9 వ బెల్జియముపటాలమువారు
రాక్షసులవలెబోరి జర్మనులతిరస్కరించుచుండిరి. బెల్జియనులీవిధమున
సద్దుపడి అరిభయంకరముగా బోరుదురని కలనైన జర్మనుసేనాని వాన్
ఎమ్మిక్ తలంచియుండలేదు. తనయపారసేనావాహినిని, తనశతఘ్నికా
సముదాయమును, తనమేటి యశ్వసైనికులనుగాంచి బెల్జి
యము జోహారులొనర్చునని యూహించెను. 1 లక్షయిరువదివేల జర్మ
నుసైన్యమును 35 వేలమంది బెల్జియనుసైనికులెదుర్కొనిరి. ఇంకొక
చో 17000 మందిజర్మనుసైనికుల నైదువేలబెల్జియనులుతాకి యోడిం
చిరి. పెక్కుమందిజర్మనులు లీజుకోటయందలిశతఘ్నులవాతబడి కాలధ
ర్మమునొందుచుండిరి. శత్రువులుసామీప్యమునకువచ్చినపుడు బెల్జియను
పదాతులువారిపైబడిబల్లెపుపోటులతో నాతిథ్యమొసంగుచుండిరి. జర్మ
నులను కోటలప్రక్కమైదానములవరకు రానిచ్చి అచ్చట ఫిరంగులను
వర్షపాతమువలె బెల్జియనులు కురియనిచ్చిరి. ఒకచ్చాన్‌కోటప్రక్క
న పేరిన జర్మనుశవముల ఎత్తునాలుగడుగులై యుండెనట. ఎంతమంది
జర్మనులునాను కృతాంతనిశాంతమునకతిథులైరో?

జర్మనుసేనానికిజర్మనువిధ్వంసమునుగాంచినంతనే మతిపోయిన
ది. సహృదయమును వీడియతను రాక్షసకృత్యములొనర్ప దొడంగెను.
శాంతజీవనులై యుద్ధమునపాల్గొనని పురజనులయిండ్లపై నతనుఫిరంగుల
గాల్ప దొడంగెను. అందువలనపాపమెందరో పురజనులు తమయ
సువులవీడిరి, కానిపురజనులు భయభ్రాంతులుగాలేదు. బుధవారమునాటి
రాత్రిఫిరంగి ధ్వనులతో నగరమంతయు ప్రతిధ్వనించుచుండ లీజు
విశ్వవిద్యాలయమువారు శాంతముగా తమ సాంవత్సరిక పరీక్షలజరు
పుచుండిరి. ఔరా బెల్జియనుల శాంతమెంత సన్నుతిపాత్రము!

జర్మనుల బలమువృద్ధియైనది. వారుకుతిపించిన ఫిరం

గిగుండ్లకు లొంగియుండలేదు. బెల్జియను సేనాధిపతి లీమేన్ నగరము చుట్టునుండు పంతెనలనన్నిటిని తుపాకిముందు పెట్టించి ధ్వంసమునర్చెను. తన సైన్యమునంతయు మ్యూజనది కెడమవైపునకు తీసికొనివెళ్లెను. ఇంతలో కండ్లకుగంతలు కట్టబడిన యొక జర్మను సేనాధిపతిగారిని జనరలు లీమేన్ గారియొద్దకు బెల్జియము భటులు గొనివచ్చి "మహాసేనాధిపా! ఇతడు జర్మను సేనాధికారియగు వాన్ ఎమ్మిచుగారి కడనుండివచ్చిన రాయబారి. మనగుట్టుమట్లు కనుగొనకుండ నీతని నేత్రముల బంధించి తమ దగ్గరకు దెచ్చియున్నారము. సెలవయ్యెడి నేని యాతని సందేశము గైకొనవచ్చును. లేదా వీనినిమరల యవలబడద్రోసివచ్చెదము" అని విన్నవించిన యారాయబారితో బెల్జియను సేనాధ్యక్షుడు లీమేన్ ఇట్లనియెను 'ఆర్యవర్యా! దూతను చంపరాదందురు. అందువలన మా వల నిర్భయంబు నీకించుకంతయు వలదు. మీ సేనాధ్యక్షుని పల్కుల నన్నవి యున్నయట్లు తెల్పుటకు భయమందక విన్నవింపుమన నతడిట్లనియె "బెల్జియను సైన్యాధిపా! జర్మను సేనలపారములు. ప్రపంచవిజయమునకై జర్మను సేనలాయత్తపరుపబడినవి. అట్టియెడ బెల్జియము యొక లెక్కలోనిదా? ఊరకకష్టము నేలబొందెదరు. దారిమ్ముసంగుడు. లేదేని కోటలనేగాక నగరమునుగూడ విధ్వంసమునర్చెదము. ఆనక చింతించిన లాభముండదుసుమా?" యని మా సైన్యాధిపుని యమతో తనమాటలుగా జెప్పుమనినాడు అనిన విని స్వాత్మగౌరవముట్టిపడ నతడిట్లనియెను "వాన్ ఎమ్మిచు మహాశయా! జయాపజయములు దైవాధీనములు బెల్జియనుజాతి యూప్రపంచమున లేకుండ తమ బలపరాక్రమములచేత నాశనమైపోయిన పోవునుగాక. జర్మనీవంటి ప్రబలసామ్రాజ్యమును బెల్జియనులు నిలవరింపగలిగిరన్న యాచంద్రతారార్కస్థిరముగు కీర్తియే నాకు చాలును. కోటలనెప్పటికి తమవశము నొనరింపను. నగరము గతిదానితో ప్రవదానిది," అనిమీ సైన్యా

ధిపుతో నామాటలుగా విన్నవింపుము" అని యాతనిని మరల కండ్లకు గంతలుగట్టి దిగవిడచి వచ్చిరి.

అప్పుడు వాన్ ఎమ్మిచు రాక్షసుడు మహోగ్రుడై పురవాసులపై ఫిరంగిగుండ్ల వర్షము కురిపించెను. వారికష్టములు వర్ణనాతీతము లనేకమైన దివ్యభవనములు పరశురామప్రీతియైనవి. అనేకసంసారములు పిల్లజెల్లలతో సంఘమరణమునకు పాలైనవి. అనేకులు నగరమును వదలి యరణ్యములకు బారిపోయిరి. నాల్గుదినములక్రితము సుఖజీవనముగిలిగి సకలసంతోషములతో నాట్యశాలల కరుగుచుండెడి బెల్జియను ప్రజలీదినమున నిరాధారులైరి. క్షణములో నెవ్వరికెట్టి దశపట్టునో యెవరెఱుంగుదురు? రమణీయంబై కనులపండువుగ విలసిల్లుచున్న లీజునగరము మహావ్యసనలతో నిండి శ్మశానవాటికవలె దోచుచుండెను. తుదకు వారిరువురు నుభయపక్షములవారు తమ తమ పీనుగుల బ్రాతిపెట్టుటకై 24 గంటలతాత్కాలిక విరామమునకొప్పుకొనిరి. అప్పటికిరువదియైదువేల జర్మనులు హతులైరి. ప్రతిబెల్జియము సైనికునకు ముగ్గురు జర్మను సైనికులు చచ్చిపడియుండిరి. ఒక్కరోజుయుద్ధ మాపవలసినదని యడుగుటకు నిజమగు కారణము జర్మను సైనికుల కాహారములందకుండుటయే. ఇంతలో జర్మనీనుండి యాహారపదార్థములందినవి. అప్పుడు జర్మను సేనానాయకుడు వాన్ ఎమ్మిచుగారు బెల్జియము కోట అరిబలదుర్భేద్యమని యెంచి యాబెల్జియము సేనానాయకుని చంపగలిగిన జర్మను సైనికులకు ఏబదివేల ప్రాంకుల బహుమతినిచ్చెదనని ప్రకటించెను. ప్రాణమునకు తెగించి యిద్దరుజర్మను యుద్యోగులు ఆర్గురుజర్మను సోల్జరులు ఆంగిలేయులవలె దుస్తులుధరించి అతిశీఘ్రముగా వెళ్లుమోటారుబండినధివసించి జనరల్ లీమేన్ గారున్న గదికడ కేగి వారిని చూడవలసిన యత్యంతావసరమగు కార్యమున్నదని నుడివిరి. బెల్జియనులు ఆంగిలేయుల రాకకొఱకై వేచియున్నవారలే గావున మహదానందపరవశులై లోని

కిపోనిచ్చిరి. అప్పుడుముందుగా లీమెన్‌గారి స్నేహితుడు మర్చెంటుగారు ముందుగావచ్చిచూచి యందొకడు జర్మనుడగుటజ్ఞప్తికివచ్చి యిది యంతయు లీమెన్‌గారిని జంపుటకుపన్నినకుట్రయనిగ్రహించి కేకలు వేయగా నాదుర్మార్గులతనిని తత్క్షణముపిస్టలువాత బడవైచిజనరలు లీమెన్‌పైబడ ముంచుకరుగుచుండిరి. ఇంతలోబయటనున్నవారలీ పిస్తోలుదెబ్బవినియు, మర్చెంటుగారి చావుకేకలనాలకించియు మోసమయ్యెనని యెంచి తమ తుపాకులతో లోనప్రవేశించి యాజర్మనుసైనికుల నుద్యోగులజంపి జర్మనుల మోసమున కాశ్చర్యమంది తమజెనరలు లీమెన్ చావుదప్పిబ్రతికినందుల కెంతయుసంతసించిరి. జర్మనులిద్దఱు బెలిజియనుల మాత్రముచంపగలిగిరి. తమ ప్రయత్నము విఫలమగుటకు జర్మనుసేనాని యెంతయువిచారించెను. ఒకకోటలో కార్పొరలుగా నున్న లూకీ అను బెలిజియను యువకుడు పదునెనిమిదివత్సరములబాలుడు ఒకమెషీనుఫిరంగిని రహస్యస్థలమునుంచి యొకపటాలమును నడుపుచున్నయుద్యోగిని, క్రిందయుద్యోగులను,ఫిరంగులకాల్చుచున్న జర్మనులను తుదముట్టించెను. చివరకాప్రదేశమునుండి పారిపోవుచున్న జర్మను లతనిని హఠాత్తుగఁబట్టి చిత్రవధయొనర్చిరి.

ఎంతకాలమునకునుమిత్రమండలిసాయము బెలిజియమునకు రాలేదు. అపారమగుమందుగుండును, సైన్యమును ప్రతిక్షణమును వారికెక్కువగ కడకరుదెంచుచుండెను. అందువలన తనశక్తివంచన లేకుండ జనరలు లీమెను లీజునగరమునురక్షించి యికమించిపోవుచున్నదనితోచినప్పుడు హతశేషులగు సైనికులతో మ్యూజునదిఎడమవైపునకువెళ్ళినపిమ్మట జర్మనులు విజయసూచక బ్యాండుధ్వనులతో జర్మనుపతాకములతో జైయిజరుకుజెయి అనుధ్వనులు భూనభోంతరాళములునిండ నగరప్రవేశమొనర్చిరి. అప్పటికేచాలమట్టుకిండ్లు కాలిపోయినవి. ఉన్నయిండ్లలో జర్మనుసైనికులు, ఉద్యోగులు ప్రవేశించి, ఇంటివారినిగెంటివైచి, హా

యిగా నిదురకు మొగమువాచియున్నందున కొద్దిమందినికావలాయుంచి మిగతవారు నిద్రింపమొదలిడిరి. రాత్రింబవళ్ళు యింటితలుపులు తెరచియుంచవలసినదని ప్రజల కాజ్ఞాపించిరి. కావలసినవస్తువులకై కొనిమూల్యమునకుగ సన్నీలతో పోవుచుచుండిరి. జనరలు ఎమ్మిను సహోద్యోగులతో గురువారమునాడు పురప్రవేశమునొనర్చెను. శుక్రవారమునాడుపౌరులెల్లరుతమపురపెద్దలముందిడుకొనివారికడకరిగి "దేవా! పట్టణము మీవశమయినది. కావున కాల్చవలదు," అని వేడుకొనిరి. వారినెల్లర బందీకృతులగావించి యనరానిమాటలాడి లీజునగరమును ఆ జర్మనుహతకుడు కొల్లకొనియెను.

లీజునగరవిజయముచే మత్తెక్కిన జర్మనుసైనికులసేనలో కొంతభాగముచీలి నూటయేబదిమోటారుబండ్లయందు బండి యొకటికిపదియుండియధివసించి లీజుకుత్తరమున పదిమైళ్ళలోయున్న "విస్" నగరమును ముట్టడింపబోయిరి. బెల్జియనులు మూడుగంటలవరకు పోరాడి శత్రువులనాపిరి. అచ్చట మ్యూజునదివంతెనలు నాశనమొనర్పబడినను, జర్మనులుపడవలపై తత్కాలికవంతెనల (పాంటూనువంతెనలు) నిర్మించి పదాతిసైన్యమునుదాటించిరి. జర్మనుయశ్వసైనికులు మ్యూజునదినీదుకొని యవతలియొడ్డుచేరిరి. అట్లువచ్చిజర్మనులు తమతశఘ్నులచే విస్‌నగరసైన్యమునోడించిరి. కొంతమందిపురజనులు జర్మనుల దౌర్జన్యమునకు తాళజాలక యిండ్లెక్కివారిమీద తుపాకులగాల్చిరి. ఓడిపోయినబెలిజియనుల కింతపొగరా యని జర్మనులిది యొకమిషగాబెట్టుకొని యానగరమునంతయు పరశురామప్రీతియొనర్చిరి. ఇండ్లనుదోచుకొనిరి. స్త్రీలను చెరచిరి. దొరకినచోట్ల సారాయినితప్ప త్రాగిరి. ఇక పురజనుల కష్టములు వర్ణనాతీతము. తనమానాపహరణ ప్రయత్నమున నున్నజర్మనుల జంపనుద్యుక్తురాలై పిస్తోలును చేదాల్చి కాళికామాత విధమున రోజుచున్న బెలిజియము

నారీశిరోవతంసము లీహాబెర్ అనునామెను యామెయింటికి నిప్పంటించి యామెనందులో భస్మమైచేచంపిరి. ఇరువదిమంది జర్మనుల బలిబుచ్చుకొనకుండ నాయబలచావలేదు. లీహాబెర్ వంటి వీరనారీమణులచరిత్ర బెల్జియము చరిత్రకారులు సువర్ణాక్షరములతో లిఖించియున్నవారలు. అట్టివీరనారీమణులున్న దేశము సర్వవిధముల ధన్యమయినది. తల్లిని చూడబోయిన యొకకుటుంబిని తనయింటికి వచ్చినప్పుడు యిల్లు ధగధగాయమానముగ బ్రజ్వరిల్లుచుండుటగాంచి శోకాకులితమానసయై "సోదరులారా! నాపసిబిడ్డను, నాముద్దులకూన, నాతదేశపుత్రికను, బెర్ హార్డ్ యీగదియందున్నాదు రక్షింపుడి" యని మొరలిడ నాదుండగులు యిదిగో నీకుజ్జనిబయటకుదీసితిమి. కాని యీపురజనులు బహుదుష్టులు. మాపై దిరుగబడినారలు. ఇటులయిన యెడల మేము ప్రపంచవిజయమును చేయగల్గుదుమా? ప్రపంచమంతయు నెఱుగునట్లు, యికముందు మేము జయించినపట్టణములలో ప్రజలు మాజోలికిరాకుండుటకయి నీబెర్ హార్డ్‌ని యగ్నిదేవునకాహుతి యొసంగుచున్నాము" యని యాకాలుచున్నమంటలలోనికి విసరివైచిరి. ఆతల్లి దుఃఖాన్వితయయి యామండుచున్న యింటిలోనికిజొరబడ తల్లిబిడ్డలిర్వురు మలమలమాడి చచ్చిపోయిరి. కొంతమంది బెల్జియము లాంసరులు శత్రువేవైపునుండివచ్చుచున్నదియు, వానిబలమెట్టిదియు కనుగొనుటకయి ముందుగా వేగులవారివలె గ్రిట్స్వ్యాపూమ్ ప్రాంతపుటడవులలోనికి పంపబడిరి. వారు జర్మను శత్రువుల విషయములు తెలిసికొనిన యుక్తిమసంగతులనుంచి యుత్తరములవ్రాసి కపోతములమెడకుకట్టి పంపుటయేగాక జర్మనుసేనలపై నాపావురములనువదలిరి. ఆపక్షులమెడలలో ఫొటోలదీయుయంత్రములు గలవు. ఆయంత్రము శత్రువులకుసంబంధించిన ఛాయాపటములను పావురములెగురుచుండగానే తీసివేయును. యుద్ధసమయములయందు పెంపుడుపావురములు

వార్తలనంపుటకును, శత్రువులగుట్టుకనుగొనుటకును బంపువాడుకగలదు. పావురములను వెంటగొనిపోయి మూడునాలుగువందలమైళ్ళదూరమున వానిమెడలో చీట్లనుగట్టి వదలిన నవిస్వస్థలమునుచేరును. శత్రువులగుట్టును గనుగొనుటకయి పావురముల మెడలయందు ఫొటోగ్రాఫులను తీయు యంత్రపు పెట్టెలగట్టుదురు. అవి మిక్కిలిచక్కనివిగనుండును. వానికి స్వతస్సిద్ధముగ బొమ్మలనుదీయుటకేయమర్చబడియుండును. పిట్టయెగురునప్పుడు రెండుమూడునిముషములకొకసారి ఫొటోపడును. ఆఫీలుమునుండి పెద్దఫొటోలను తయారొనర్తురు. సంగ్రామమున బెల్జియము పావురములొసర్చిన సేవ యపారము. వానిమూలముననే మిత్రమండలికి విజయములభించినదని చెప్పనొప్పును. శాత్రవసేనగుట్టుమట్టుల నీపిట్టలే మిత్రమండలికి దెలియజెప్పినవి.

పదునాలుగవ ప్రకరణము

లీజ్ నగరవిజయమును, నిస్ నగరవిజయమును అశ్వారోహకులు వెంటనేవిలియము కైయిజరునకు విన్నవించిరి. ప్రపంచమంతటిలోను బలిష్ఠముగు కోటలుగల బెల్జియమును జయించినందులకు జర్మనులు గర్వోన్మత్తులయి పెద్దవిజయమహోత్సవమును గావించిరి. కైయిజరువ్యాఘ్రము తన మంత్రిసామంత సేనానాయక నౌకాదళాధిపతులరావించి యొకపెద్దసభగావించి యిట్లుపలికెను. "జర్మనుసామ్రాజ్యనిర్మాతలారా! జగజ్జేతలు శౌర్యవతంసులారా! మనవెట్లులయిన హిందూదేశమును జయింపవలయును. అయ్యది మనపాలి కల్పతరువు.

మనప్రజలకది కామధేనువై వెలయుగలదు. నాచమూపతులారా నెవ్వఁడుహిందూదేశమును జయింపగలఁడో లేచిముందరకురండు. వానికిరత్నఖచిత కరవాలము బహూమతిగనిత్తును. అంతియగాక హిందూదేశమును జయించి మనసామ్రాజ్యమునగలిపిన మేటిమగనికి హిందూదేశరాజప్రతినిధిపదవి నొసంగెదను," అన విని సేనాపతులు నౌకాదళాధిపతులు యొకరిమొగమొకరు చూచుకొనదొడంగిరి. కొందఱు బొటనవ్రేలగీయుచుండిరి. మఱికొందరాకసమువైపు దృష్టినిగుడ్చిరి. హిందూదేశమునుజయించుట సామాన్యపుపనియా యని యొకఁడును, బ్రతికియుండినబలుసాకేరుకతిని బ్రతుకవచ్చునని మరియొకడును. జర్మనుసార్వభౌమునకు సామ్రాజ్యపిచ్చిపట్టినదని మరియొకడును, యత్నించినయెడల హిందూదేశమునవిప్లవముచెలరేపి యీసమయమున వశపరచుకొనవచ్చునని మరియొకఁడు నిట్లెవరికిదోచినరీతి వారనుకొనుచుండిరి.

ఇంతలో మారజతాకారుఁడును నొకయిరువది సంవత్సరముల వయసుగల కెప్టెను ముల్లరనునొకా సైనికోద్యోగియొకఁడు మొగమున చిరునగవుదోపలేది కెయిజరు సార్వభౌముని పదములకెఱగి యిట్లులనియె. "దేవా! ఏలినవారియాజ్ఞయయ్యెడినేని యీదాసుఁడు తమకుహిందూదేశమును కానుకగాసమర్పింపగలవాఁడు. జర్మనుయువకున కసాధ్యమైన కార్యమెద్దిగలదు? ప్రపంచమునకంతటికిని మారణయంత్రములనిర్మించు మనక్రుప్ కర్మాగారము చల్లగనుండమనకు భయమేల? తమ చిన్నకొమరుఁడగు ప్రిన్సు ఫ్రాన్సిస్ జోసెఫును నాతోడబంపుఁడు. అతనిఢిల్లీ రాజ్యమున బట్టాభిషిక్తునిజేసెద. తియ్యనిమాటలతో హైందవుల మోసగించుట కడుసులభము. హిందూదేశపు సేనయంతయు నిచ్చట ఫ్రెంచివారి సహాయార్థముపోగలదు. తమ అద్వితీయమగు నౌకాదళమును నాకుసాయముగ బంపితిరేని నేను తప్పకహిందూదేశమును బట్టి

తీరెదను," అనిన విలియము కెయిజరుసార్వభౌముడుప్పొంగి యాచిన్నకెప్టెనును తత్క్షణము సేనాధిపతి హోదాకులేవదీసి రత్నఖచితఖడ్గమును బహూకరించి రాకుమారుని తోడిచ్చి కెయిజరుగారింక"అను తనస్వంతవిమానము పైన చైనాలోనున్న జర్మనీవారి దేశమగు కైఛూఛానగరమునకు బంపించెను. జెనరలుముల్లరసాధారణ ప్రతిభావంతుఁడు. కైఛూఛాయందలి జర్మనుయోధులనతికాలముననే యుద్ధసన్నద్ధులగావించి ఎమ్డెను అనుయుద్ధనావను బ్రిటిషుపతాకములతో నలంకరింపించి చల్లగ బంగాళాఖాతములోనికిచేర్చెను. దీనిబరువు 3600టన్నులు ఇది గంటకిరువదినాలుగుమైళ్లు పరుగెత్తును. నాలుగుఅంగుళిఫిరంగులు పండ్రెండందుగలవు.

1914 వ సంవత్సరము సెప్టెంబరు నెల ఇరువదిరెండవ తేదిరాత్రితొమ్మిది గంటలకు ఎమ్డెనుయుద్ధనావచెన్నపట్టణమునకు నాల్గుమైళ్లదూరమునవిడిసి తనప్రకాండమగు యన్వేషక దీపమును (సెర్చిలయిటును) నగరముపయి బ్రసరింపజేయ నాసుందర నగరరాజవతంసమా యమవసనిశియందు పట్టపగలువలె యెమ్డెనుయుద్ధనావలోని భటులకు గన్పడ జొచ్చెను. పురజనులందఱు సూర్యుఁడుదయించెనా యనిగడబిడపడజొచ్చిరి. వారదనరకెన్నఁడు సెర్చిలైటులజూచి యుండలేదు. ఆనౌకానాయకుఁడు పట్టణమందలి ప్రాసాదముల సంతదూరమునుండి స్పష్టముగా జూడగల్గెను. అప్పుడుజెనరలు ముల్లరుయువరాజగు ప్రాంసిస్ జోసెఫున కిట్లులనియె "చిన్నప్రభువా! ఈనగరరాజమును తెల్లవారులోపల విధ్వంసమొనర్పవచ్చును. కాని దానివలనమనముసంపాదింప దలంచిన హిందూదేశము చేయిజారిపోవగలదు. జర్మనులెంత యుదారవంతులు. మమ్ములజంపగలిగియుండియు కరుణచేవదలిరని యామూర్ఖహైందవులు భ్రమపడునట్లు మనపరాక్రమప్రదర్శనము మాత్రము జరిపియూరకుండవలయును. హైందవసామ్రాజ్యమునకు

ధిపతులమైన యెమ్డను మనమెంతనిరంకుశముగ చరించినను మనల 'నను వారెవ్వరునుండరు" యనిహెచ్చరించి చెన్నపట్టణముపై 15 నిమిషములు మాత్రమే సుమా ఇరువదియైదుఫిరంగులు నిర్మానుష్యమని యతనికిదోచిన స్థలములపై బేల్చెను. సముద్రపుటొడ్డున నున్న బర్మా ఆయిలుకంపెనీవారి రెండుకిరసనాయిలు తటాకములు నిప్పంటుకొనిజాజ్వల్యమానముగ మండజొచ్చెను. చెన్నపురివాసులాఫిరంగిధ్వానములను యామంటనుగాంచి భయభ్రాంతులయి యకాలప్రళయమాసన్నమయినదనియెంచి వీలైనంతవరకు నగరమునందలిధనికులెల్లరితర ప్రదేశములకు బారిపోయిరి. హైకోర్టుప్రాంతమునను, చూళలోను, హార్బరులోని స్టీమరులమీాదను గుండ్లుపడినవి. ఎనిమిదిమంది మృతులయిరి. ముప్పదిమందికి గాయములు తగిలెను. ఏవార్తాపత్రికయందుజూచినను ఎమ్డెను సంగతులే. ఏప్రజలుమాట్లాడుకొన్నను ఎమ్డెను సంగతులే. ఎమ్డెనునుగుఱించి లెక్కలేనన్ని పుక్కిటిపురాణములు బయలుదేరెను. ఎమ్డెను ముచ్చటలలో దేశమంతయు మునిగిపోయెను.

హిందూదేశపుర సంరక్షణార్థము హైందవనౌకాదళము లేనిలోటప్పుడు ప్రభుత్వమునకు బాగుగా గోచరించినది. హిందూదేశసంరక్షణార్థము నౌకాదళమత్యంతావసరము. ఒక్కచిన్న జర్మనుయుద్ధనావచే యుయ్యల్లినాపుటమైన తగినయుద్ధనావ మనహిందూసామ్రాజ్యమున లేకపోయినది.

జెనరలు వానముల్లరు అప్రతిహతజర్మను దేశభక్తుడు. నిర్ణిద్రకార్యదీక్షాపరుడు. అపరచాణక్యుడు. అతనికిగోడింకసట్టివారు గలుగుచుండిరా మన పనియేమయి యుండెడిదో. దీనినిపట్టుటకయి సముద్రములనన్నింటిని శోధించి, రష్యా, జపాను, ఇంగ్లీషుక్రూయిజర్లు సముద్రమంతయు శోధించెను. కాని జెనరలువాను ముల్లరు తెలివితేటల వలన వారికెవ్వరికి నిదిదొరకలేదు. ఇదియొకమారింగ్లీషువారి నౌ

డవలెను మరియొకమారుడచ్చి యోడవలెను, ఇంకొకమారు రష్యావారియోడవలెను నానావిధజెండాలదాల్చుచు సింగపూరువద్దజెంచ్చెఅను రష్యాక్రూయిజరును, మాసుకెటు అనుఫ్రెంచిటార్పెడోబోటును ముంచివేసెను.

జనరలుముల్లరు తనతెలివితేటలచేత, భెనోమరు, చిల్కానకార్టగాంటు, క్లానుమథేసన్, డిప్లొమాట్, ఇండస్, కమగటామారు, (జపానుది) కిల్లిన్, కింగ్ లడ్, లోవట్, రిచేరియ, ట్రాబోక్, ట్రాయిలుస్, ఖైమెకిక్ అనుగొప్పవర్తకపుటోడలను కొల్లగొట్టి ముంచివైచెను. చిన్నవింకను పెక్కుగలవు. బుర్సెక్, ఎక్సుఫర్డు అనురెండు బొగ్గుయోడలలోని బొగ్గునుసంగ్రహించి వానినుదధిపాలు గావించెను. ముల్లరు ప్రాణనష్టమునకెంతమాత్రము నొప్పుకొనడు. పైజెప్పబడిననావలలోని ప్రాణికోటులనెల్ల కడుజాగరూకతతో గాపాడి తనజర్మనుచక్రవర్తిసుగుణములబొగడిచెప్పి, కాచింగాయను స్టీమరునుబట్టుకొని దానిని ముంచక యిదివరకుముంచినస్టీమరులలోని నావికులనుప్రయాణికుల, నందుగూర్చుండబెట్టి, దగ్గిరరేవులకుబంపివైచి సత్కీర్తిపాలయ్యెను.

జర్మనుసేనానియగు వైస్ అడ్మిరలు ఇంగినోల్ అను యుద్ధనౌకాసేనాధిపతి, బ్రిటిషువారిని మినహాయించి ప్రపంచమున నద్వితీయమని పేరుపడసిన తనసుప్రసిద్ధనౌకాదళమును తీసికొని కెప్టెనుముల్లరునకు తోడ్పడుటకై జర్మనుసార్వభౌముని యాజ్ఞప్రకారము బయలుదేరెను.

సముద్రయుద్ధమున నాంగిలేయులు మిక్కిలి పేరువడసియుండిరి. ఈమహాసంగ్రామము ప్రారంభముకాకముందు మూడుసంవత్సరములనుండియు సముద్రయుద్ధాంగమంత్రియగు విన్‌స్టన్ చర్చిలుగారి యాధ్యక్షతక్రింద, బ్రిటిషుయుద్ధనావలధికముగా నిర్మింపబడుటయే

గాక పక్షణమున యుద్ధముప్రాప్తించిన యాక్షణముననే పోరాటుటకా యత్తమొనర్పబడినవి. జర్మనుయుద్ధనావలాకస్మికముగ తమపై బడకుండుటకయి వలయునన్ని ప్రయత్నములు చేయబడినవి. యుద్ధము ప్రకటింపబడగనే యీశాఖయందెట్టిలోపములకును ఆలస్యమునకు నాస్పదములేకుండెను. జర్మనుయుద్ధనావలు ఇంగ్లీషుఛానెలులోగాని, అట్లాంటిక్ సముద్రములోగాని ప్రవేశించుటకున్న మార్గములన్నియు నరికట్టబడినవి. వయస్సున చిన్నయయ్యును బుద్ధిని బృహస్పతిసమానుడగు సర్ జానుజెల్లికోగారు నౌకాసేనాధిపతిగను యాతనిభావమెఱిగిన రేగుఅడ్మిరలుమాడన్‌గారు ముఖ్యోద్యోగులుగా మొదటిగాడుగను నియమింపబడిరి. సైంధవునివలె అడ్డుగ నీసర్ జానుజెల్లికోగారు జర్మనునౌకాదళమునడ్డగించినందున తగినయదను ఎమ్డెనునౌకానపతికి సాహాయము లభింపలేదు. ఎన్నియో కూర్యుజరులు ఎమ్డెను వేటాడదొడంగినవి. నవంబరు మాసములో కోకోసుద్వీపమునందలి వైరులెసు (నిస్తంత్రీ వార్తాలయము) టెలిగ్రాఫుఆఫీసును ధ్వంసమొనర్చుటకయి ఎమ్డెను వెళ్ళుగా, ఆస్ట్రేలియావారి సిడ్నీయను క్రూయిజరుచే పదినిముషములలో నోడింపబడియొడ్డునకు తరిమివేయబడి కాల్చివేయబడెను. ఈ కోకోసుదీవులు 1609 లో కెప్టెనుకీలింగునలన కనుగొనబడెను. యీదీవులు సింహళద్వీపమునుండి ఆస్ట్రేలియాకువెళ్ళు సముద్రమార్గమునందున్నయవి. ఈలంకలు రాస్ అను స్కాచికుటుంబీకులవి. సిడ్నీరాస్ అనునతడు గవర్నరు. శీతోష్ణస్థితికడురమణీయము. కాని తుపానులవలన ఘోరనష్టము కలుగుచుండును. ఇచ్చటనేమన ప్రబలశత్రువు ఎమ్డెను యుద్ధనావయవతారము చాలించినది? ఎమ్డెన్ కెప్టెను ముల్లరునకును రాచకుమారునకును గాయములుతగులలేదు. 15 మందికి గాయములు తగిలినవి. సిడ్నీనావలో ముగ్గురుహతులైరి. ఎమ్డెన్ 23 నావలముంచెను. అధికలిరించిన నష్టమొకకోటిపబదిలక్షలరూపాయలు. కాని ప్రా

ణనష్టమొదవించనందున కెప్టెను ముల్లరును రాకొమారునిపారు నగౌరవముగ వీడ్కొల్పిరి.

బ్రిటిషుద్వీపముల స్వాధీనపరచుకొనుటకు ప్రయత్నించు శత్రువులెల్లరు సముద్రమును దాటుటకు వీలయినమార్గమును వెతుకుచుందురు. సేతువునుకట్టి సముద్రమునుదాటి యింగ్లండుపై దండెత్తివచ్చుటకు మనుష్యమాత్రునికి సాధ్యముకాదు. లక్షలకొలది సైన్యములను విమానములయందుంచుకొని యాకాశమార్గమున ప్రయాణమొనరించి యింగ్లండుపైకివచ్చుట కిదవరకేశత్రువును సాహసింపలేదు. కాబట్టి యపరిమిత నౌకాబలముగలవారెయింగ్లండునోడింపగలరుకాని యట్టిబలములేనివారు మిగతవిషయముల నెంతబలవంతులైనను యింగ్లీషువారిని జయింపజాలరు. ఇంగ్లీషువారిని రక్షించుకులదేవత సముద్రుడు. ఇట్టిసముద్రుని స్వాధీనపఱచుకొనునది నౌకాబలముగాక మరేమియున్నది? శత్రువులు సముద్రమునుదాటి యింగ్లండులో నడుగుపెట్టినతరువాత వీరిని తమసైన్యములచేనోడించి తఱిమివేయుటకుబదులు శత్రువసేనను సముద్రమును దాటనీయకుండుటయు, దాటుటకు యత్నించు యరిచమూవాహినుల సముద్రము పాలుగావించుటయు నుత్తమమార్గమని గ్రహించిన యింగ్లండు తన నౌకాబలమును నెప్పుడు నేమరియుండలేదు. అందువలననే జర్మనీనౌకాదళమిట్టిప్రబల మాంగ్లనౌకాబలము నెదిరించుటకుభయపడి మాయోపాయములకు గడంగి సముద్రములయందంతటను నౌకావిధ్వంసకగనులను వెదజల్లినది. ఇంగ్లీషువారి వర్తకనావలనుముంచుటకయి జెర్మనుక్రూయిజరు, జర్మనీ బ్రెస్లా, గోబెన్ అనునవి మధ్యధరాసముద్రములోనికి బంపబడినవి. డ్రెస్‌డెన్, కారల్సురూ అనునవియట్లాంటికు సముద్రమునకు బంపబడినవి. ఆంగ్లనౌకలలో కొన్నిమైన యంతరించిన పిదప వారినడిగొనవచ్చునని జర్మనీ నౌకాంగసేనాధిపతియెంచెను. యుద్ధము ప్రకటింపబడి

న పదిదినములలో జర్మను వర్తకముల నెగురవేయుచున్న సముద్రము
మీఁద నర్తకనావలనన్నిటిని ఆంగిలేయులు పట్టుకొనిరి. ఈపదిదినము
లలోననే జర్మనీవారి ఎగుమతివ్యాపారము క్షీణించెను. కొన్నిజర్మను
నావలు తటస్థదేశముల నౌకాశ్రయములకు బరుగెత్తి శరణుజొచ్చెను.
జర్మనీవారికున్న యోడలమొత్తము నూరుటన్నులుమించినవి రెండువేల
తొంబది. ఆగష్టుఅయిదవతేదిని సముద్రములో గనులనువిచ్చలవిడి
గా వెదజల్లుచున్న జర్మనీవారికొనిగ్స్‌లూయీసను నావనుఆంఫియాన్
అను ఇంగ్లీషుక్రూయిజరు ముంచివైచెను. కాని కోనిగ
స్‌లూయీ వెదజల్లినమందుగని యొకటి తగిలి ఆంఫియను నౌకసముద్ర
గర్భము పాలయినది. ఇందలినావికులలో నూటముప్పదితొమ్మండుగు
రు దక్కనెక్కినవారు కాపాడబడిరి.

జర్మను అడ్మిరలు తననౌకాయుద్ధభటుల కిట్లుపన్యసించెను "ఓ
సైనికనికాయములారా! యుద్ధమందు తనబలమునెదిరిబలము నెఱిఁ
గపోరాడు వాఁడేవిజయుడగును. మనబలముకన్న నాంగ్లనౌకాబలము
పారముగనున్నది.ఇయ్యది యదనుగాదు. మనము హోరాహో
రిగముఖాముఖిగ నింగ్లీషువారితో సముద్రముపయి బోరాడినయెడలనప
జయమునిక్కపము. పోయిననావలకు బదులు క్రొత్తవానిని నిర్మించు
ట సాధ్యముకానిపని. సముద్రయుద్ధములో తక్కువబలముగలమన
మోడిపోయిమా మనసముద్రతీరమంతయు శత్రుపహస్తగతమైవిధ్వంస
మొనర్పబడి జర్మనుభూమిపయి శత్రువులడుగిడుట కవకాశమొసంగిన
వారమగుదుము. మనయుద్ధనావల కడల్పకుండఁ కాపాడుకొంటిమేని
మనల తేరిపారఁజూడ శత్రుమండలికి సాధ్యముకాదు. అందువలనని
ప్పుడు మన సబ్మెరయినులు మాత్రమే చురుకుగ పనియొనర్పవలసి యు
న్నవి" యనికొన్ని సబ్మెరయినులను బ్రిటిషుక్రూయిజరగు బర్మింగు
హామునుఁబూర్వెడో చేసిముంచుటకయి పంపెను. కాని బర్మింగు

హాముక్రూయిజరే బ్రిటిషుడిస్ట్రాయిరుల సాయమున జర్మను సబ్మెర
యినుల ముంచివైచెను. యుద్ధనావలలో డ్రెడునాట్లు, క్రూయిజర్లు
డిస్ట్రాయిర్లు యని మూఁడువిధములుగలవు. డ్రెడునాట్లుమిక్కిలి గొప్ప
వి.వీనిపొడుగు 340 అడుగులు మొదలు 580 అడుగులవరకునుండును.
వీనివయిశాల్యము 15000 టన్నులుమొదలు 27500 టన్నులవరకు
నుండును. దీనిని నిర్మించుటకు 150 లక్షలరూపాయలు మొదలు
350 లక్షలవరకు ఖర్చగును. ఈనౌకలుగంటకు ఇరువది మొదలిరు
వది యెనిమిదిమయిళ్లవరకు ప్రయాణమొనర్పగలవు. ఇందలిఫిరంగు
లు పదిమొదలిరువది మైళ్లవరకు గుండ్లను పంపగలవు. ఇం
దు వేయిమంది సయినికులుందురు. ఇకక్రూయిజర్లసంగతిదెల్పెదను. స
యిన్యమున కప్పుడప్పుడెంతటి యుపయోగకరమయినదియో సముద్రము
న శత్రునౌక లెచటనున్నవియో, వానిబలమెంతయో, శత్రునౌకాధిప
తుల యుద్దేశ్యము లెట్టివో మొదలగు శత్రువులస్థితిగతుల దెలిసికొనుట
కీయుపయోగింపబడును. డ్రెడ్‌నాట్లకన్న నివి చిన్నవియై తేలికగనుం
డును. వీనిపొడుగు నాలుగువందల యడుగులు. వయిశాల్యము రెండువే
లటన్నులు. గంటకు ఇరువదియైదు మొదలు 36 మయిళ్లుప్రయాణమొన
ర్పగలవు.

ఇక డిస్ట్రాయరుల సంగతియేమన నివి మూఁడవతరగతి యుద్ధనౌ
కలు.డిస్ట్రాయరులన నాశముగావించునవియనియాంగ్లభాషయందర్థము.
వీనిలోవివిధములైనవిగలవు. కొన్నిజలముపయి నుండియుకొన్నిజలాం
తర్భాగమునుండియు యుద్ధనావలనాశ మొనరింతురు. ఇవియేటార్పె
డోలన బడును. ఇవియన్నియు చిన్ననావలు. వీనిలోగొట్టములుండును.
ఈగొట్టములలో మందుతూటలున్నగు వానినుంచి శత్రునౌకకనబడినప్పు
డు రహస్యముగ యంత్రసహాయమున నాగొట్టముల దానిపయికంపుదు
రు. శత్రునౌకను తాఁకగనేయందలిమందుపేలిగూనౌకధ్వంసమగ

వీనితోడనే యీయుద్ధముగడు భీభత్సముగజరిగినది. జర్మను యుద్ధనావలనెట్టులయిన నోడరేవులనుండి బయటకువచ్చునట్లు చేయవలయునని నింగ్లీషువారు యత్నించిరికాని వారుమాత్రము వీరివలలోపడలేదు. జర్మనులయోడరేవులలోనికరిగి వారినావల నేలనాశనమొనరింపకూడదని పాఠకులకుసందేహము కలుగవచ్చును. ఇట్లుచేయుట మిక్కిలియపాయకరము. సింహమున్నగుహను వేటకాడుజొచ్చుటయెట్టిదో నిదియంతప్రమాదభూయిష్ఠమే. ఇది పులినోటజేయిబెట్టుటకాని మరియొకటికాదు. జర్మనురేవులచుట్టును బలిష్ఠములయిన కోటలున్నవి. వీనిలో గొప్పగొప్ప ఫిరంగులమర్పబడియున్నవి. వీనిని తప్పించుకొని రేవుచొచ్చుట సులభసాధ్యముగాదు. ఇదిగాక రేవులదగ్గిర సముద్రమందంతటను జర్మను డిస్ట్రాయర్లు దాగియున్నవి. అంతియగాక మందుగనులు వెదజల్లబడియున్నవి. వీనిని తెలిసికొనుట కష్టసాధ్యము. రేవులోపల ప్రవేశింపయత్నించెడి ఇంగ్లీషునౌకలీకష్టముల తప్పించుకొనజాలవు. కనుక రేవులలోనుండు జర్మనునావలతో యుద్ధమొనర్చుట తగని కార్యమని వారూరకుండిరి. ఇంగ్లీషుయుద్ధనావలు గనులతాకి మునిగిన పిమ్మట వారినెదుర్కొనవచ్చునని జర్మనునౌకాబలము తలంచెను.

పదునైదవ ప్రకరణము

యుద్ధమునందు పాల్గొనుటకై హైందవరాకొమరులు తమతమ సైన్యములతో ఫ్రాంసునకు బయలుదేరిరి. మార్సేల్సునగరమున ఫ్రెంచిమహాజను లిండియనులకొసంగిన ఘనమగుస్వాగతము మనతుమన్నను మరపునకురాని యంశము. ఫ్రెంచివార లింతటియాతిథ్యపరులా యని హైందవు లాశ్చర్యనిమగ్నులైరి. ఫ్రెంచివారలు హైందవుల కెన్నియోసదుపాయము లొనర్చిరి. తమదేశమును రక్షించుటకరుదెంచిన రక్షకసైన్యమని మనహిందువులను వినుతించిరి. ఫలాదులకానుకలుగ నొసంగిరి. సుందరపుష్పచయము నొసంగి గౌరవించిరి. 1915 వ సంవత్సరమున మనహైందవసేనలు న్యూవుఛాపలీకడను, లాబస్సీకడను, లూసుకడను అమితపరాక్రమముతో బోరాడినవి. బెలిజియమునందలి వైప్రిసురంగమున విషవాయువులతో జర్మనులు జోరాడునాడు తన్నగరరక్షణార్థమై మనహైందవసేన లెంతేని సాయమొనర్చినవి. పంచమజార్జిచక్రవర్తి స్వయముగ ఫ్రాంసునగరమున కేగి భారతవీరుల సన్మానించి వారిపటాలము లిదివరకొనర్చిన వీరకర్మలవినుతించి వారికి నూతనోత్సాహమును గలిగించెను. ఎనుబదిసంవత్సరములకు పైబడిన కాంధహారు జెనరలగు లార్డురాబర్ట్సు సేనాని స్వయముగ ఫ్రాన్సునకేగి తనక్రింద హిందూదేశమున పనిచేసిన పదాతిదళముల కుత్సాహమును గల్పించి యుద్ధమున పాల్గొని యందలి చలికిదాళజాలకమృతినొందెను. తానెంతయోకాలము పనిచేసిన భారతసేనలమధ్య చనిపోవుటకంటె

యామహాసేనాని కోరదగినదేమియున్నది? అతడు హిందూసేనకు తండ్రివంటివాడు. తనపిల్లలమధ్య సతతముగ సురుల విడచినాడు. లార్డురాబర్ట్సును ప్రేమింపని భారతయోధుడులేడు. భారతసేన లోకప్రసిద్ధ పాశ్చాత్య రణరంగముల యందుమాత్రమే పాల్గొనియుండలేదు. జపానుబలగములు కైచేసుకొనుటకు మనహిందూసేనలు సాయపడినవి. హిందూదేశవాయవ్యమూలలను సంరక్షించుటయందును ఏడెనునగరసంరక్షణమందును సాయపడినవి భారతసేనలే. గల్లిపోలి, కుట్ యుద్ధములయందలి దురవస్థలను, బాగ్దాద్ జెరూసలేము యందలివిజయపరంపరలను మనభారతసేనలు సమముగనే యనుభవించి యశముగూర్చినవి. ఆఫ్రికాదేశమునమూడుసంవత్సరముల వరకు దక్షిణాఫ్రికాఆంగిలేయులతోగూడి జెర్మనుతూర్పు ఆఫ్రికావారితో బోరాడి జయముగాంచినది మనభారతవీరులే. అంతియగాక సముద్రనావలపై బనిచేయుటకేగిన బొంబాయి లస్కరులును, భారతకూలీదళమును యొనర్చిన సేవయపారము. భారతసోల్జరులు జబ్బుగానుండినపుడు డాక్టరులతని బరీక్షించి మందులిచ్చువారు. ఇంగ్లాండులో వికలాంగుల సంరక్షణకొఱకు బ్రైటను నగరమున నొకశాలనిర్మింపబడినది. దానిని ప్రతిదినముసార్వభౌముడే స్వయముగ తనిఖీయొనర్చుచువాడు. ఎచ్చట యుద్ధములు జరుగునో యచ్చట మహావేదనయుండకమానదు. కాని శైవాలినీ రెడ్ క్రాస్ దళము బాధితులపాలిటి కల్పతరువై యామహాసంగ్రామమున విలసిల్లినది. హిందూదేశము ఎనుబదిరెండుకోట్లరూపాయలను యుద్ధఋణమున కొసంగినది. 1917వ సంవత్సరమున 300000 మంది రిక్రూట్లను యుద్ధమునకు బంపినది. అదివరకున్న హిందూసైన్యము 160000. 1918 సనాటికి సయిన్యము 490000 వరకుపెరిగినది. రాజకుమార యశవంతసింహుని రెజిమెంటు (దళము)నందు గ భగదత్తసింగు, నాయక్ దర్వానుసింగనేగి, గంగాసింగు

[illegible] మొదలగు విఖ్యాతపురుషులుగలరు. అట్టివారికి నాయకత్వము వహించి దళమును గనుపుటకన్న యశవంతసింహునకు కోరదగినగౌరవమేమున్నది! వారెల్లరు ధైర్యహిమాచలులు. స్వామిభక్తిపరాయణులు. ఫ్రాంసునగరమును మొట్టమొదటచేరిన హైందవయుద్ధయోధులేకళము యశవంతసింహరాజకుమారునిదే. శైవాలినీ రెడ్ క్రాసు సంఘము వీరుఫ్రాంసుదేశముపై నడుగుబెట్టిన రెండుగంటలముప్పదియైదునిమిషములకు హావ్రెను చేరినది. జర్మనులప్పటికప్పుడే లీజు, విస్ నగరములబట్టుకొని మాన్సుప్రాను (కనుమగుండ) ఫ్రాంసుపై రానుండిరి. ఈవార్తను ఫ్రెంచిచారులవలన ఫ్రెంచియుద్ధాంగమంత్రి ఎం. మిల్లరాండుగారు తెలిసికొని వారిసేనానియగు ఫాకుతో నాలోచించి మాన్సు కనుమగుండ శత్రుసేనలు ఫ్రాంసుదేశమును ప్రవేశింపకుండ నిరువదినాలుగుగంటలు జర్మనుల నాపవలసినదని యశవంతసింహుని బ్రార్థించిరి. అందుల కారాజకుమారు డమందానందకందళిత హృదయారవిందుడై స్థలతత్త్వాదుల నెఱింగిన కొందరు ఫ్రెంచిభటుల గైకొని తనవేయిమంది నమ్మినభటదళముతో మాన్సుకనుమను రక్షింప నరిగెను. వెళ్లుటకు ముందతడు ఫ్రెంచియుద్ధాంగమంత్రితోడను సేనాధిపతి ఫాక్దొరతోడను "ఆర్యులారా! నావేయిమందిభటులలో నొక్కనిప్రాణమైనను మిగిలియుండునంతవరకు మాన్సుకనుమును జర్మనులు దాటజాలరని మీరు నిశ్చింతగనుండుడు. మాహైందవపటాలములు, బ్రిటిషుపటాలములు రేపుదయమునకుసరికి మీతీరముపై దిగగలవు. ఇందుకంతయు నాలసింపక వానిని వెంటబెట్టుకొని మాసహాయార్థము రాగోరెదను." అనివిన్నవించి తన్మిత్రురాలున్న శైవాలినీ రెడ్ క్రాస్ సంఘభవనమునకరిగి "మనోహరిణీ! నేనీయుత్కృష్టకార్యమునకై మాన్సుకనుమ రక్షణార్థమరుగుచున్నాను. చనిపోయెదనో నీనామస్మరణ చేయుచుండు మరణించెద. అటులైనచో నివిమొదలు కడసారి

వులు. బ్రతికియుండినయెడల నా పింపుడుపావురము నీకు ప్రతిదినము యుద్ధసంగతుల దెలుపుచుండును," అని తనహృదయేశ్వరికడ సెలవుగైకొని అత్యుత్సాహముతో తనదళమును మాన్సుకనుమకడకు గొంపోయి నిర్నిద్రజాగరూకుడై దానిని సంరక్షించుచుండెను. అతని దళమున కొలదిగ ఫ్రెంచిసైనికులును స్వల్పముగ నాంగ్లసైనికులును గూడగలరు.

లీజ్, విస్‌నగరవిజయములచే విజయోన్మత్తులై జర్మనులు సింహనాదములొనరించుచు మాన్సుకనుమగుండ ఫ్రాన్సుపై బడనరుదెంచుచుండిరి. జర్మనుసైన్యమెంతపెద్దదైనను ఆకనుమగుండ ఇరువదేసి మందికన్న నెక్కువవెడల్పుగల బారుపోజాలదు. అందువలన అల్పసైన్యావరివృతుడైనను యశవంతసింహుడు జర్మనుబ్రహ్మాండసైన్యమునకు జడియనక్కరలేదు. ఏలనన యాతడు తనవకిరువదమందితోడనే పోరవలసియుండును. హైందవవీరులు పొడసూపినజర్మనులనెల్లర కడతేర్చుచుండిరి. చంపినకొలది చీమలబారువలె జర్మనుసైన్యము ముందునకుచొచ్చుకొనివచ్చుచుండెను. ఇందుకృపారాముడొనరించిన త్యాగమత్యద్భుతము. సముద్రమువలె పొంగిపొరలివచ్చు నాజర్మను సేనామధ్యమున నొకఆంగ్లభటుడు సన్నిపోటు తగిలిపడియుండ తనప్రాణముపోవునని యైనభయపడక వారిమధ్యమున కరిగి యతనిని సురక్షితస్థానమునకు జేర్చినాడు. మేక్లియోడు అను బ్రిటిషుసైనికుడు ఒకహైందవసైనికుడు గుండుదెబ్బతిని రణరంగమున బడియుండ గుండ్లురివ్వురివ్వున నెగురుచుండలక్ష్యపెట్టక యతనికి కట్లుకట్టిరక్షించినాడు. అచ్చటకులభేదములులేవు. దేశభేదములులేవు. అంతఃహృదయమొక్కవిధముగ జర్మనువినాశనమందే కేంద్రీకృతమయియుండెను. రివ్వురివ్వున వర్షమువలెకురియుచున్న గుండ్లమధ్యమున నచంచలధైర్యముతో నిలువబడి తనసేనకాజ్ఞనిచ్చుచు వైరిసేనల లయ

కాలకాలునివలె యశవంతసింహుడు చెనుమాడుచుండెను. యశవంతసింహుని సేవక్షణక్షణమునకు దరిగిపోజొచ్చెను. ఇరువదినాలుగు గంటలాపినయెడల మిత్రమండలిసేనలరుదెంచునని యతడాశతోబోరాడుచుండెను.

బ్రిటనుదేశమునుండియు, హిందూదేశమునుండియు మరునాడు [illegible]యమున ఫ్రాంసుతీరములపయి నపారమగు మిత్రమండలిసేనలుదిగిన[illegible]. ఆజనులయానందమింతంతయనరాదు. ఫ్రెంచిస్త్రీలుపూలహారములవైచిరి. మాదేశమును గాపాడనరుదెంచిన రక్షకదేవతలని పొగడిరి. అన్నపానీయములకొఱతలేకుండనొసంగిరి. అప్పుడు పొలములన్నియు పంటలతోడను, పండ్లతోడను, పుష్పములతోడను అత్యంత మనోహరమై నయనానందమొనరించుచుండెను. జనులు శాంతిజీవనులయి హాయిగాకాలముగడపుచుండిరి. ఇంగ్లీషువారు ఎచ్చటపోరవలసియున్నది సర్‌జాన్‌ఫ్రెంచిగారికి తప్ప ఇతరులకు తెలియదు. సాంబ్రెనదిమీద ఫ్రెంచివారియెడమవైపున నున్నసైన్యమును రక్షించుటకు [illegible] బింబి—మాన్సు—కాండేయను ప్రదేశములకలుపుపంక్తిమీదికి పంపబడిరి. మాన్సులోయకడయుద్ధమొనర్పుటకుసర్ హొరాకేస్‌స్మిత్ డోరియనుగారు రెండవసయిన్యముతో నరిగిరి. అశ్వసేనాధిపతియగు ఆలన్బీగారి సేనరిజర్వులోన నుండునట్లును, ఎవరికెచ్చటసాయముగావలయుననిన నచ్చటికిపంపబడునట్లును నిర్దేశింపబడినది. బ్రిగేడియరు జనరలు సర్‌ఫిలిప్‌ఛాట్వుడ్‌గారి గుఱ్ఱపురౌతులు శత్రువుల జాడలదీయుటకు నియమింపబడిరి. ఈభాగమున నొకటిరెండు ఆర్మీకోరులకంటెను, ఒకఅశ్వసేన డివిజనుకంటెను హెచ్చుగాముట్టడికిజర్మనులు పంపరని ఫ్రెంచిసేనాధిపతి జోఫ్రెగారు ఇంగ్లీషుసర్వసేనాధిపతికిజెప్పియుండెను. ఆకాశవిమానములు, చెట్వుడ్‌గారి రౌతులునదేవర్తమానములనుదెచ్చిరి. అందువలనమాన్సువద్దనే ప్రచండయుద్ధము నెదుర్కొనవలసి వచ్చునని స్మిత్‌డోరియను స్థిరపర్చుకొనెను.

తనవార్త ప్రకారము రాజకుమారయశవంతసింహుడు ఇరువది నాలుగుగంటలు జర్మన్యసేనాప్రవాహము నాపగల్గినాడు. ఐదువందల మంది హైందవవీరభటులానాడు దివినలంకరించిరి. ఇంకనుమిత్రమండలి సేనలు పొడకట్టలేదు. రణమా మహాగంభీరముగ నెడతెగకుండ జరుగుచున్నది. అన్నహారములు పానీయములులేవు. అట్టియెడ నొక జర్మన్యుని రైఫిలునుండి విడలబడిన గుండొకటి యశవంతసింహుని భుజమునకు దగిలినది. అప్పుడు యశవంతసింహుడు పెద్దయెలుంగున "యశశ్శ్రీమదవతీలలామా! నావిధిని నేనెరవేర్చితిని. ఇరువదినాల్గుగంటలీమాన్సునుండి శత్రువులు రాకుండ కాపాడితిని. సేనలింకను రాలేదు. నేను రణస్థలినిబడిపోవుచున్నా"నని యాక్రందనముసర్చి నేలగూలెను. నాయకుడు భూమికొరగుటచేతను, తమసేన యత్యల్పమగుటచేతను, మిగిలినవారు నిరుత్సాహముతో నాయకునిచుట్టు గుమిగూడిరి. ఇంతలో జర్మన్యసేనావాహిని సముద్రతరంగములవలెవచ్చి మీదపడి భారతసేనలను బందీలుగ బట్టుకొనిరి. ఇంతలో స్మిత్ డోరి యను తనసైన్యముతో రణరంగమున బ్రత్యక్షమయ్యెను. కొంతసేపు ముందుగా నిర్ణీతసమయమున కరుదెంచియుండినయెడల మాన్సురణము విజయవంతముగ సాగియుండెడిది. కనుక గుండ జర్మన్యసేనయంతయు నీసేనలను వచ్చినయిచినది. ఉభయసేనలకు మాన్సుమైదానముల బ్రహ్మాండమగురణము సేకూరినది ఇరువదినిమిషములలో జర్మను ఫిరంగులువడగండ్లవలె విరామము లేకనాలుగుదినముల వరకుకురిసెను. ఈనాలుగుదినములునొక్కయంగుళము స్థలమునైననొసంగక బ్రిటిషుసేన యతిభయంకరముగ బోరాడియనేకవేల జర్మనులబరిమార్చెను. కాని బ్రిటిషువారికి గలిగిననష్టమపారము. బ్రిటిషుమిడిలుసెక్సురెజిమెంటులో 4000 మందికి యుద్ధానంతరము బ్రతికినవారు 200. జార్కురు పటాలములో 1700 మందికి 250

మంది తేలిరి. రాయలుస్కాట్సు, ఆర్గయిలు, [illegible] పటాలములు యీయుద్ధములో బాగుగదెబ్బతినెను. [illegible]లు నష్టమును పరకుచేయక పైకివచ్చుచుండగా "ఒక్కనికిముగ్గురైనచో యీజర్మనులచించిచెండాడగలము. ఒక్కనికిపదుగురైనచో మనము ట్లుపోరాడగలము" అనిమిత్రమండలిసేనలు దలంపమొదలి[illegible]. దీనినిబట్టి జర్మనుసేనలెంతయపారమైనవో యెఱుంగదగును.

ఆదివారమునాడు సాయంకాలము 3గంటలకింగ్లీషువారిస్థితి తారుమారగుచుండెను. అయిదుగంటలకింగ్లీషువారిమీదికి మూడు జర్మను కోరులు (కోరుఅనగా 42000)నడచుచున్నవని జెనరలు జోఫ్రీగారువార్తనంపిరి. ఇంగ్లీషువారిసైన్యమంతయు నేబదివేలు లేదు. ఫ్రెంచివారు వెనుకకు తగ్గుచున్నారుగావున మీరలువెళ్లిచేయుడని వర్తమానముందినది. వెంటనేవారలు వెనుకకుతగ్గమొదలిడిరి. వెనుకకుతగ్గుటయే యుద్ధముచేయుటకన్న చాలకష్టసాధ్యమయినపని. ఆపనినిచాకచక్యముగ నొనరించి మనఆంగిలేయులు శాశ్వతయశమునకు పాలయిరి. వెనుకకుతగ్గుటయన పిక్కబలముజూపి పరుగెత్తుటకాదు. యుద్ధముచేయుచునే శత్రువులు పైబడకుండ వెనుకకుతగ్గవలయును. పదాతులనశ్వసేన మోసముగలుగకుండ రక్షింపవలయును. అనేకములు ఫిరంగులను, మందుగుండ్లను, భోజనపదార్థములను ఇతరయుద్ధపరికరములను దీసుకొనిపోవలయును. మోసికొనిపోలేనిఫిరంగుల బాడుచేసి పోవలయును. అనవసరమయిన గుఱ్ఱములను, వస్తువులను శత్రువులకు ధైర్యముతో జూపుచున్నట్లుచూపి తగ్గవలయుననుట ముఖ్యాశయము. 26 వ తేదీని జర్మనుకోరులు వెనుదగ్గుచున్న బ్రిటిషుసేనపైబడి చాలమందిని ఖైదీలుగ బట్టుకొనిపోయిరి.

అట్లుపట్టుకొనిపోయిన వేలకొలది ఖైదీలను బెల్జియముదేశమునందలి లీజనగరములోని మొకబయలునందుంచి వారిమట్టునుపక్రి

ముండ్లతీగెలదడిలోపల్లి బలిమయిన విద్యుచ్ఛక్తిని బ్రవేశపెట్టి ద్వారము కడనిరువదిమంది జర్మనులకాపలాయుంచిరి.

యశవంతసింహుడు దెబ్బతిననాడే గాని చనిపోవలేదు. యశవంతసింహునును అతనియనుచరులు లీజ్‌బయలునందలి ఎలక్ట్రిక్ జెయిలునందె బందీకృతులయియుండిరి. అదనుచూచుకొని తనయవస్థనంతయు లిఖించితానెచ్చట నున్నదియు, ఎట్టిస్థితియందున్నది యువిశదముగవ్రాసి జేబులోనిపెంపుడు పావురముమెడకుకట్టి యశవంతసింహుడు దానినివదలెను. ఆహారావతంసము తిన్నగప్రయాణమొనర్చి శయిగలీసిరెడ్‌క్రాసు సంఘభవనమును బ్రవేశించి యశశ్వతీభాయి చేతిపయివ్రాలినది. యశశ్వతీభాయి కడకన్నదగుచుండినందున తనప్రియునకేమికీడువాడినదోయని మిక్కిలివిచారించుచుండెను. పారావతమును గాంచినంతనే దానినిముద్దులాడితగిన యుపాహారముల గొసగి, యుత్తరమును పఠించి తన జీవితేశ్వరునకు వాటిల్లినయాపదకెంతయుకుంది యాతనికష్టములబాప సమకట్టితన చార్జీని సహాయవైద్యోద్యోగిని కప్పజెప్పి తనముద్దులగుఱ్ఱముపంచకళ్యాణినెక్కి, అయిదు రివాల్వరులగుప్తపరచి యశ్వరాజమును దాయించెను. ఆయువనాశ్వము తనయజమాని యాతురతనుగ్రహించినదోయన వాయువేగమనోవేగముల బరువెత్తినది. సుస్థిరముగదానిపయి గూర్చుండియశశ్వతీభాయి తనయశ్వారోహణనైపుణ్యమును బ్రదర్శించుచు తనమనోహరుని విడుదలకుపన్నాగంబుల బన్నుచుండెను. ఎట్టకేలకులీజునగరప్రాంతోద్యానవనమునుజేరి యందొకకుటీరమునున్న దంపతులకు ధనమొసంగి తనగుఱ్ఱమును జాగ్రత్తపరుపవలసినదని వారికొప్పజెప్పితానొక నాట్యసుందరివేషమును దాల్చి పాటల బాడుకొనుచు వెళ్లుచుండెను. లీజనగరమున బందీలకాపలకై యుంచబడిన యిరువదిమంది జర్మనుసయినికులు తప్పమిగిలినజర్మను సేనయంతయుమాన్సురణరంగమున కేగి

నది. సాహసించియెవ్వరును విద్యుత్ప్రసారితమగు ముండ్లతీగెలనుదాటజాలరు. ఒకరిద్దరుసాహసికులు యత్నించి క్షణము జముపీటికతిథులయిరి. అందువలనజర్మను ద్వారరక్షకులునిర్భీతిగ ద్వారముకడనుండిరి.

యశశ్వతీభాయితాను లీజునగరమునకు వచ్చుటయు తానెట్లు వారినెల్లర విడిపింప నిశ్చయించినదియును వ్రాసికపోతముమెడకుగట్టి దానిని విడచినది. అదియశవంతసింహుడు చూచుకొని తనమిత్రులకు దెలిపివారినెల్లర విడుదల కాయత్తపరచెను. యశశ్వతీభాయిమంచి సారాయిబుడ్లనొకడజనుకొని వానినమ్ముదానివలె యీబందిఖానా కడకరుదెంచి యతిస్వల్పఖరీదునకు వానిని జర్మనుద్వారరక్షకుల కిచ్చినది. వారలుతప్పత్రాగి "పిల్లానీవాడగలవా?" యనిన వల్లెయనియానారీశిరోవతంసము తన జగన్మోహనమయిన భారతనాట్యమొనర్ప నారముక్కడి జర్మనులు తబ్బిబ్బులయి "సహ్వారే! మనమెన్నినాట్యముల గాంచితిమిగాదు. ఇదిఎంతబాగున్నది," యనిమైమరచియుండ "జయశంకర్ హరహరమహాదేవు" అనిఅయిదువందలభటులతో ద్వారముపయికురికి యశవంతసింహుడు తనప్రియురాలిని గలిసికొనెను. వెంటనే యామె తానుగొనివచ్చిన పిస్తోలులనీయ వానితో ద్వారరక్షకులనందరిని యమమందిరమునకంపి యాశరదిందువదనను గౌగలించుకొని మసలగక్షించియంగనావతంసముని తక్కుంగలవేలకొలది ఖయిదీలకు దెల్పి యామెనువారెల్ల నుగ్గడింప జయజయధ్వానంబుల జర్మను ఆయుధాగారములపయిబడి యందలి ఆయుధములను మందుగుండును దోచుకొని యుద్ధమునకు పయనమయిరి. వారుమహావేగమున నడమార్నేకడ మిత్రమండలిని వెనుదరుముచున్న జర్మనుకోరుల బరికించి వెనుకవయిపు ముట్టడించివారి శతఘ్నికానిచయమును, మందుగుండును, ఆహారపదార్థములను కొల్లగొట్టిరి. ఈయుద్ధమునకొనని పత్రికల

సాహాయ్యమువలన మిత్రమండలనయిస్యము మహోత్సాహముగలదై జర్మను సైన్యముపై మార్నెవద్ద గవిసెను. అచ్చటప్రచండయుద్ధముజరిగినది. ఆల్లెన్బిగారియశ్వసేన సమయమునకు యుద్ధరంగమునకరుదెంచినది. ఫ్రెంచివారు బల్లెములతో శత్రువుల బారదోలుచుండిరి. బ్రిటిషుఅశ్వసేనముందు జర్మనుఅశ్వసేనచాలకపోయెను. ప్యారిసుకిరువదిమయిళ్ళదూరమున నీయుద్ధము జరిగినది. చాలమంది జర్మనులు ఖయిదీలుగ బట్టుకొనబడిరి. జర్మనులప్రయత్నము మార్నెనదినిదాటి ప్యారీసుకు మార్గమేర్పరచుకొనవలయునని యొక్కచోట పదునారుపర్యాయములు దాటయత్నించిరి. ఫ్రెంచిఫిరంగులన్నిచోటులలోను వారితాత్కాలికవంతెనలబాడుచేసి వారిమనోరథమును సాగనీయలేదు. ఒక్కపంచదారకర్మాగారము వద్ద 2000 మంది జర్మనులలో 200 మంది బ్రతుకగల్గిరి. ఒక్క జర్మనుకదకములో 6000 పీనుగులు లెక్కింపబడినవి. జర్మనులకీయుద్ధములో యశ్వంతసింహునిమూలమున మందుగుండు కరవయ్యెను. వారికొరకయివచ్చుచున్న మితిలేనిఫిరంగిగుండ్లబండ్లను క్రీప్ఎస్ వాయిలోయివద్ద యశవంతసింహుడెదుర్కొని పరశురామప్రీతి యొనర్చెను.

మార్నెకు సమీపముననున్న ఎస్టర్లెగ్రామకాఫీదుకాణదారుని యిరువదిసంవత్సరముల చెల్లెలు జర్మనుయుద్యోగియొక్క కామమునకు వశమగుటకు తిరస్కరించినందున చంపబడినది. ఈదుర్మార్గులనందరిని తరువాతవచ్చిన ఫ్రెంచిసేనచంపి పగతీర్చుకొనినది. ఇచ్చటనే జర్మనులు 3000 బుడ్లు అత్యుత్తమసారాయిని దొంగిలించి రాక్షసులవలె త్రాగిరి. ఒకతప్పించుకొనిన ఫ్రెంచియొద్ద 18 మంది జర్మనులపొడిచి చంపినపిమ్మట సెజెన్నెవద్ద చంపబడెను. యశవంతసింహుడు జర్మనుకాహారము తెచ్చుబండ్లను దాటికొట్టి దోచుకొనెను. అందువలన

జర్మనులు పచ్చిఉర్లగడ్డలను దేనినిబట్టినదానిని తినవలసివచ్చినది. సెప్టెంబరు 10 వ తేదీని మార్నెవద్దనిలువలేక జర్మనుసేన ప్యారీసుపట్టుకొను యాశవదలుకొని నిక్కబలమునుజూపి పరువెత్తిరి. జర్మనులు మార్గమధ్యమందనేక సామానులను బూట్సుమొదలగు పెద్దఫిరంగులవరకును వదలివెళ్ళిరి.

ఈమార్నెమహావిజయమునకు కారకులయిన యశశ్వతీభాయి యశవంతసింహులను మిత్రమండలిసేన యూరేగించి గొప్పయుత్సవము చేసిరి. మరు[illegible]దివరలో మానకడతగిలిన ఎడమజబ్బదెబ్బ మోపుచేయుటచేత యశవంతసింహునకు తీవ్రజ్వరమువచ్చినది. పెద్దడాక్టరులదరించి ఎక్సరేతో పరీక్షించి యింకను గుండుముక్కయొకటి జబ్బలోనున్నదని ఆపరేషనుయొనరించి దానినితీసివైచి కట్టుగట్టి యశశ్వతీభాయికప్పజెప్పి వెళ్ళిపోయిరి. రాత్రియంతయు యశశ్వతీభాయి కంటిపై రెప్పవేయకయే మేల్కొని మనోనాథునకు సపర్యలజేయుచు వేళకు మందులిచ్చుచుండెను. ఆమె ప్రాణేశ్వరునికొరకై నిద్రాహారముల లెక్కచేయలేదు. “శత్రుసేనల జంపుము. పొడువుము” అని యశవంతసింహుడు పలవరించుచుండెను. తెల్లవారునప్పటికి జ్వరము శాంతించినది. డాక్టరులు గండముదాటినదని సెలవిచ్చిరి.

దుర్జయసింహుడు విక్టోరియాక్రాసును సంపాదించి లంపాలతవంటి తన్వంగియగు యశశ్వతీభాయిని పరిణయమాడవలయునన్న యాశతో యుద్ధరంగమున కరుదెంచినాడు. చిన్నపిల్లల డబాయించి తనయాటలసాగించుకొనుటకిది రాజకుమారకళాశాలకాదు. ఇది కదనరంగము. అతని గజబలము పాశ్చాత్యయుద్ధరంగములయందు నిజముగ నిరుపయోగమే. అతనికి విక్టోరియాక్రాసు లభించుసూత్రమెద్దియును గన్పడలేదు. ఎక్కడెక్కడవిన్నను యశవంతసింహుని పొగడ్తలే. అవియతనికి కర్ణకఠోరమై హృదయశల్యములై [illegible]

చివరకు విక్టోరియాక్రాసు యశవంతసింహుని పాలబడునని యాతడూ
హించెను. చిన్నప్పటినుండి తన ప్రతిబలశత్రువగు యశవంతసింహుడు తన మనోహారిణిని యశశ్వతీభాయిని పరిణయమాడుట యతనికి భరింపరాని వేదనను సమకూర్చెను. ఆసంగతి తలపునకువచ్చినపుడెల్ల యాతడు పండ్లుపటపటకొఱుకుచుండెను. ఎట్లయిన యశవంతసింహుని తుదముట్టింపవలయునన్న దురాలోచన యతనిమనసున నుద్భవించినది. తోడనే యాతడొక పన్నాగమును బన్నెను. శైవాలినీరెడ్ క్రాసుభవనమున జ్వరముచే యశవంతసింహుడు బాధపడుచున్నాడని దుర్జయసింహుడెఱింగి యందలిపరిచారికలలో నొక్కరితయగు జానకీత్రిపతి యనునామెను బిలచి యిట్లనియెను. "అంగనాశిరోవతంసమా! కష్టభూయిష్టమైన యీనర్సుపని, జుగుప్సాకరమగు నీనర్సుపనికి నీవెట్లొప్పుకొంటివి? చిగురుటాకులంబోలు నీకోమలకరాంగుళులీ నీచపుపనులకు తగవుగదా?" యనిన నాయబల యతనికిట్లనియెను. "అయ్యా! మాదేశమున భుక్తిగడవక పరదేశములకువచ్చి యిట్టి జుగుప్సాకరమగు పనికొప్పుకొందునా? నేను బీదవనితను పొట్టగడవవలయునుగదా?" యనిన యామెయందెంతయో కనికరముగలవానియట్టుల దుర్జయసింహుడిట్లనియె "లలనారత్నమా! నిన్నుజూచిన నాకు జాలికలుగుచున్నది. నీదారిద్ర్యమును బాపెదను. నీవలన నొక్కచిన్నపనిమాత్రము కావలసియున్నది. ఇదిగో ఈయనర్ఘమణిహారమును గాంచితివా? ఇది యిరువదియైదువేలు కిమ్మతుచేయును. దీనిని నీకిచ్చెదను, చేయవలసిన పనిజెప్పెదను, సావధానమనస్కవై వినుము. రేపుఆసుపత్రిమ్యాట్రీ నీవంకరుదెంచినపుడు యశవంతసింహునికీవిషమును మందులోగలిపి యిమ్ము. జ్వరబాధచే నాతడు మడసినాడని యెల్లరు తలంతురు. నీయందెట్టియనుమానమునుండదు. ఈరత్నహారములో నీదారిద్ర్య మంతరించును. గొప్పధనవంతురాలవై యభీష్టవరునిబడసి పుత్రపౌత్రా

భివృద్ధిగాంచవచ్చును" అనిపల్కిన ద్రవ్యాశచే నామెయతని కుట్రకొప్పుకొనినది. జానకీత్రిపతి సాధారణముగా చెడ్డయువతిగాదు. కాని దారిద్ర్యమెట్టివారినైన నెంతస్థితికి దెచ్చునో చూచితిరా! ద్రవ్యమునకు వశుడుగానివాడు లేడు. జగమంతయు ద్రవ్యమునకువశ్యమై యెట్లాడించిన నట్లాడుచున్నది. నాథునిచేయిజూచుచు యశశ్వతీభాయి జానకీత్రిపతి నిమందుతెమ్మనినది. జానకీత్రిపతి మందుగ్లాసునందువిషముమిళితమొనరించి యశవంతసింహునకీయ యతనిపడకకడకుదెచ్చినది. అదివరకెప్పుడు నిట్టిదుష్కార్యములయందారితేరియుండని జానకీత్రిపతిహస్తములు కంపింపసాగినవి. సూక్ష్మదృష్టిగల యశశ్వతీభాయి యీమార్పునామెయందుగాంచి రిచ్చవడి యాగ్లాసునుగైకొని డాక్టరుపరీక్షయందారితేరినదగుట యనుమానమునొంది రూక్షణేక్షణముల నాచాయతో నిట్లనియె "జానకీత్రిపతీ! నాకీమందనుమానాస్పదమై యొప్పుచున్నయది. దీనిని తత్క్షణము నీవునాయెదుట త్రాగెదవా లేకున్న నీపిస్తోలుతో నిన్ను యమపురికంపనా" యని యడిగి పిస్తోలు నెదకుగురిపెట్ట నాయువతి తనపాపమునకుతగిన ప్రాయశ్చిత్తముగానున్నదనియెంచి యాగ్లాసునందలియౌషధమును ద్రాగి విలవిల దన్నుకొనజొచ్చెను. అప్పుడాయంగన తనపాపములకు పశ్చాత్తప్తమునొంది యశశ్వతీభాయినిపిలచి "అమ్మా! నేనింక చాలసేపుబ్రతుకను. నాచెప్పునది వ్రాసుకొనుడన యశశ్వతీభాయి తత్క్షణము బ్రిటిషుకాంసలుకు కబురంపి యతనిసమక్షమున నామె మరణవాఙ్మూలమును గైకొనెను. జానకీత్రిపతియిట్లని చెప్పదొడంగినది. "తల్లీ! యశశ్వతీభాయి! శైశవమున్నలచే నొంటరిగ దిక్కులేకవిడువబడిన దిక్కుమాలిన నన్ను మిషనరీయనాథశరణాలయమున బెంచి పెద్దజేసి విద్యాబుద్ధులగఱపి నర్సుపనినిప్పించితిరి. నేనంతటితో తృప్తినందియుండవలసినది. అట్లయినయెడల నాకిహపరంబులరెండింటను గతులుండియుండును కాని నాపాలిటి

శనివలె, నాశోధనదేవతవలె దుర్జయసింహునకు నిన్నుదాపురించి రత్నహారమిచ్చెదనని భ్రమపెట్టి యశోవంతసింహుని జంపఁబోత్సాహించినాను. ధనపిశాచమువహించిన నేను యువతీజనమన్మథుఁడగు యశోవంతసింహుని— సామ్రాజ్యరక్షకుఁడగు యశోవంతసింహుని— నాపోషణకర్తగుచున్న పెనిమిటియగు యశోవంతసింహుని— యశోవిశాలుఁడై సమస్తపయనిశానికాయములచేత భళీయనిపించుకొన్న యశోవంతసింహుని— కడతేర్చుటకయి యీమందుగ్లాసున విషము మిళితమొనరించి తెచ్చితిని. కాని నీనిశితప్రజ్ఞవలన— నీధీవిశాలత్వమువలన— నీసునిశితవీక్షణానయిపుణ్యము— నాకపటతంత్రముబయల్పడి— నాదుష్టచేష్టలకు— నామతిమాలినతనమునకు— నాదురాశాపిశాచమునకు— నేనాహుతిరాలనయి యిదె నరకమునకుఁబోవుచున్నాను. తల్లీ క్షమింపుము," అని తనమరణవాఙ్మూలమునయి సంతకమొనరించినది. బ్రిటీషుకాన్సలు హామిల్టను సాక్షిసంతకమొనరించినాడు. అప్పుడు యశశ్వతియయి మరణించుచున్న జానకీత్రిపతిశిరమును తనతొడపయిబెట్టుకొని కన్నుల నశ్రుకణంబులురాల "సుదతీ! చింతింపకుము. నిన్ను నేను మనస్ఫూర్తిగ క్షమియించితిని. ఈయశోవంతసింహుఁడుగూడ నిన్నుక్షమింపగలఁడు. మేముక్షమించినపిమ్మట తప్పకుండ నీవు స్వర్గమునకేయేగగలదానవు. పాపకార్యములు దాగవుసుమా! నీచావునకు నీవొకవిధముగ కారకురాలవయినందులకు చింతిలుచున్నదానను. అయినను ఎవరొనర్చినపనికి వారనుభవింపకతప్పదు గదా? అయినను చింతమాని శ్రీపతిపదారవిందముల భజించి ఖట్వాంగునివలె మోక్షసామ్రాజ్యమందుము" అని యాచాననసునయించెను. కొంతసేపటికి జానకిత్రిపతి దేహమునుండి ప్రాణవాయువులు వెలువడిపోయినవి. యశోవంతసింహుని చంపింపయత్నించెనను నేరముపయి దుర్జయసింహుఁడు పట్టుకొనబడి కారాగారమునందుంచబడెను.

*

పదునారవ ప్రకరణము

ఎన్నికష్టములు వచ్చినను జంకక తలపెట్టిన పనిచేయుటయే ధైర్యంబనఁబడును. దీనినే మనోబలమనియు చెప్పుదురు. శరీరబలము లేకపోయినను మనోబలముండినయెడల మనముతలంచుకొనిన కార్యములన్నియు చేయఁగలిగియేయుందుము. ఈమనోబలమన్నివేళల యందునుండదు. మనముచేయఁదలంచుపని మంచిదైనప్పుడే మనకు మనోబలముండును. అప్పుడేమనకెన్ని యడ్డంకులు గల్గినను వానినిగమనింపక మనముపనిచేయుచుపోనెదము. చెడ్డకార్యములు సేయువట్ల పరులు నిందింతురను భయమొకవంకను, పాపకార్యమొనరించుచుంటిమిగదా యను విచారమొకవయిపునను మనలబట్టి బాధించుచుండుటవలన మనోబలముండఁదు. తామొనరించునది పాపకార్యమని జర్మనులెఱుంగుదురు. సత్కార్యము చేయువారికుండు మనోబలము వారికెట్లుండగలదు? తామొనరించునది ధర్మకార్యమనియు, దీనులగు బెల్జియనుల రక్షించుట తమవిధియనియు తెలిసి యాంగ్లేయులు యుద్ధమునకుదిగిరి. రాక్షసులభంగి తమదేశమును దోచుకొని, స్వాతంత్ర్యమును నాశనం బొనరించి, మానమునకు భంగమొనరింప జర్మనులువచ్చిరనియు, ఎప్పుడో యొకప్పుడు పుట్టినజీవియెల్ల గిట్టవలసినదేగనుక దేశసంరక్షణార్థమసువులదొఱంగి వీరస్వర్గమునందుటయే యుత్తమమనియు, జర్మను పాతకులకు సేవకులగుటకన్న ప్రాణత్యాగమేయుత్తమమనియు, పరాసువారు బెల్జియమువారలు పట్టుదలతో యుద్ధమొనరించిరి. ఇట్టిసందర్భము సంభవించిన మనోబలము జర్మనుల కెట్లుండును? లీజ్, ఆంట్వర్పుకోటలలో యుద్ధమొనర్చిన బెల్జియనువీరులకు చేయెత్తినమస్కరింపని వాఁడొక్కఁడేనియుండునా? శత్రువులగ్నివర్షము కురిపించుచుండినను దా

నినలక్ష్యపరచి యున్నచోటును వదిలిపోకుండుటయే స్థైర్యము. ఇదిభారతసయిన్యమునకు గలముఖ్యసద్గుణములలోనొక్కటి. అనేకపర్యాయములు హిందూసయిన్యము వర్షమువలెకురియుచున్న ఫిరంగిగుండ్లమధ్యకరిగి శత్రుశతఘ్నికానిచయమునుబట్టుకొని శాశ్వతయశమునుగాంచినది. జర్మనుసయిన్యమునకు మిత్రమండలి సయిన్యమునకును యుత్సాహమున చాలభేదమున్నది. ప్రతియీడువచ్చిన పురుషుడెను సయిన్యములోజేరి యుద్ధమునేర్చుకొనవలయుననుచట్టము జర్మనీలో నమలునందుండుటకతన జర్మనుసయిన్యములోని వారనేకులు నిర్బంధముగ దానిలోచేరియున్నారు. ఇట్టిచట్టమును, నిర్బంధమును ఆంగ్లేయులలో లేనికతమున యుద్ధముచేయుట యందెవరెవరి కిష్టముగలదో వారలే చేరియున్నారు. ఇట్టియుత్సాహములేక "భగవంతుడా! నానొసటనీవ్రాత వ్రాసితివేమి? నన్నుయుద్ధముచేయుమని బలవంతపెట్టుచున్నారు. నాకిష్టమయిన సేద్యము, వ్యాపారము మొదలగువానిని వదలుకొని దీనిలోనికి రావలసివచ్చినది" యనియనుకొనుజర్మను సయినికులు స్వాతంత్ర్యసంరక్షణార్థముధర్మసంస్థాపనార్థముప్రాణములకు తెగించిపోరాడు మిత్రమండలి సేనను జయింపగలరా? అనికలలోనిమాట.

అంతకంతకు మిత్రమండలిసయిన్యము వృద్ధికాజొచ్చినది. రాజప్రతినిధిగారు 75000 మందికలిగిన రెండవదళమును ఫ్రాన్సుకు సర్ జేమ్సువిల్కాక్సుగారి నాయకత్వముక్రింద బంపిరి. మార్సెయిల్సు నగరములోదిగి "లామార్సెయిల్సు అను ఫ్రెంచిగీతమును వీధులలోనడచుచున్న బెలూచీసయినికులు బ్యాండుమీదపాడినప్పుడు ఫ్రెంచివారానందముతో గంతులువైచిరి. వీరిసంసారములకుసహాయార్థమై రాజప్రతినిధియొక కోటిరూపాయలవసూలు పరచిరి. రణరంగమున కులవిధుల ప్రకారముభోజన సదుపాయము లేర్పఱచబడెను. వీరికి [illegible]దేశమునుండి భోజనసామగ్రి పంపబడినది. సైన్య

శాల లున్నప్రదేశములలో గట్టబడినవి. వీరికి కావలసిన వస్తువుల సమకూర్పుటకయి గ్రేటు బ్రిటనునందు కొన్ని నిధులేర్పరుపబడినవి.

చేతులు చేతులు కలిపి బల్లెముల నుపయోగించునప్పుడొక భారతీయ సైనికునికి పదిమందిజార్మణ్య సయినికులయిన చాలరని జర్మనులీయుద్ధములో ననుభవము మీద తెలిసికొనగలిగిరి. భారతీయ దళముల చేచాలచోట్లనోడింపబడుటజర్మనుల కెంతయుసిగ్గులచేటై యుండుటయు ఇండియనులతో బాహాబాహియుద్ధము కేవలమునుసాధ్యమని జార్మణ్యులు సిగ్గుపడజొచ్చిరి. ఇండియనులు విరివిగా నవంబరు మాసమునుండి ప్రవేశపెట్టబడిరి. వారిసాహస పరాక్రమముల గొనియాడుచు సర్ జాను ఫ్రెంచిగారే వార్తాపత్రికలను వ్రాసియుండిరి. ప్రాణములపయి వారికెంతయలక్ష్యమో స్వయముగా కనులారగాంచి వార్తాపత్రికావిలేఖరులు వ్రాసిరి. కొన్నిమాసములలో రాజప్రతినిధిగారు 125000 మంది భారతీయ సయినికులను మరలఫ్రాన్సునకు బంపిరి. నవంబరు యిరువదియవతేదిని బికనీరుపటాలమువలన డెబ్బది మంది బెడూయినులు చంపబడిరి.

"నేను చూచినంతవరకుభారతీయులు క్రొత్తభూమి[illegible] క్రొత్త పద్ధతుల ప్రకారము పోరాడవలసి వచ్చినను తమగొప్పకీర్తిని నిలుపుకొనుచున్నారు" అనిజెనరలు ఫ్రెంచిగారు యుద్ధాంగ మంత్రిపేర వ్రాసియుండిరి. "మొట్టమొదట మనయిండియను సేనకుశౌర్యము కలదా యనినీచముగా చూచితిమి. ఇప్పుడాయభిప్రాయమును మార్చుకొనవలయును. వారిదెబ్బలకు మనము తాళజాలము. వారుమనపయిన ఆకాశముపగులునట్లరచుచుపడిరి. వారిఅరపులముందర మాహుర్రేఅను కేకలు పసిబిడ్డలయార్పులయినవి. పిల్లులవలె భారతసయినికులు [illegible] దూరిమనజర్మను సయినికుల[illegible]చిరి"

యుని యొకజర్మను చరిత్రకారుడు వ్రాసియున్నాడు. ఇయ్యది ఫ్రాంకుఫర్టర్ జయిటంగు యనుజర్మను పత్రిక యందలిఖింపబడినది.

ఐరోపామహాసంగ్రామ మారంభమైనప్పుడు అమెరికాదేశమునందలి యునైటెడు స్టేట్సు ప్రెసిడెంటుగారగు విల్సనుమహాశయుడు తటస్థముగానుండెను. ఎప్పటికైన అమెరికాయే శాంతిస్థాపకులగునని యతనియాశయము. ఐరోపాయుద్ధమునందు పాల్గొనకున్నందుల కమెరికనులు తమ్ము తామభినందించుకొనిరి. యూరపులోని యేయితర రాజ్యాంగదము వారుగాని మావిషయములో కలగజేసికొనరాదు. వారి విషయములలో మేము జోక్యము బుచ్చుకొనము. అని అమెరికనులనిరి. అంతియగాక బెల్జియమునకు చాలదూరమున నమెరికా యున్నది. అందువలన తమకననస జోక్యమెందులకని అమెరికా యుద్ధమున పాల్గొనలేదు. యుద్ధము సర్వానర్థదాయకమని అమెరికనులెంచి శాంతినే కోరుచుండిరి. బెల్జియముపై జర్మనులు దాడివెడలినందుల కమెరికా ప్రెసిడెంటు జర్మనీనిమందలించుట యతనివిధి. కొంతమంది బెల్జియను రాయబారులమెరికాకేగి వారి ప్రెసిడెంటగు డాక్టరు వుడ్రోవిల్సను మహాశయుని దర్శించి తమ యగచాట్లవిన్నవించి సాయమొనరింపవలసినదని వేడుకొనిరి. కాని తటస్థముగనుండ నిర్ణయించుకొన్న అమెరికా ప్రెసిడెంటు వలసవారేమియు నోదార్పబడలేదు. సముద్రముపై ప్రయాణమొనర్చు ప్రతిఅమెరికను వర్తకపడవను బ్రిటీషునౌకాదళాధిపతియాపి యందుజర్మనులకేమియు నాహారమందుగుండుసామానులు మొదలయినవి వెళ్లుటలేదుగదా యని తనిఖీయొనర్చుచుండెను. అందులకు అమెరికను ప్రెసిడెంటు విల్సను కుపితుడై బ్రిటీషువారిపేర యట్లొనర్పరాదనియొకలేఖనువ్రాసెను. 1915 వసంవత్సరము మే నెల 7వ తారీఖున ఒక జర్మను సబుమెరయిను యొకపెద్ద ప్యాసింజరు స్టీమరు న్యూయార్కునగరమునుంచి లివర్పూలునకు

ప్రయాణమగుచుండ ముంచివైచెను. అయ్యది అమెరికావారిది. పండ్రెండువందలమంది అమెరికాయువతులు బాలురు పౌరులు సముద్రగర్భమునబడి తుడసిరి. ఇప్పుడైన నమెరికామిత్రమండలి పక్షముచేరునని యందరునెంచిరి. కాని అమెరికా ప్రెసిడెంటువిల్సను జర్మనీవారి పేర నొకఘాటయినయుత్తరము మాత్రము వ్రాసియూరకుండెను. 1916 అమెరికాదేశపు ప్రెసిడెంటు పదవిఖాళీయై మరల యెన్నికలు జరిగినవి. యుద్ధమున పాల్గొనకుండ దేశమును సంరక్షించిన మహానాయకుడగు వుడ్రోవిల్సను మహాశయుడే మరల ప్రెసిడెంటయ్యెను. విల్సను మరల యధ్యక్షుడయ్యెనన్నవార్త జర్మనువారెరింగి మిక్కిలి యానంద పడిరి. పలువురు యతడు జాబులమొనగాడు మాత్రమే ని వారెంచిరి.

జర్మను లంతకంతకు ధైర్యము హెచ్చి యేదేశపుటోడలు బ్రిటిషుద్వీపముల సమీపించినను ముంచివైచెదమని బహిరంగముగ చాటించిరి. దానితో శాంతిమూర్తి యగు వుడ్రోవిల్సను మహాశయుడు రౌద్రమూర్తియైనాడు. శాంతవంతులకు కోపము రానంతవరకునేగాని వచ్చినదా వారు లయకాల రుద్రులే.

ధనము మనుష్యులను మిత్రమండలికి యమెరికా బాగుగా సప్లయియొనర్చినది. మందుగుండు సామానుగూడ చాల అమెరికానుండి వచ్చినది. మార్నేయుద్ధము తరువాత మిత్రమండలి కన్నిచోటులను విజయములే. అమెరికాగలసిన తరువాత యిక జర్మనులకు విజయమునందాశ పూర్తిగ పోయినది.

మిత్రమండలి యొకగొప్పసభ యొనర్చి ప్రెసిడెంటువిల్సనుగారు నిర్ణయించిన 14 సంధిసూత్రములను జర్మనీకి రాయబారమంపిరి. డెబ్బదిరెండుగంటలలో జర్మనీ ఆర్మిస్టిసు (తాత్కాలికసంధి) కొప్పుకొననియెడల జర్మనురాజ్యమును నాశనమొనర్చెదమని వారు వార్త నంపిరి. సంధివిషయము [illegible] ను ముప్పదియైదు, అందులో పదునా

లుగు ముఖ్యమయినవి. అందులో ముఖ్యతమయినవి నేనిందు పేర్కొ-
నుచున్నాను.

1. జర్మనులు 5000 హాలిజరిశతఘ్నులు (కోటల బగుల కొట్టుటకై పెద్దఫిరంగిబండ్లు) మిత్రమండలి వారి కీయ వలయును.
2. జర్మనులు 30000 మెషీను తుపాకులు మిత్రమండలికి నొసగవలయును.
3. జర్మను రైనునది ప్రాంతమువరకుగల భూమిని ఖాళీ యొనర్చి వెడలిపోవలయును. అందలి కోటలను మిత్రమండలి కప్పజెప్పవలయును.
4. ఐదువేల రైలుస్టీమింజనులను ఒకలక్ష యేబదివేల రైలుపెట్టెలను మిత్రమండలివారి కిచ్చివేయవలెను.
5. రెండువేల జప్లిను వాయువిమానముల నీయవలెను.
6. డెబ్బదినాల్గు యుద్ధనౌకలు నీయవలెను.
7. సబ్మెరైనుల నాశనమొనర్పవలెను.
8. మిగిలిన నౌకలపయి మిత్రమండలివారి తనిఖీ యుండవలెను.
9. జర్మనులు పట్టుకొన్న ఖైదీల నందఱిని విడుదలచేయవలెను.

జర్మనీ రాజు విలియం కెయిజరు తన దురవస్థను చింతించుచు బ్రాహ్మణశాపము జ్ఞప్తికిరాగా "ఔరా! బ్రాహ్మణు డెంతటి వాక్సుద్ధి గలవాడు! ఆబ్రాహ్మణ హత్యయే నన్నిటుల పదభ్రష్టు నొనర్చినది. లేకున్న సమరమునకు నే నొనర్చిన యపారకృషి [illegible] అపజయము గల్గుట యేమి? బ్రాహ్మణ శాపము గాకున్న అన్ని వైపుల నపజయము గల్గునా?" యని విచారించి సంధిపత్రమును

గాంచి మరింత విచారితమనస్కుడై రాజ్యమును త్యజించి హాలెండు నగరమునకు భార్యాబిడ్డలను బెర్లినునందే వదలి యొంటరిగ బారిపోయెను. జర్మను లెల్లరు యుద్ధ మొనర్పుటకు నిరాకరించిరి. అప్పుడు జర్మనుపెద్ద లందరొకటిగ జేరి సంధిపత్రము నందలి షరతుల నంగీకరించి వానిని మిత్రమండలికి దెలియపరచి ఆప్రకారమే నడచుకొనిరి. ఆనందసంవత్సరము నందారంభమైన భీకరసంగ్రామము దైవకృపచే నానందముగ పరిసమాప్తి నొందినది. మిత్రమండలి విజయమున కన్ని దేశములవారు సంతసించిరి. అమెరికా మిత్రమండలి పక్షము చేరుటచే విజయము సుస్థిరమైనది. సంగ్రామ మంతరించినది. సేనలన్నియు మరలి పోజొచ్చినవి. చావగా బ్రతికినవారి కాలుబిడ్డల జూచుభాగ్యము గల్గినది. వర్తకుల కష్టములు ప్రజలు యిక్కట్టులు గట్టెక్కినవి. నౌకాధిపతుల హృదయములు కుదుటబడినవి. ప్రళయకాల సన్నిభమగు యుద్ధ మాగిపోయెనన్న వార్త నిమిషములలోన నన్ని దేశములకు తెలిసిపోయినది.

పదునేడవ ప్రకరణము

లండను నగరమున బకింగుహాము రాచనగరమున కెదుటనున్న విశాలమైదానమున యుద్ధమున కీర్తివంతముగ పనియొనర్చిన యోధాగ్రేసరు లెల్లరు వారివారి సైనికదళములతో బారులుతీఱి యూనియను జాకు జెండా చుట్టున నిలువబడి యుండిరి. యుద్ధమున మితిలేని సాయమొనర్చి యెందఱి ప్రాణములో కాపాడిన శైవాలినీ రెడ్ క్రాసు దళము తమతమ వైద్యచిహ్నములగు దుస్తులతో రాజ్ఞీయశ

శ్వేతీభాయి యధ్యక్షతక్రింద నా మైదానమున నొకచోట నిలువబడి యుండెను. వేనవేలు జనులామయిదానము చుట్టును జేరి విజయోత్సవమును తిలకించుచుండిరి. ఆజనసమూహము యొక్క ఘోష ఘూర్ణిల్లుచున్న సముద్ర తరంగముల ననుకరించుచుండెను.

ఇంతలో రాయలు మెరయిను బ్యాండు మ్రోగినది. జనుల కలకల లడగినవి. ఎల్లరు రాచనగరు వయిపు దృష్టి నిగిడ్చిరి. శ్వేతాశ్వముల దాల్చిన చక్కని దంతపు శకటముపయి రాజ దంపతులగు జార్జి సార్వభౌముడును మేరీ రాజ్ఞీమణియును వరుదెంచిరి.

సభావేదికపయి రాజును రాణియు నాసీనులయిరి. ఆమయిదానమున కన్నితయిపులను లౌడుస్పీకరు యంత్రము లమర్చబడి రాజుగారి యుపన్యాస మందఱును వినుట కనువు లొనర్చబడినవి. జార్జిచక్రవర్తి లేచి యిట్లుపన్యసించెను.

“సోదర సైనికులారా! సైన్యాధిపతులారా! హైందవ రాకుమారులారా! ఈయుద్ధమున మీరెల్ల రొనర్చిన సేవ నిరుపమానము. ఇందొకరిది హెచ్చనియు మరొకరిది తక్కువయనియు చెప్పజాలము.

కాని యంతమాత్రముచేతనే యీయుద్ధమున యపూర్వ సేవ నొనరించిన యొకవ్యక్తిని గురించి కొలదిగ నుగ్గడింపకుండ నుండజాలను. పాటియాలా సంస్థానాధీశ్వరు కొమారుడగు రాజకుమార యశవంతసింహుడు మాన్సులోయను కాచి రక్షింపుట యందేమి, యచ్చట జరిగిన మన ప్రబలాపజయమును మార్నే యుద్ధమున వినిర్మలవిజయముక్రింద మార్చుటయందేమి చూపిన సాహసము కడుంగడు ప్రశంసనీయము. ప్రస్ఫురిన కొకనూలుపోగను నల్లు రత్నగర్భయగు

హిందూదేశమున జనియించి మణులతో నాడుకొనుచు పెరిగిన యీ రాకొమరునకు మణిస్థగితమగు నీ విక్టోరియాక్రాసు విలువయం దల్పమయినదయినను, యోధపుంగవులు పొందదగిన పారితోషికములలో నగ్రగణ్యమయి యలరారుచుంట దీనిని యశవంతసింహ కుమారున కొసగుచుంటిని యని ఆరాకుమారుని కోటునకు స్వయముగా తగిలించెను. ప్రజ లెల్లరును చప్పట్లుచరిచి తమయామోదమును తెల్పిరి. అంతజార్జిసార్వభౌముడు కూర్చుండ మేరీరాజ్ఞిలేచి ఓనాప్రియమైన జనులారా! ఈసంగ్రామమున పురుషులకన్న నెక్కుడుధైర్యముతో శత్రువుని యితరఖయిదీలతో బాటువిడిపించి మార్నే యుద్ధవిజయమునకు కారణమయి తన శైవాలినీ రెడ్ క్రాస్ దళముతో యుద్ధమున నెంతయో మానవసేవ నొనరించిన వీరనారీమణి యశశ్వతీరాకుమారి కీవిక్టోరియాక్రాసుపతకము నొసంగి గౌరవించుచున్నదానను అని విక్టోరియాక్రాసు యశశ్వతీబాయి గౌనునకు దగిల్చి తల్లీ! రాకొమరితవయ్యును, సర్వసౌఖ్యముల పరిత్యజించి యీమహనీయమయిన మానవసేవాకార్యమున ప్రవేశించి శాశ్వతకీర్తినిగాంచినందులకు భావిచరిత్రకారులు నీనామమును సువర్ణాక్షరములతో లిఖింపగలవారలు. నీయభీష్టము సఫలమగుగాక సర్వసౌఖ్యములనందుము అని యాసనముకడకేగెను.

అప్పుడు జార్జిసార్వభౌముడులేచి “రాజకుమారయశవంతసింహుడును, రాజకుమారియశశ్వతిబాయియు బద్ధానురాగులై యొకరినొకరు ప్రేమించుచున్నారని మాకు దెలియవచ్చినది. ఈసంతోషసమయముననే మా స్వంతఖర్చుపయిన రేపటిఉదయమున సెంటుపాల్సుకెథీడ్రలునందు వివాహముజరుగగలదు” అని సభపరిసమాప్తమొనరించెను. తక్కిన యందరను సచివసత్తమునిచేతగినవిధముల బహూకరింపబడిరి. తుదకు సామాన్యసయినికుల సహితమొక నెలజీతమును బహుమతివడసెను

జార్జిసార్వభౌముని సర్వసాధనసంపత్తియు, స్టేటురాల్సి రాయలు మోటారుకారును గూడ వధూవరులనిమిత్తార్థమొసంగెను. లండను నగరవీధులగుండ నత్యంతవైభవముతో రాయలుగార్డు ముందునడచుచుండ తదుపరి మిలిటరీబ్యాండు మ్రోగుచుండ రాజును రాణియును వ్వది రెండుయశ్వముల శకటముపై నడచుచుండ రాల్సి రాయలు కారుపై వధూవరులూరేగి సెంటుపాలు చర్చికడకేగి యందుపరిణయమహోత్సవమును పరిసమాప్తియొనరించుకొనిరి. ఆశుభసమయమ్మున జార్జిసార్వభౌము డొకముత్యాలహారమును యశశ్వతీరాకుమారికొసంగెను. కెంపులుచెక్కిన క్రిస్టువాచిని మేరీరాణి యశవంతసింహునికొసంగెను. ఆవివాహమునకైనఖర్చు ఒకలక్షడెబ్బదివేల రూపాయలును మహారాజ సార్వభౌముడు జార్జిచక్రవర్తియే వహించెను. ఆసంతోషసమయముననే హిందూదేశమునుండి రెండుకేబిలుగ్రాములరుదెంచినవి ఒకటి పాటియాలానుండియు రెండవది జాంనగరునుండియువచ్చెను.

“ప్రియమునవుత్రా! ఈయానందసమయముననే నీకు నా రాజ్యమునొసంగి నేను కాశీయాత్రకరుగుచున్నాను” అని పాటియాలాధిపతివ్రాసెను.

“జామాతా! నాచేతులతో నాయేకసుతనుకన్యాదానమొసర్చు భాగ్యమునాకు లేకున్నను నేనులేనిలోటును రాజదంపతులు తీర్చుటచేత నేనెంతయు సంతుష్టాంతరంగుడనయితిని. నేనువృద్ధుడనగుకతన యశశ్వతీభాయితోపాటు నారాజ్యలలామనుగూడ స్వీకరించి ధన్యునిగా నన్నొనర్చెదవని తలంచెద”నని జాంనగరాధీశ్వరుడు వ్రాసెను.

అప్పుడే కోర్టుమార్షలుకడనుండి యరుదెంచిన యొకలేఖను సార్వభౌముడు చింపిచూచి “హల్లో! రాజకుమార్! నీయదృష్టము బాగున్నది. మర్జియసింహుని సింహాసనభ్రష్టునిగావించి ద్వీపాంతరవాసశి

క్షను విధించినారలు. తద్రాజ్యమునకు నిన్నిప్పుడు నేనభిషిక్తునిగావించుచున్నాడ. మణిపురముగూడ బాలింపుచు మాయందు ప్రభుభక్తిగలిగి మెలంగుము” యని యనెను. అప్పుడు రాజకుమారయశవంతసింహుడును రాజకుమారియశశ్వతీభాయియు నారాజదంపతుల పాదములకెఱగి నమస్కారములొనరించి ఎల్లప్పుడు ప్రభుభక్తి గలిగియుందుమని వారికానందమునొదగూర్చిరి. రాత్రి గొప్పవిందుజరిగినది. అందులకనేకమందిప్రభువులరుదెంచి నూతనదంపతులకెనలేనికానుకల జదివించిరి. వారినెల్లగయికొని యొకసుముహూర్తమున నొకనౌకనధిరోహించిహిందూదేశమునకరుదెంచి మూడురాజ్యములయందు పట్టాభిషిక్తులయిసుఖముగ నేలుకొనుచుండిరి. వారికచిరకాలముననేయొక పుత్రుడుదయించెను. సార్వభౌమయుద్ధరంగసంస్మరణార్థమయి యాబాలునకు జార్జిమార్నేయని నామకరణ మిడి యాదంపతు లానాటి కథల జెప్పుకొనుచు నానందించుచుందురు.

సమాప్తము.

శ్రీముద్రాక్షరశాల, రాజమండ్రి

కవితిలక, పులవర్తి కమలావతీదేవిగారి ఈదిగువనుదహరించిన నవలలపై

గృహలక్ష్మిపత్రిక యొసంగినఅభిప్రాయములు.

విజయభాస్కరవిజయము—నిరూపకనవల. గ్రంథకర్త్రి శ్రీమతి పులవర్తి కమలావతీదేవిగారు. డెమ్మీ అక్టోవో సైజున 82పుటలు 19 ప్రకరణములు. లలితపదభూయిష్ఠమై మనోహరమగు కల్పనాచమత్కృతులచే నలరారుచున్నది. పురాతనకవిప్రోక్తపద్యములుచదువరుల కానందముట్టిపడునట్లుమధురతరములగువచనరూపములుగానచ్చటచ్చట బొందుపరుపబడినవి. కరుణారసముప్రధానము. శృంగారాదులుకూడ [illegible] కరణానుగుణ్యముగ నచ్చటచ్చటఁ బొందుపరుపబడినవి. "స్త్రీజను[illegible] లబలలయ్యు సబలలగుచుఁ దమమానమునుదామే కాపాడుకొనవలయును. భర్త ఎన్నియిక్కట్లు పెట్టినను స్త్రీజను లోర్చియుండిన దైవము వా[illegible] తోడ్పడగలడు. భర్తచేవిముక్తలయ్యు స్త్రీలుమానాభిమానమును[illegible] కాలము పుచ్చవలయును. భర్తలు భార్యలను తూలనాడివిడనాడి[illegible] స్త్రీలంపటులు కాగూడదు. దుర్మార్గులను తుదకు అధోగతియేగల[illegible]త్యాది నీతుల నీగ్రంథ ముపదేశించుచున్నది. ప్రేమయొక్క [illegible]త్తిపరిణామములు చక్కగవర్ణింపబడినవి. చదువదగిన గ్రంథము[illegible] ఒక రూపాయి మాత్రము. వలయువారుకవికొండలవెంకటరత్న[illegible]రు, మేనేజరు, సుదర్శనప్రెస్సు.ఉల్లితోటవీధి,రాజమండ్రిఅనివ్రా[illegible]

—ఉభయభాషాప్రవీణ బులుసు నరసింహ[illegible]

రాధికాచంద్రావళులు.—ఇదియొకసాంఘికనవల. రచయి[illegible] పులవర్తి కమలావతిదేవి. డెమ్మీఅక్టోవోసైజున 20పుటలు వెల[illegible]0-4-[illegible] రైలుప్రమాదమునతలిదండ్రులనుగోల్పోయివిడివడికావటికుండ[illegible]లగు[illegible] ఖదుఃఖములను రెంటినిచవిచూచిఅనంతరము పరిణతులై ధర్మక[illegible] నజీవయాత్రనడపిన రాధికాచంద్రావళులను ఇద్దరు కవలపిల్లల [illegible] హృద్యమగుశైలినివివరింపబడియున్నది. గ్రంథములువల[illegible] గ్రంథ[illegible]లగు గ్రంథకర్త్రిగారికి రాజమండ్రి వ్రా[illegible]

END OF
TITLE